
**కృత్రిమ మేధస్సు** పేజి: 08 · **శ్రీ వృందావనం** పేజి: 42 · **అందరికీ ఆరోగ్యం** పేజి: 56

MESSAGE OF THE ABSOLUTE WORLD FOR THE MODERN AGE

# హరే కృష్ణ వాణి

సంపుటి 1, సంచిక 3
ఆగష్టు 2017, వెల: రూ. 25/-



## జీవాత్మ స్వాతంత్ర్య పోరాటంలోని అసామాన్య సమర యోధులు



# హరే కృష్ణ వాణి

సంపుటి 1 * సంచిక 3 * ఆగష్టు 2017

## విశేషాలు




16

హరికథామృతము

**మధురాధిపతే అఖిలం మధురం..**

శ్రీ కృష్ణుని జన్మ వృత్తాంతం

42

తీర్థ యాత్ర

**శ్రీ వృందావనం**

ధామం అంటే భగవంతుని నివాసం లేదా సామ్రాజ్యం. శ్రీకృష్ణ భగవానుని సాన్నిధ్యాన్ని భక్తుడు పొందగలిగే చోటు ధామం. పరమ పవిత్రమైన వృందావన ధామ సంక్షిప్త వీక్షణం ఈ సంచికలో.




06

వేదిక్ సైన్స్

**కృత్రిమ మేధస్సు**

ఇటలీ దేశంలోని మిలాన్ నగరంలో కృత్రిమ మేధస్సుపై పరిశోధిస్తున్న ఒక శాస్త్రజ్ఞుడిని శ్రీలప్రభుపాదులవారి శిష్యుడు కలుసుకున్నప్పుడు వారి మధ్య జరిగిన సంభాషణ.





34

ముఖచిత్ర కథనము

**జీవాత్మ స్వాతంత్ర్య పోరాటంలోని అసామాన్య సమర యోధులు**

భౌతిక పరిధులలో చిక్కుకున్న బద్ధ జీవున్ని విముక్తి గావించడానికి అవతరించిన మహనీయుల చరిత్ర ఘట్టాలు

50

భక్త శిరోమణి

**భక్తివేదాంత స్వామి శ్రీల ప్రభుపాద**



04 **గురు ముఖ పద్మ వాఖ్య**
మే 12, 1969 లో కొలంబస్ లో జరిగిన సంభాషణ

11 ఆచార్యుల భాగవతోపన్యాసము
**శ్రీ కృష్ణుడే దేవాదిదేవుడు**
శ్రీమద్భాగవతం 1.3.28

14 ధారావాహిక - సువర్ణావతారం
**మహాపురుషుని లక్షణాలు**
శ్రీ చైతన్య మహాప్రభు బాల్య లీలలు

22 **ఉపదేశ ఉపాఖ్యానం**
శ్రీల భక్తి సిద్ధాంత సరస్వతి సందేశాత్మక కథలు

24 **ఆబాల గోపాలం**
చిన్నారులతో చిన్ని కృష్ణుడు

28 **గీతోపదేశము**
శ్రీమద్భగవద్గీత 4.9

40 **బ్రహ్మ జిజ్ఞాస**
పాఠకుల ఆధ్యాత్మిక సందేహాలకు సమాధానాలు

49 **ఆధ్యాత్మిక చక్షువు**
అర్ధ కుక్కుటి న్యాయం


55 **కృష్ణామృతం**
చిలగడ దుంప పాయసం

56 అందరికీ ఆరోగ్యం
**స్థూలకాయ నిర్మూలన**
7 ఆహారాల పదార్థాల పోషక విలువలు

58 **ప్రభుపాద స్మృతి**
శ్రీల ప్రభుపాదుల వారితో శిష్యుల మధుర జ్ఞాపకాలు

60 **సంపాదకీయం**
హరే కృష్ణ మూవ్‌మెంట్ హైదరాబాదు
అధ్యక్షుల సందేశం

61 **గ్రంథ సమీక్ష**
'శ్రీ కృష్ణ' సంక్షిప్త సమీక్ష

**అంకితం**

**ఆచార్య ఏ.సి. భక్తివేదాంత స్వామి శ్రీల ప్రభుపాద**
అంతర్జాతీయ హరే కృష్ణ ఉద్యమ సంస్థాపకాచార్యులు

# హరే కృష్ణ వాణి

హరే కృష్ణ ఉద్యమ వైదిక సారస్వత మాస పత్రిక


**ముఖ్య సంపాదకులు:** శ్రీ సత్య గౌర చంద్ర దాస (M.Tech, IIT Chennai)
అధ్యక్షులు, హరే కృష్ణ మూవ్‌మెంట్, హైదరాబాదు
**గౌరవ సలహాదారులు:** మహా విష్ణు దాస, నిష్కించన భక్త దాస
**ఉప సంపాదకులు:** బిందు మాధవ దాస (NIT-W), యజ్ఞేశ్వర దాస
**ఎడిటోరియల్ టీమ్:** సుదర్శన నరసింహ దాస (NIT-Calicut), రాజా రామ దాస
**ప్రూఫ్ రీడింగ్:** ప్రేమ భక్తి దాస
**మీడియా కన్సల్టెంట్:** మందలపర్తి కిషోర్
**గ్రాఫిక్స్ / చిత్రాలు:** సతీష్, ప్రదీప్, గ్రాఫిక్స్ డిజైనింగ్ టీమ్
**సర్క్యులేషన్ మేనేజర్:** రాధాకృష్ణ మూర్తి (ఫోన్: 98495 88913)



**సంపాదక కార్యాలయ చిరునామా:** ప్రధాన సంపాదకుడు, హరే కృష్ణ వాణి మాస పత్రిక, హరే కృష్ణ మూవ్‌మెంట్, H.No. 8-2-684/250, MLA కాలనీ, రోడ్ నెం. 12, బంజారా హిల్స్, హైదరాబాదు - 500034, ఫోన్: 9133107700, ఈ-మెయిల్: harekrishnavani@gmail.com


**చందాదారులకు విజ్ఞప్తి:** 'హరే కృష్ణ వాణి' ఆధ్యాత్మిక పత్రిక ప్రతి మాసం ప్రచురించబడుతుంది. చందాదారులుగా కావాలనుకున్న వారు ఈ పత్రికలోని అభ్యర్థన పత్రాన్ని పూరించి పై చిరునామాకు పంపగలరు. చందాదారులు తమ చిరునామాను మార్చుకోవాలంటే పైన తెలుపబడిన దూరవాణి సంఖ్యను గాని లేదా ఈ-మెయిల్ ద్వారా గాని తెలుపగలరు.


Printed and Published by J. Veera Venkata Satyanarayana on behalf of Hare Krishna Movement. Printed at Sai Likhita Printers, #6-2-959/2, DB Hindi Prachar Sabha Complex, Khairatabad, Hyderabad-04. Published at Hare Krishna Movement, H.No. 8-2-684/250, Road No. 12, Banjara Hills, Hyderabad - 34.
Editor - J. Veera Venkata Satyanarayana

# ప్రభుత్వాలు సహకరిస్తే ప్రపంచమంతటా వర్ధించగలం

**మే 21, 1975 వ సంవత్సరంలో ఆస్ట్రేలియా దేశపు సాంఘిక సంక్షేమ పరిశోధన శాఖామాత్యులు మరియు శ్రీల ప్రభుపాదుల వారి మధ్య మెల్బోర్న్ నగరంలో జరిగిన సంభాషణ**

**డైరెక్టర్:** ..అంటే, ఆస్పత్రిలో ఉన్న వ్యాధిగ్రస్థులకు తాము తీసుకుంటున్న మందును ఏ విధంగా వైద్యుడు తయారుచేస్తాడో తెలియనంత మాత్రాన వారికి తెలివి లేదంటారా?

**శ్రీల ప్రభుపాద:** వాళ్ళు తెలివి కలవారే. కాని వైద్యశాస్త్రానికి సంబంధించినంత వరకు దానిపై సరిపడా జ్ఞానం వారికి లేదు. ఉదాహరణకు ఒక పిచ్చివాణ్ని తీస్కోండి. అతనికి కూడా మెదడుంది. కాని వాని తెలివితేటలు ఏపాటివి? నీకేదైనా అవసరమైతే వెళ్లి పిచ్చివాని సలహా తీసుకోవుగా! మూఢ.. మాయాపహృత జ్ఞానః – వాని జ్ఞానం హరించివేయబడింది. వాని మతి సరైన స్థితిలో లేదు కాబట్టి వాని అభిప్రాయాలకు కూడా విలువలేదు.

**డైరెక్టర్:** కాని, ఒకవేళ బ్రాహ్మణులు కేవలం వారి స్వార్థ ప్రయోజనాల కోసమే ప్రపంచాన్ని పరిపాలించటం మొదలుపెడితే?

**శ్రీల ప్రభుపాద:** హుమ్..? నిజమైన బ్రాహ్మణుడు నిస్వార్థంగా సకల ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వానికి తగిన సూచనలిస్తాడు. అదే నిజాయితీ.

**డైరెక్టర్:** ఒకవేళ తానే పెడద్రోవ పడితే? ఎందుకంటే కాలం మారుతోంది. శాస్త్రాలు రచించిన కాలంతో పోలిస్తే నేడు ప్రపంచంలోని పరిస్థితులు ఎంతో దిగజారాయి.


**శ్రీల ప్రభుపాద:** అవును. కేవలం శాస్త్రాలను విస్మరించడం వల్లే ఇదంతా. ఉదాహరణకు, గడచిన వెయ్యి సంవత్సరాలలో భారతదేశ సంస్కృతి, బ్రాహ్మణుల సచ్ఛీలత ఎంతో దిగజారాయి. ఎందుకంటే విదేశీయుల పరిపాలనలో భారతదేశం అణిచివేయబడింది. మహమ్మదీయులు వచ్చి వారి సంస్కృతిని కొంత ఏర్పరచారు. ఆ తర్వాత బ్రిటీషర్లు వచ్చి వారి సంస్కృతిని కొంత ఏర్పరచారు. ప్రతిఒక్కరికీ ఎదో ఒక లాభాపేక్ష. బ్రిటీషర్లు పాలిస్తున్న సమయంలో లార్డ్ మెకాలే భారతదేశంపై అధ్యయనం చేసి "మీరు ఈ భారతీయులను తమ వైదిక సంప్రదాయాలను అనుసరించడాన్ని అనుమతించినంత కాలం, మీరు వారిని పరిపాలించడం అసాధ్యం" అని లండన్ కు తెలియజేశాడు. అందుకే ఆ తర్వాత దేశీయమైనవన్నిటినీ బ్రిటీష్ ప్రభుత్వం ఖండించడం ప్రారంభించింది.


**డైరెక్టర్:** కాని మద్యం సేవించటాన్ని బ్రిటీష్ వాళ్ళు అనుమతించలేదని మీరే అన్నట్లున్నారు?

**శ్రీల ప్రభుపాద:** లేదు. బ్రిటీష్ వాళ్ళు మద్యాన్ని అనుమతించారు. భారతదేశ సంస్కృతిని తాము భంగపరుస్తున్నామని ఎవ్వరూ గుర్తించని రీతిలో మరీ గోప్యంగా అనుమతించారు. అందుకే ఇన్ని సంవత్సరాలు దానికే అలవాటుపడిన ప్రజలు ఇప్పుడు బహిరంగంగానే మద్యాన్ని సేవిస్తున్నారు. కాని ఇదంతా బ్రిటీష్ వాళ్ళు మొదలుపెట్టిందే. సంక్లిష్టమైన సమాజంలో మద్యం అనివార్యమే. దానికి బ్రిటీష్ వాళ్ళు ఊతమందించారు.

**డైరెక్టర్:** కాని భారతదేశ సంస్కృతిలో మద్యపానం నిషేధం కదూ?

**శ్రీల ప్రభుపాద:** భారతదేశ సమాజంలో ప్రజలకు 'టీ' సేవించడం కూడా తెలుసుండేది కాదు. మా చిన్నతనంలో బ్రిటీషర్లు టీ తోటలను ప్రారంభించడం మేము చూశాము. అంతకుముందు 'టీ' అన్నదే లేదు. భారతదేశంలో కార్మికులు చౌకగా లభించడాన్ని గుర్తించిన బ్రిటీషర్లు 'టీ' తో తమ వ్యాపారాలను ప్రారంభించారు. ఆఫ్రికా దేశంలో తాము ప్రారంభించిన విధంగా ఇక్కడ కూడా ప్రారంభించి అమెరికాకు ఎగుమతి చేసేవారు. బ్రిటీషర్లకు వ్యాపారంపైనే ఆసక్తి.





అమెరికాకు ఎగుమతి చేసేదానికన్నా ఎక్కువగా టీ తోటలు సాగుచేశారు. మరి దానిని వినియోగించడం ఎలా? టీ తోటలను కలిగిన వారికి ఎక్కువగా పన్నులు విధించడంతో వారు వీధి వీధినా టీ సేవించండంటూ ప్రాచారం గావించేలా చేశారు బ్రిటీషర్లు. టీ సేవిస్తే ఆకలి కూడా వేయదంటూ, మలేరియా బారిన పడరంటూ వివిధ ప్రచారాలు మొదలయ్యాయి.

అలా భారతీయులు టీ త్రాగడానికి అలవాటుపడ్డారు. ఇప్పుడు వీధిని ఊడ్చేవాడు కూడా టీ కోసం ఉదయాన్నే టీ కొట్టు దగ్గర వేచిచూస్తుంటాడు. మా చిన్నతనంలో ఎవరైనా ఎప్పుడైనా దగ్గుతో ఇబ్బందిపడుతుంటే కొన్నిసార్లు టీ త్రాగేవాళ్ళు. అంతకు మించి లేదు. టీ, మద్యం, పొగాకు, మాంసం వంటివి లేనేలేవు. వ్యభిచారం కూడా. వ్యభిచారం ఉన్నప్పటికీ, ఇప్పుడిలా బలవంతంగా స్త్రీలతో వ్యభిచారి వస్త్రాలు ధరింపజేసి నటించమని చేసే విధంగా కాదు. చాలా గెట్టి కట్టుబాట్లు ఉండేవి. అలా ఇవన్నీ పరిరక్షించబడేలా చూడాలి. కనీసం కొద్దిమందైనా ఇతరులకు ఆదర్శంగా నిలవాలి.

దీనికి సంబంధించిన శిక్షణ కూడా కొనసాగాలి. అందుకే మేము అందరినీ మాతోపాటు కలిసి హరే కృష్ణ మంత్రాన్ని జపిస్తూ, నృత్యం చేస్తూ, కృష్ణునికి అర్పించిన ప్రాసాదాన్ని స్వీకరించేందుకు ఆహ్వానిస్తున్నాము. అలా వచ్చినవాళ్ళలో ఎంతో మంది భక్తులుగా మారుతున్నారు. మద్యం, వ్యభిచారం, మాంసం సేవించడానికి బానిసలైన వాళ్ళు కూడా నేడు సాధు జీవులవుతున్నారు. ఇక్కడున్న వారి గత చరిత్రను తెలుసుకొని ఈ విషయాన్ని మీరే నిర్ధారించుకోగలరు.

**డైరెక్టర్:** కాని తగిన పోషక పదార్థాలు కావాలంటే మాంసం తినాలని మా వైద్యులు చెబుతుంటారు. దీన్ని మీరు చెప్పే విషయాలతో ఎలా సరి చూసుకోగలను?

**శ్రీల ప్రభుపాద:** అది కేవలం మూర్ఖత్వం. నా శిష్యులు గత ఎన్నో సంవత్సారాల నుండి మాంసాహారం తీసుకోవడం లేదు. వారు ఆరోగ్యంగా లేరని మీరు భావిస్తున్నారా? వీరి ముఖాలు శోభాయమానంగా వెలుగొందుతున్నాయని కూడా ఎంతో మంది అంటుంటారు. బోస్టన్ నగరంలోని ఒక క్రైస్తవ పూజారి "స్వామీజీ! మీ విద్యార్థులు ఎలా ఇంత ప్రకాశవంతంగా వెలిగిపోతున్నారు?" అంటూ ఆశ్చర్యపోతూ నాతో అన్నాడు. పత్రిక మొదలగు మాధ్యమాలలో కూడా మమ్మల్ని అలాగే చిత్రీకరిస్తారు.

**డైరెక్టర్:** కాని ఎవరైనా ఇక్కడికి అకస్మాత్తుగా వచ్చి ఏదైనా దొంగలించే ప్రయత్నం చేస్తే మీరెలా ప్రతిస్పందిస్తారు?

శ్రీల ప్రభుపాద: సరైన విధంగా శిక్షిస్తాము.

డైరెక్టర్: అంటే మీరు కఠినంగా వ్యవహరిస్తారా?

**శ్రీల ప్రభుపాద:** ఎందుకు వ్యవహరించకూడదు? దొంగను శిక్షించాల్సిందే.

**డైరెక్టర్:** అంటే మీరే స్వయంగా శిక్షిస్తారా?

ఎలా చేస్తారు?

**శ్రీల ప్రభుపాద:** స్వయంగా కాని లేదా ఇతరుల ద్వారా కాని, లేదా ప్రభుత్వం ద్వారా కాని, దొంగను శిక్షించాల్సిందే.

**డైరెక్టర్:** ఒకవేళ వాడు ఆకలితో మీ వద్దకు వచ్చివుంటే?

**శ్రీల ప్రభుపాద:** ప్రతిఒక్కరూ మా వద్దకు వచ్చి భుజించండి అంటూ మేమే ప్రచారం చేస్తున్నాం. ఆ వచ్చిన దొంగ మాత్రం ఎందుకు ఆకలితో ఉండాలి? మేము అందరినీ ఇక్కడికి ఆహ్వానిస్తున్నాము. అందుకు మేము ఎటువంటి రుసుము కూడా అడగము. "మెల్బోర్న్ నగరంలో ఎవరికి ఆకలి వేసినా ఇక్కడికి వచ్చి కడుపునిండా భోజనం చేయండి" అంటూ ఈ కార్యక్రమాన్ని మరింతగా వృద్ధిచేద్దాం. ఎందుకు ఆకలితో ఉండాలి?

**డైరెక్టర్:** ఒకవేళ వాడు మద్యం సేవించి, ఆకలితో మీ వద్దకు వచ్చిన వాడయ్యింటే ఏం చేస్తారు?

**శ్రీల ప్రభుపాద:** మద్యం సేవించిన వాళ్ళు కూడా కొంతమంది ఇక్కడికి వస్తుంటారు. ప్రతిరోజు రాత్రి ఇక్కడే భోజనం చేస్తుంటారు.

**డైరెక్టర్:** మీరే భోజనం పెడతారా?

శిష్యుడు: అవును. అంతేకాదు, ప్రతి ఆదివారం జరిగే విందు భోజనానికి కూడా వారు వస్తుంటారు. అప్పుడు వాళ్ళకు మధ్యాహ్నం కూడా భోజనం పెడతాం.

**శ్రీల ప్రభుపాద:** కృష్ణ చైతన్యాన్ని సాధన చేసేందుకు కొద్ది సమయం అవసరం. ప్రతిఒక్కరూ దీని ద్వారా పరివర్తన చెందవచ్చు.

**డైరెక్టర్:** కాని ప్రజలకు భోజనం అందించడంలో మీకూ కొన్ని ప్రతిబంధకాలు ఉంటాయి..

**శ్రీల ప్రభుపాద:** ప్రభుత్వం సహకరించాలే గాని, ప్రపంచానికంతా వండి వడ్డించగలం.

**డైరెక్టర్:** నిరుపేదలు కూడా వచ్చి మీ వద్ద భోజనాన్ని స్వీకరించే ఏర్పాటు చేయగలరు

**శ్రీల ప్రభుపాద:** ఓ తప్పకుండా! తప్పకుండా! మా తలుపులు ప్రతిఒక్కరికీ తెరిచుంటాయి. మీరు కూడా వచ్చి ప్రసాదాన్ని స్వీకరించండి.

**డైరెక్టర్:** ప్రభుత్వం మిమ్మల్ని ఉపయోగించుకోవచ్చా..?

**శ్రీల ప్రభుపాద:** లేదు. ప్రభుత్వం మమ్మల్ని ఉపయోగించుకోజాలదు. మేము ప్రభుత్వాన్ని ఉపయోగించుకోవాలి. ప్రభుత్వం మమ్మల్ని ఆదేశించరాదు. దాని వల్ల ఉపయోగం లేదు.

**డైరెక్టర్:**ఒక్కక్షణం..ఒక్కక్షణం..ఎంతోమంది నిరాశ్రయులను మేము చూసుకోవలసి వుంది. ఒకవేళ ప్రభుత్వం మీరందించే సేవలకు ఆర్థికంగా చేయూతనిస్తే.. మీరు వాళ్ళకు సహాయపడగలరా?

**శ్రీల ప్రభుపాద:** అది చేయగలం..

**డైరెక్టర్:** మీ ఉద్దేశాలకు ఆటంకం కలగనంత వరకు మీరు సహాయపడగలరు..

**శ్రీల ప్రభుపాద:** అవును. పవిత్రమైన కృష్ణ చైతన్య జీవనమే మా ఉద్దేశం. ఒకరోజు మీరు చూడవచ్చు. ఎప్పుడైనా ఒకరోజు మీరు ఉదయాన్నే వస్తే మాతోపాటే రోజంతా గడపొచ్చు. రోజులో మేము ఎంతో చక్కగా చేసే వివిధ కార్యాలలో పాల్గొనవచ్చు. ఆ తర్వాత మీకు తోచింది చేయవచ్చు.











# శ్రీకృష్ణ జన్మాష్టమి & వ్యాసపూజ వేడుకలు

## బెంగుళూరు












వేదిక్ సైన్స్

# పునర్జన్మ సిద్ధాంతం

## [The Science of Reincarnation]



సనాతన ధర్మాచరణ దేశంగా మన భారతదేశంలో పునర్జన్మ వృత్తాంతాల గూర్చి శాస్త్ర గాథల్లో గాని, నిజ జీవితాల్లో గాని ఎక్కడో ఒకచోట వింటూనే ఉంటాము. పునర్జన్మ కేవలం ఒక విశ్వాసం మాత్రమే కాదు. 'మరణం దారుణమైన ముగింపు' అనే సత్యం నుండి తప్పించుకునేందుకు మానవుడు కల్పించుకున్న ఒక కల్పన అంతకన్నా కాదు. దీనికి సంబంధించి ఎన్నో గ్రంథాలు కూడా వచ్చాయి. సాధారణంగా హిప్నాటిస్టులు సమ్మోహన విద్యతో వ్యక్తులచేత గతకాల స్మృతులను చెప్పించిన వృత్తాంతాలు, మరణ సదృశమైన అనుభవాల వివరణ, శరీర బాహ్యానుభూతి వివరణ, గతకాలపు స్మృతులు మొదలైన వాటిని ఆధారంగా చేసికొని వ్రాసిన గ్రంథాలు అవి.

ఆధునిక కాలంలో పునర్జన్మ వృత్తాంతాలపై విశేషంగా పరిశోధనలు జరిపిన వారిలో ప్రథమంగా చెప్పుకోదగ్గవారు డాక్టర్ ఇయాన్ స్టీవెన్సన్. వీరు అమెరికాలోని వర్జీనియా విశ్వవిద్యాలయంలో మానసిక తత్త్వ విభాగానికి అధిపతి. 1960లో శ్రీలంకలోని ఓ పిల్లవాడు తన గత స్మృతులను చెప్పగలుగుతున్నడన్న విషయాన్ని తెలుసుకున్న వీరు ఆ దేశానికి ప్రయాణించి



**ఇటలీ దేశంలోని మిలాన్ నగరంలో కృత్రిమ మేధస్సుపై పరిశోధిస్తున్న ఒక శాస్త్రజ్ఞుడిని శ్రీల ప్రభుపాదులవారి శిష్యుడు కలుసుకున్నప్పుడు వారి మధ్య జరిగిన సంభాషణ.**

**ఇటలీ దేశంలోని మిలాన్ నగరంలో కృత్రిమ మేధస్సుపై పరిశోధిస్తున్న ఒక శాస్త్రజ్ఞుడిని శ్రీల ప్రభుపాదులవారి శిష్యుడు కలుసుకున్నప్పుడు వారి మధ్య జరిగిన సంభాషణ.**

ఆ వృత్తాంతంపై పరిశోధించారు. పునర్జన్మపై తగిన సంతృప్తికరమైన ఆధారాలు లభించడంతో దానిపై విశేషంగా పరిశోధించడం ప్రారంభించారు. ఆ తర్వాతి 40 సంవత్సరాలు వివిధ దేశాలు ప్రయాణం చేస్తూ, సుమారు 3000 గత జన్మ వృత్తాంతాలను పరిశోధిస్తూ పునర్జన్మ అన్నది కేవలం మతపరమైన విశ్వాసం మాత్రమే కాదని, శాస్త్రీయంగా నిరూపణచేస్తూ ఎన్నో పుస్తకాలు రచించారు. 'ద వాషింగ్టన్ పోస్ట్' ప్రధాన సంపాదకులైన టామ్ శ్రోడర్ ఈ పరిశోధనలు చదివి తనకు కలిగిన పలు సందేహాలను నివృత్తి చేసుకునేందుకు ఇయాన్ స్టీవెన్సన్ తో కలిసి వివిధ దేశాలు ప్రయాణించారు. పరిశోధనల్లో అసత్యాలకు త్రావు లేకుండ డాక్టర్ ఇయాన్ స్టీవెన్సన్ తీసుకుంటున్న పలు జాగ్రత్తలను గమనించారు. డాక్టర్ స్టీవెన్సన్ తాను పరిశోధన చేస్తున్న కుటుంబాలకు ఎటువంటి ధన సహాయం అందించేవారు కాదు. ధనంకోసం ఆశతో పరిశోధనలు తప్పుదారి పట్టవచ్చన్న ఆలోచన వారిది. కేవలం మతవిశ్వాసాలను బలపరచుకోవాలని చూస్తూ చెప్పే కల్పిత కథలకు త్రావివ్వలేదు. చివరకు టామ్ శ్రోడర్ తాను ఇయాన్ శ్రోడర్ తో కలిసి జరిపిన పరిశోధనల్లో వెలుగుచూసిన సత్యాలను ధృవీకరిస్తూ వీరి అనుభవాలను 'ఓల్డ్ సోల్స్: ద సైంటిఫిక్ ఎవిడెన్స్ ఫర్ పాస్ట్ లైఫ్' అనే పుస్తకంలో ఆవిష్కరించారు. పునర్జన్మ సిద్ధాంతానికి సంబంధించి సాధారణంగా ఈ ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవాలనే జిజ్ఞాస కలుగుతుంది – 1. ఒక వ్యక్తి మరణించిన వెంటనే తిరిగి జన్మిస్తాడా లేదా కొంతకాలం గడిచిన తర్వాత జన్మిస్తాడా? 2. జంతువుల వంటి ఇతర జీవులు మానవ జన్మను పొందగలవా? 3. మానవుడు జంతువుగా జన్మించడం జరుగుతుందా, జరిగే పక్షంలో ఎందుకు, ఏ విధంగా జరుగుతుంది? 4. మనం శాశ్వతంగా జన్మిస్తూనే ఉంటామా లేదా ఈ ప్రక్రియకు ఎక్కడైనా అంతం కలదా? 5. జీవి శాశ్వతంగా నరకంలో దుఃఖం అనుభవిస్తూనే ఉండిపోతాడా? 6. రాబోవు జన్మలను మనం నియంత్రించగలమా? 7. మనం ఇతర లోకాల్లో తిరిగి జన్మించే అవకాశం ఉంటుందా? 8. మన తరువాతి జన్మను నిర్ణయించడంలో మన పాప పుణ్యాలు ఎలాంటి పాత్రను నిర్వర్తిస్తాయి? 9. 'కర్మ'కు 'పునర్జన్మ'కు మధ్య గల సంబంధం ఏమిటి? అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంస్థాపకాచార్యులైన భక్తివేదాంత స్వామి శ్రీల ప్రభుపాదులవారు శాస్త్రోక్తంగా ఈ విషయాలన్నిటినీ సమాధానపరుస్తూ 'పునరావృత్తి' అనే పుస్తకాన్ని రచించారు. పునర్జన్మకు సంబంధించిన మూడు వృత్తాంతాలతో ఈ తత్త్వం అందులో వివరించబడింది. ఏ విధంగా ఒక జీవాత్మ వివిధ శరీరాలను పొందుతుందో వివరిస్తూ శ్రీ కృష్ణుడు భగవద్గీతలో ఇలా తెలియజేస్తున్నాడు –

**దేహినోస్మిన్ యథా దేహే కౌమారం**
**యౌవనం జరా |**
**తథా దేహాన్తరప్రాప్తిర్ధీరస్తత్ర**
**న ముహ్యతి ||**
**( భగవద్గీత 2.13 )**

ప్రతిజీవుడు కొంత సమయము బాలునిగా, మరికొంతసమయముయౌవనవంతునిగా, ఇంకొంత కాలము వృద్ధాప్యంతో వ్యక్తమగుచూ నిరంతర దేహమార్పులకు లోనవుతుంటాడు. అయినప్పటికీ ఆత్మ మాత్రము మార్పుచెందదు. అది చివరకు మరణ సమయమున దేహము మార్చి వేరొక దేహమునకు ప్రయాణిస్తుంది.

ఈ మధ్య వస్తున్న వివిధ చిత్రాల్లో సైతం పునర్జన్మకు సంబంధించిన కథనాలు వచ్చాయి. అయితే వాటిలోని ప్రేమకథలను కొనసాగించడానికి పునర్జన్మలో కథానాయక, నాయకిలు తిరిగి అదే శరీరాకృతులతో జన్మించినట్లుగా చూపిస్తుంటారు. కాని ఒక జీవి పునరాగమనానికి ఎన్నో విషయాలు తోడ్పడతాయన్న విషయం శాస్త్రం ద్వారా మనం గ్రహించవచ్చు.

## స్థూల శరీరం — సూక్ష్మ శరీరం

ప్రతి జీవి వాస్తవానికి భగవంతుని అంశయైన ఆత్మ స్వరూపుడు. కాని ఎప్పుడైతే ఈ భౌతిక ప్రపంచంలో జన్మిస్తాడో భూమి, నీరు, వాయువు, అగ్ని, ఆకాశమనే పంచభూతాలచే నిర్మితమైన స్థూల శరీరము మరియు మనస్సు, బుద్ధి, అహంకార సంయుక్తమైన సూక్ష్మ శరీరములతో ఆవరించబడతాడు. మరణ సమయంలో ఈ భౌతిక శరీరాన్ని వదిలివేయగా అది తిరిగి పంచభూతాలలో కలసిపోతుంది. అయితే, సూక్ష్మ శరీరం ఇంకా ఆత్మను ఆవరించేవుంది. ఈ సూక్ష్మ శరీరంతో పాటుగా ఆత్మ తన కర్మానుసారం మరొక దేహాన్ని స్వీకరిస్తుంది.

ప్రతి జన్మ కూడా ఒక జీవికి కొత్త ఆరంభమే. ఆ జన్మలో, ఆ శరీరంతో సంబంధించిన కార్యాలను ఆచరించటానికి అవసరమైన అవయవాలను, జ్ఞాపకశక్తులను, ప్రత్యేక సదుపాయాలను భౌతిక ప్రకృతిచే భగవంతుడు ప్రసాదిస్తాడు. అందుకే గత జన్మ అనుభవాలు సాధారణంగా జీవునికి గుర్తుండవు. ఎందుకంటే ఇప్పుడున్న శరీరం గత శరీరాభిరుచులకు పూర్తి భిన్నమైకూడా ఉండవచ్చు. ఉదాహరణకు గతంలో మలినాన్ని ఇష్టంగా తినే జంతువై సంచరించి ఇప్పుడు మానవ జన్మ లభించిందే అనుకుందాం. మానవ శరీరంలో ఉన్న ఆ జీవి గత స్మృతులు నెమరువేసుకుంటూవుంటే ఇక ఇప్పుడు లభించిన మానవ జన్మకై ఉద్దేశించబడిన ప్రయోజనాన్ని పొందలేము. అందుకే, గత జన్మలను మర్చిపోవటం కూడా భగవంతుని అనుగ్రహమే. కాకపోతే, ఏదైనా విపరీత ప్రభావం చూపిన సంఘటన మనస్సుకు హత్తుకొని పోయినప్పుడు, అదే మనస్సు సూక్ష్మ శరీరంలో భాగంగా తదుపరి శరీరానికి కూడా తీసుకెళ్లబడుతుంది కాబట్టి, కొన్ని సందర్భాల్లో వివిధ వ్యక్తులు వాటిని స్మరించగలుగుతారు.

అటువంటి వృత్తాంతాలపై డాక్టర్ ఇయాన్ స్టీవెన్సన్ జరిపిన పరిశోధనలల్లోని ఒక కథనంపై యూనివర్సిటీ ఆఫ్ వర్జీనియా పరిశోధకుడు ఆంటోనియా మిల్లిస్ ఇచ్చిన విశ్లేషణను ఇక్కడ ప్రచురిస్తున్నాము. కేవలం చిత్రాల్లోని కథలకే పునర్జన్మలు పరిమితం కాదని తెలిపే ఈ వాస్తవిక కథ వైదిక శాస్త్రాల్లోని పునర్జన్మ సిద్ధాంతాలను ధృవీకరిస్తుంది.

## ఒక మహమ్మదీయుని నుండి హిందువుగా పునర్జననం

'జర్నల్ ఆఫ్ సైంటిఫిక్ ఎక్స్ప్లోరేషన్', సంపుటి 4, నెం.2, 1990లో భారతదేశంలో జరిగిన ఒక పునర్జన్మ వృత్తాంతాన్ని ప్రచురించారు. హిందూ మహమ్మదీయ కుటుంబాల మధ్య జరిగిన ఈ సంఘటన విషయాలు ఇలా ఉన్నాయి —



ఉత్తరప్రదేశ్ లోని లక్నో నగరానికి సమీపంలోనున్న కకోరి పట్టణంలో ఫకీర్ హైదర్ అలీ షా, తన రెండవ భార్యయైన నజీమతో కలిసి జీవించేవారు. వీరి సంతానంలో ముషీర్ అలీ షా పెద్దవాడు. ముషీర్ ప్రతిరోజూ గుఱ్ఱపు బండిలో కకోరి నుండి లక్నో నగరానికి పండ్లు, కూరగాయలను రవాణా చేసేవాడు. 25 సంవత్సరాల వయసున్న ముషీర్ 1980, జూన్ 30వ తేదీన మామిడి పండ్లను రవాణా చేస్తుండగా ఒక ట్రాక్టర్ ఢీ కొట్టడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ సంఘటన బజ్ నగర్ అనే గ్రామానికి అర కిలోమీటర్ దూరంలో జరిగింది.

బజ్ నగర్‌లో నివసిస్తున్న గురు ప్రసాద్ రాయదాస్ కు గల నలుగురి సంతానంలో 1981, ఏప్రిల్‌లో జన్మించిన నరేష్ కుమార్



రాయదాస్ మూడవ వాడు. రెండవ యేట పిల్లవాడు మాట్లాడటం మొదలుపెట్టినప్పుడు తరచూ 'కకోరి', 'కకోరి' అంటూ ఉండేవాడు. ఇంకా అప్పుడప్పుడు 'కార్క', 'కార్క' అనేవాడు. కార్క అంటే అక్కడి భాషలో గుఱ్ఱపు బండి. అదే వయసులో అప్పుడప్పుడు మోకాళ్ళు వంచి నమాజుకు కూర్చునే వారిలా కూర్చునేవాడు. కకోరి పట్టణంలో నివసించే ఫకీర్ తరచూ బజ్ నగర్ గ్రామానికి కూడా వస్తూ ధూపంతో భగవంతుని దీవెనలందిస్తూ ఎవరైనా ఇచ్చిన ధాన్యాలను, డబ్బును తీసుకుంటుండేవారు. ప్రతి గురువారం నరేష్ ఇంటికి కూడా వచ్చేవాడు. అప్పుడే నడవడం మొదలుపెట్టిన నరేష్, ఆ ఫకీరుతో కలిసి రెండు మూడిళ్ళ వరకు వెళ్లి తిరిగొచ్చేవాడు. తల్లిదండ్రులు ఆ ఫకీరును 'బాబా' అని పిలవమన్నా 'అబ్బ' అని పిలిచేవాడు.

నరేష్ ఆరేళ్ళ వయస్సులో తరచూ తాను కకోరి పట్టణానికి చెందిన మొహమ్మదీయుడనని చెప్పేవాడు. ఒకరోజు ఫకీరును చూడగానే, "అబ్బ! నన్ను గుర్తుపట్టలేదా? మన ఇంట్లో ఐదు వేప చెట్లు ఉన్నాయి కదా! నన్ను ఓ ట్రాక్టర్ ఢీ కొట్టింది. నన్ను ఇంటికి తీసుకెళ్ళు" అని అన్న మాటలను విన్న ఆ ఫకీరు విస్మయం చెందాడు. ఆ మరుసటి రోజు నరేష్ వాళ్ళ అమ్మను తనను కకోరికు తీసుకెళ్ళమని పట్టుబట్టాడు. పిల్లవాణ్ణి తీసుకెళ్లగా కకోరిలో తానే దారిచూపిస్తూ ఆ ఫకీర్ ఇంటికి తెసుకెళ్ళాడు. ఇంటికి వెళ్ళగానే వాళ్ళ అమ్మ, చెల్లెలు, తమ్ముడు అందరినీ గుర్తుపట్టి పేరుతో మరీ పిలిచాడు. ఇంట్లో ఉన్న ఐదు పెట్టెల్లో ముషీర్ ఉపయోగించిన పెట్టె ఎదో చూపించి అందులో ఎమేమున్నాయో తెరవకుండానే చెప్పేశాడు. తనకెంతమంది అన్నా చెల్లెళ్ళున్నారని ప్రశ్నించగా ఐదుగురు తమ్ముళ్ళు, ఆరుగురు చెల్లెల్లని సరిగ్గా చెప్పాడు. పిల్లవాని ఛాతిపై ఉన్న గుర్తును చూసిన ఆ ఫకీర్ దంపతులు ముషీర్‌కు కూడా ప్రమాదం జరిగినప్పుడు అదే ప్రాంతంలో అయిన గాయాన్ని గుర్తుచేసుకున్నారు. తాము పోగొట్టుకున్న కొడుకు ఈ విధంగా తమ ముందుకు వచ్చి జరిగినదంతా చెప్పేసరికి ఆ దంపతులు విలపించసాగారు.


ఈ కథనాన్ని పరిశీలించిన పరిశోధకులు ఇందులో ఉన్న పలు అంశాలను పేర్కొన్నారు. ఇక్కడ రెండు కుటుంబాలు వివిధ మతాలకు చెందినవి. వారి మధ్య గతంలో ఎటువంటి సంబంధం లేదు కదా, ఈ సంఘటన తర్వాత కూడా వాళ్ళు పిల్లవాని ద్వారా సంబంధాన్ని ఏర్పరచుకోవటానికి సైతం ఇష్టపడకపోవటాన్ని గమనించిన పరిశోధకులు ఇందులో ఎటువంటి కల్పనకు, అసత్యానికి ఆస్కారం లేదని నిర్ధారించారు. ఇందులో వారు పేర్కొనిన మరికొన్ని విషయాలేమిటంటే మొహమ్మదీయులు పునర్జన్మను విశ్వసించరు. కాబట్టి ఇటువంటి సంఘటనలు కావాలని సృష్టించడం వల్ల వారికొచ్చే ప్రయోజనమంటూ ఏదీ లేదు. వాస్తవానికి, పునర్జన్మను విశ్వసించని మహమ్మదీయులు, అందుకై జరుగుతున్న పరిశోధనలకు సైతం సహకరించటానికి ముందుకు రాలేదు!! కాబట్టి, ఈ వృత్తాంతంలో అవాస్తవిక సంఘటనలకు ఏ మాత్రం ఆస్కారం లేదు.

అయితే మతాలు ఏవైనా, ప్రాంతాలు ఏవైనా సరే, భగవద్గీత తత్త్వం సమస్త ప్రాణకోటికి ఉద్దేశించబడింది. అందులో శ్రీ కృష్ణుడు తెలిపిన విషయాలన్నీ ఈ పర అపరా సృష్టిలను శాసించే సత్యాలే. మరి మన భవిష్యత్ జన్మలపై మనకు నియంత్రణ ఉంటుందా అన్నప్పుడు, మనం చేసే వివిధ కర్మల ఆధారంగానే మన భవిష్య జన్మలు నిర్ణయింపబడతాయని శాస్త్రాలు వివరిస్తున్నాయి. జీవి అభ్యున్నతికై శ్రీ కృష్ణుడు ఏర్పరచిన ఈ సృష్టి దోషరహిత న్యాయ నియమాలతో నడుస్తుంది. పుణ్యకార్యాన్ని ఆచరించినా, పాప కార్యాన్ని ఆచరించినా అందుకు తగ్గ ఫలితాలను పొందేందుకు జీవి ఈ భౌతిక జగత్తులో పరిభ్రమిస్తూ ఉండవలసిందే.

**ఊర్ధ్వం గచ్ఛన్తి సత్త్వస్థా మధ్యే తిష్ఠన్తి రాజసాః |**
**జఘన్యగుణవృత్తిస్థా అధో గచ్ఛన్తి తామసాః ||**

"సత్త్వగుణము నందున్నవారు క్రమముగా ఊర్ధ్వలోకములకు ఉద్ధరింపబడుదురు. రజోగుణము నందున్నవారు భూలోకమునందు నివసింతురు. హేయమైన తమోగుణము నందున్నవారు నరకలోకములకు పతనము చెందుదురు." (భ.గీ. 14.18)


అంటే, మనం ఈ జన్మలో పెంపొందించుకున్న గుణాన్ని బట్టి మన తదుపరి జననం ఎక్కడో ఈ శ్లోకంలో తెలియజేశారు. కాబట్టి, జనన మరణాలను భావోద్వేగాలతో కాక, శాస్త్రీయ దృక్పథంతో అవగాహన పెంపొందించుకోవడం అవసరం. జీవి ఎప్పుడైతే తన నిజ జీవిత లక్ష్యాన్ని తెలుసుకొని శ్రీ కృష్ణునిపై ప్రేమ, భక్తి భావనలను పెంపొందించుకొని శరణాగతి పొందినప్పుడు మాత్రమే ఇక ఈ జనన మరణ వృత్తాన్ని వీడి భగవంతుని శాశ్వత సన్నిధానాన్ని పొందగలడు. హరే కృష్ణ.



**నేను శాస్త్రాలు మరియు భగవద్గీత చెప్పేవి నమ్ముతాను.**
**'గతంలో లేని సమయం అంటూ గాని, అలానే భవిష్యత్తులో**
**వుండకపోవు సమయం అంటూ గాని లేదు'**

**- జార్జ్ హారిసన్**

# ఎవరిని సేవించాలి? కుక్కనా? కృష్ణున్నా?



"నిజానికి ఇదంతా దేవాదిదేవుడి అభిలాష. కొన్నిసార్లు ప్రజలు, ఒకరినొకరు చంపుకుంటారు, మరికొన్నిసార్లు ఒకరినొకరు రక్షించుకుంటారు." ప్రతి ఒక్కరు దుఃఖిస్తుంటారు లేదా ఆనందిస్తుంటారు. నిజానికి ఆనందమంటూ లేదు, కేవలం దుఃఖం మాత్రమే. కాని, మన ఉనికిని కాపాడుకోవడం కోసం దుఃఖంతో చేసే పోరాటాన్ని ఆనందముగా భావిస్తాం.

భగవద్గీతలో శ్రీకృష్ణులవారు చెబుతారు "దుఃఖాలయం అశాశ్వతం- ఈ భౌతిక ప్రపంచం దుఃఖాలకి నిలయమని". ఇది నిజం. ఒక వ్యక్తి దుఃఖాన్నిఆనందముగా భావించి అంగీకరించడానికి ప్రయత్నిస్తే, మరో వ్యక్తి దుఃఖాలను అంతమొందించడానికి ప్రయత్నిస్తుంటాడు. అదే వివేకికీ, అవివేకికి మధ్య వ్యత్యాసం. నేనొక ఆచరణాత్మకమైన ఉదాహరణనిస్తాను.జైలులో ప్రథమ తరగతి ఖైదీలపై ప్రభుత్వం ప్రత్యేకముగా మొగ్గు చూపుతుంది. అలానే జైలులో తృతీయ తరగతి ఖైదీలు కూడా ఉంటారు. ఇద్దరూ ఖైదీలే, మరియు జైలు జీవితం ఆనందమయ జీవితం కాదనడంలో ఎటువంటి సందేహం లేదు . ఇది దుఃఖాలకోసం మాత్రమే.

శ్రీల భక్తి వినోద ఠాకూరలవారు ఇలా గానం చేస్తారు. "అనాది కరమ ఫలే పరి భావార్ణవ జలె తరి బారె నా దేఖి ఉపాయ"- నేను ఈ భౌతిక ప్రపంచములో మునగడానికి కారణం, గతములో నేను చేసిన ఇంద్రియ భోగ కార్యక్రమాలే మరియు వీటి నుండి ఎలా బయటకు రావాలో తెలియడంలేదు".

ప్రకృతే: క్రియమాణాని
గుణై: కర్మాణి సర్వశ: |
అహంకారవిమూఢాత్మా
కర్తాహమితి మన్యతే ||
భ.గీ 3.27

**మిథ్యాహంకారముచే మోహపరవశుడగు జీవాత్మ వాస్తవముగా ప్రకృతి త్రిగుణములచే నిర్వహింపబడు కర్మలకు తనను కర్తగా భావించును.**



మూర్ఖుడు ప్రతీది తనే చేస్తున్నాడని భావిస్తుంటాడు, అవన్నీ కూడా భౌతిక ప్రవృత్తిచే నిర్వహింపబడుతాయి. రాష్ట్రప్రభుత్వ అనుమతి లేనిదే రాష్ట్రంలో ఏ పని చేయలేనట్లే, సర్వోత్కృష్ట ప్రభుత్వానికి అధినాయకుడైన శ్రీకృష్ణుని అనుమతి లేకుండా ఏమీ చేయలేము.

ఇక్కడ చెప్పబడిందేమిటంటే 'మిథో నిగ్నంటి భూతాని భావయంతి చ యన్ మితః'. కొన్ని సార్లు శ్రీకృష్ణుని అభిలాష మూలంగా, మనం ఒకరినొకరం చంపుకుంటాం. మరికొన్నిసార్లు ఒకరినొకరు రక్షించుకుంటాం. దానర్థం శ్రీకృష్ణుడు వేర్వేరు సమయాల్లో వేర్వేరు జ్ఞానాలను ఇస్తున్నట్టా? కాదు. శ్రీకృష్ణుని చర్యలన్నీ ఉన్నతమైనవి, హైకోర్టు న్యాయమూర్తి మాదిరిగా. న్యాయమూర్తి కొందరికి ఉరిశిక్షను వేస్తాడు, మరి కొందరికి చాల ధనాన్ని బహుమతిగా ఇస్తాడు. అతను కేవలం న్యాయాన్ని పాలిస్తాడు.

అంటారు. "సమోహం సర్వ భూతేషు – నేను జీవులందరితో సమభావం కలిగిఉంటాను". అలా కాకపోతే అతనెల భగవంతుడవతాడు? నేను ఎవరినైనా చంపితే, ప్రకృతి నియమాల సారంగా లేదా భగవంతుని చట్టపరంగా, నేను కూడా చంపబడతాను. శ్రీకృష్ణున్ని ఉపద్రష్ట, అంటే సాక్షిగా వర్ణిస్తారు. ఎవరైనా వ్యక్తి ఇంకో వ్యక్తిని చంపితే శ్రీకృష్ణుడు చూస్తాడు. ఆ తర్వాత చంపబడిన వ్యక్తికి, అవతల వ్యక్తిని చంపేటట్టుగా అవకాశాన్ని కల్పిస్తాడు. ఎందుకంటే అతను అందరినీ సమభావంతో చూస్తాడు కాబట్టి.



దైవ నేత్రేనా – సర్వోత్కృష్ట పరిపాలకుని ఆజ్ఞ మేరకు, మనం వివిధ రకాలైన శరీరాలను, వాటితో పాటు సుఖ,దుఃఖాలను కూడా తెచ్చుకుంటున్నాము. ఇదీ మన స్థానం. భగవద్గీతలో శ్రీకృష్ణుల వారు ఇలా

కావున మనమెల్లప్పుడు భగవంతుని అభిలాషను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలి. అదే మన కర్తవ్యం. దీన్ని ఈ మానవ జీవితంలోనే అర్థం చేసుకోగలం. శ్రీకృష్ణభగవానుడు తన అభిలాషను చాలా స్పష్టంగా

వ్యక్తీకరించాడు. "సర్వ ధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజా – సర్వ విధములైన ధర్మములను త్యజించి కేవలం నన్నే శరణు పొందుము. నిన్ను సర్వ పాపాలనుండి విముక్తుడిని చేస్తాను, భయపడకు". కావున మన కర్తవ్యం ఏమిటో తెలుసుకోవాలి. నతే విదుః స్వార్థ గతిమ్ హి విష్ణుం. ఈ భౌతిక పరిస్థితుల కారణముగా మన జీవిత నిజమైన లక్ష్యాన్ని మరచిపోయాం. అందువలనే శ్రీకృష్ణభగవానుడు వస్తాడు.

యదా యదా హి ధర్మస్య
గ్లానిర్భవతి భారత |
అభ్యుత్థానమధర్మస్య
తదాత్మానం సృజామ్యహం || భ.గీ 4.7

ఓ భరతవంశీయుడా! ఎప్పుడెప్పుడు మరియు ఎచ్చటెచ్చట ధర్మమునకు హాని కలుగునో మరియు అధర్మము వృద్ధినొందునో ఆ సమయమున నేను అవతరింతును.

**ఎప్పుడైతే మనం ధర్మాన్ని మరచిపోతామో,దాన్ని ధర్మస్య గ్లాని అని అంటారు. ధర్మం అనేది మతపరమైన సెంటిమెంట్ కాదు. అది వృత్తి పరమైన విధి. మన నిజమైన విధి ఏమిటంటే దేవాదిదేవున్ని సేవించడం. దీన్ని మరిచిపోయి,వివిధ రకాల వాటిని సేవించడానికి ప్రయత్నిస్తున్నాం. వివిధ రకాలంటే "కామ, క్రోధ, లోభ, మద, మోహ, మాత్సర్యాదులు".**

సేవించనిదే ఎవరూ స్వేచ్ఛగా ఉండలేరు. ఇది సాధ్యం కాదు! కాని మనకి ఈ సేవ ఎక్కడ చేయాలో తెలియదు. మనం కుక్కని సేవిస్తున్నాం కాని కృష్ణుణ్ణి సేవించడం లేదు. మనం సేవ కోసమే ఉన్నాం. కాని దాన్ని భగవంతునికి కాకుండా శునకానికి చేస్తున్నాం. అందుకే మనం ఆనందంగా ఉండలేకపోతున్నాం. ఇక్కడ మానవాళి అజ్ఞానంతో కామ, క్రోధ, మోహాలను సేవిస్తున్నారు. వీటికి నిరంతరంగా సేవ చేసి విసిగిపోయామని మనం గ్రహించాలి. ఇప్పుడు మనం ఈ సేవను శ్రీకృష్ణుని వైపుకి మరల్చాలి. ఇదే కృష్ణ చైతన్య ఉద్యమ లక్ష్యం.






# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

## విజయవాడ






# సువర్ణావతారం

సయేవ భగవాన్ యుగే తురియేపి బ్రహ్మకులే జయమనః సర్వ ఉపనిషదః ఉద్దిదిర్షుః సర్వానిధర్మ శస్త్రాణి విస్తరయిశ్నుః సర్వన్నపి జనన్ సంతరయిశ్నుః సర్వన్నపి వైష్ణవ ధర్మన్ విజృంభయం సర్వన్నపి పాశాందన్ నిచాఖన


**శ్రీకృష్ణుడు కలియుగములో ఒక బ్రాహ్మణ కుటుంబము నందు ఆవిర్భవించి ఉపనిషత్తుల సారాంశాలను మరియు వివిధ ధర్మ శాస్త్రాలను భోధించును. నాస్తిక మరియు మాయావాద వాదోపవాదాలను జయించి పరమ సత్యమైన వైష్ణవ ధర్మాన్ని స్థాపించును.**

-- కృష్ణోపనిషత్తు



ధారావాహిక - 6

బాల్యంలో మహాప్రభువును బోలెడు బంగారు నగలతో అలంకరించేవారు. ఒకసారి మహాప్రభువు ఇంటి బయట ఆడుకుంటుండగా, దారిలో పోతున్న ఇద్దరు చోరులు ఆయనను దోచుకోవాలని చూశారు. అందుకు వారు ఆయనకు మిఠాయిలు ఇచ్చి ఆనందింపజేసి తమ భుజాలపై ఎక్కించుకున్నారు. ఆ పిల్లవాడిని అడవికి తీసుకొనిపోయి చంపి, ఆ తరువాత నగలను తీసుకుందామని ఆ చోరులు అనుకున్నారు. అయినా మహాప్రభువు ఆ చోరులపై తమ మాయా ప్రభావాన్ని ఆవహింపజేసారు. అది ఎంతగా ఆవహించిందంటే వారు ఆ పిల్లవాడిని అడవికి తీసుకుని వెళ్ళడానికి బదులు అతని ఇంటి ముందుకే తీసుకుని వచ్చారు. తిరిగి తిరిగి పిల్లవాడి ఇంటి ముందుకే వచ్చేసరికి వారికి భయం వేసింది. ఎందుకంటే జగన్నాథమిశ్ర ఇంటిలోని వారందరు, చుట్టుప్రక్కలవారు పిల్లవాడిని వెదకడంలో తలమునకలై ఉన్నారు. అక్కడ ఉండడము ప్రమాదకరమని భావించిన చోరులు బాలుడిని అక్కడే వదిలి వెళ్ళిపోయారు. అప్పుడు బంధువులు పిల్లవాడిని ఇంట్లోకి తెచ్చి శచీమాతకు అప్పగించారు. అప్పటిదాకా ఎంతో చింతాగ్రస్తురాలై ఉన్న ఆమె అప్పుడు సంతృప్తిచెందింది. ఒకసారి బాలచైతన్యుడు తన మృదువైన హస్తంతో తన తల్లిని కొట్టాడు. అపుడు ఆమె మూర్ఛపోయినట్లు నటించింది. అది చూసి ఆ పిల్లవాడు ఏడ్వడం



మొదలుపెట్టాడు. "బాబూ! ఎక్కడి నుండైనా ఒక కొబ్బరికాయ తెస్తే మీ అమ్మకు నయమౌతుంది" అని పొరుగింటి ఆడవాళ్ళు అన్నారు. అప్పుడు బాలచైతన్యుడు ఇంటి బయటకు వెళ్ళి శీఘ్రమే రెండు కొబ్బరికాయలను తెచ్చాడు. అటువంటి అద్భుతమైన కార్యాన్ని చూసి



ఆడవారంతా విస్మితులయ్యారు.

మరోసారి చైతన్య మహాప్రభువు తోటి బాలురతో కలిసి గంగా స్నానానికి వెళ్ళాడు. ఆ సమయంలో నవద్వీపములోని కన్యలందరు తమకు మంచి భర్త కావాలని శివుడిని పూజించేందుకు గంగానది తీరమునకు వచ్చారు. గంగాస్నానము తరువాత కన్యలందరు దేవతాపూజలో నెలకొనగానే మహాప్రభువు అక్కడకు వచ్చి వారి మధ్యలో కూర్చున్నారు.

"నన్ను పూజించండి, మీకు మంచి భర్తలను, మంచి వరాలను నేనిస్తాను. గంగదుర్గలు నా సేవకురాళ్ళే. ఇతర దేవతల గురించి చెప్పేదేముంది. శివుడు కూడా నా సేవకుడు" అని మహాప్రభువు ఆ కన్యలను ఉద్దేశించి అన్నారు. కన్యలను అడగకుండానే మహాప్రభువు చందనాన్ని తీసుకోని తన దేహానికి రాసుకున్నారు. పూమాలలను తీసుకుని మెడలో వేసుకున్నారు; మిఠాయిలు, బియ్యము, అరటిపండ్ల నైవేద్యాన్ని లాక్కొని తిన్నారు.

ఈ వ్యవహారము చూసి కన్యలందరూ మహాప్రభువు పట్ల క్రుద్ధులయ్యారు "నిమాయి! మన ఊరి సంబంధములో నీవు మాకు సోదరుడి వంటి వాడివి కదా!" అని అన్నారు. "కాబట్టి ఈ విధంగా వర్తించడం నీకు తగదు. దేవతాపూజ కొరకు తెచ్చిన ద్రవ్యాలను తీసుకోకు. ఈ రకంగా అల్లరి చేయవద్దు."

అప్పుడు మహాప్రభువు సమాధానమిస్తూ "సోదరిమణులారా! మీ భర్తలందరు పరమసుందరులై ఉంటారని నేను వరమిస్తున్నాను. వారందరు పండితులు, చతురులు, యువకులు, ధనధాన్యసమృద్ధి కలవారు అయియుంటారు. అంతే కాదు, మీలో ప్రతియొక్కరికీ చిరంజీవులు, బుద్ధి కలిగినవారు అయిన ఏడుగురేసి పుత్రులు కలుగుతారు." అని అన్నారు.

సాధారణంగా బాగా చదువుకున్నవాడు, తెలివి కలవాడు, యువకుడు, ధనవంతుడినైన అందగాడినే భర్తగా పొందాలని ప్రతీ కన్య కోరుకుంటుంది. వైదిక సంస్కృతిననుసరించి పెద్ద మొత్తములో ధాన్యరాశి, పెద్ద సంఖ్యలో పశువులు కలిగినవాడే ధనికుడు. "ధాన్యేన ధనవాన్ గవయా ధనవాన్ – ధాన్యరాశిని, గోవృషభాలను కలిగినవాడే ధనవంతుడు." కన్య పలువురు సంతానాన్ని, ముఖ్యంగా చిరంజీవులు, బుద్ధిమంతులైన పుత్రులను కూడా కోరుకుంటుంది. అందుచేతనే తాను లాక్కొన్న పూజాద్రవ్యాలకు ప్రతిఫలముగా శ్రీచైతన్యులు ఆ కన్యల అభీష్టాలను తీర్చాలని అనుకున్నారు. శ్రీచైతన్య మహాప్రభువును అర్చించడము ద్వారా ఏ కన్యయైన సుఖవంతురాలై మంచి భర్త, ధనము, ధాన్యము, బోలెడుమంది మంచి సంతానము వంటి భౌతిక లాభాలనన్నింటినీ పొందగలుగుతుంది.

శ్రీచైతన్యమహాప్రభువు ఇచ్చిన ఆ వరాన్ని విని కన్యలందరూ లోలోపల ఆనందించినా బయటకు మాత్రం కోపాన్ని నటిస్తూ తమ సహజ స్వభావముతో ఆయనను తిట్టారు. కొందరు కన్యలు పారిపోతున్నప్పుడు మహాప్రభువు కోపంతో అరుస్తూ వారికి బుద్ధి చెప్పారు. "మీరు పిసినారులై నాకు నైవేద్యాన్ని ఇవ్వకపోతే మీలో ప్రతియొక్కరికి నలుగురేసి సవతులున్నట్టి ముసలిభర్త లభిస్తాడు." అదివిని భయపడ్డ కన్యలు తిరిగి మహాప్రభువు వద్దకు వచ్చి బుజ్జగిస్తూ పలు నైవేద్యాలు సమర్పించుకున్నారు.

హరికథామృతం

# దసరా- రామ చంద్ర విజయోత్సవ



దస్ అనగా పది, హరా అనగా చంపడం. దసరా అనగా పదితలల రావణున్ని చంపడం అని అర్థం. ఇది హిందువుల యొక్క ముఖ్యమైన పండుగలలో ఒకటి. ఈ ఉత్సవాన్ని దేశమంతటా ఘనంగా జరుపుకుంటారు. భారతదేశంలో జరుపుకొనే అతిముఖ్యమైన పండుగలలో విజయదశమి ఒకటి. కొత్త వెంచర్లు, కొత్త గృహాల నిర్మాణం / కొనుగోలు, కొత్త ప్రయాణాలు చేయడానికి ఇది శుభదినం. రావణుడు గొప్ప పండితుడు మరియు పరమశివుని యొక్క గొప్ప భక్తుడని గుర్తుపెట్టుకోవాలి. ఘోర తపస్సుతో శివున్ని ప్రసన్నం చేసుకోని చాలా శక్తులను పొందినప్పటికీ, వాటిని సద్వినియోగ పరుచుకోలేకపోయాడు మరియు రాముని ముందు నిలువలేకపోయాడు.

విజయ దశమి జరుపుకోవటానికి గల ఆరు కారణాలు.

**1. రావణునిపై శ్రీరాముని యొక్క విజయం**

దుష్ట శక్తులపై, దైవాంశ శక్తి యొక్క విజయానికి ప్రతీకయే విజయదశమి. సీతాదేవిని అపహరించిన పదితలల రావణున్ని శ్రీరాముడు సంహరించినది ఈ రోజే. ఈ రోజునే దసరా అని అంటారు. ఈ పండుగ రోజు అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీకగా ప్రజలు రావణుడు, ఆయన సోదరుడు కుంభకర్ణుడు, కొడుకు మేఘనాధుని యొక్క దిష్టి బొమ్మలను దహనం చేస్తారు. ఉత్తర భారతదేశంలో శ్రీరాముని యొక్క లీలలని ప్రదర్శిస్తారు. అదేవిధముగా వాల్మికిరామాయణంలోని సుందరాకాండను కూడా పారాయణం చేస్తారు.

**2. మహిషాశురిని సంహారం**

అతి శక్తివంతమైన మహిషాశురిని ఆధ్వర్యంలో రాక్షశులందరూ దేవతలపై యుద్ధం చేసి వాళ్ళను ఓడిస్తారు. అప్పుడు దేవతలు దుర్గా దేవిని ఆశ్రయించి మహిషాశురిన్ని సంహరించడానికి సహాయాన్ని కోరుతారు. దుర్గాదేవి సింహంపై వచ్చి తొమ్మిదిరోజులు ఆ రాక్షశునితో భయంకరమైన యుద్ధంచేసి, పదవరోజున అతన్ని సంహరించింది. మహిషాశురినిపై అమ్మవారు సాధించిన విజయానికి ప్రతీకయే విజయదశమి. విజయదశమికి ముందు తొమ్మిది



రోజులు జరుపుకొనే ఉత్సవాలను నవరాత్రి ఉత్సవాలు అని అంటారు. ఈ తొమ్మిది రోజులు దుర్గాదేవిని వివిధ రూపాలయిన



విజయ, దుర్గ, వైష్ణవి, కుముద, చండిక, కృష్ణ, మాధవి, కన్యకా, మాయ, ఈషాణి, శారద, అంబికా మరియు భద్రకాళిలుగా పూజిస్తారు. దక్షిణ భారతదేశములో ముఖ్యముగా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మరియు కర్ణాటక రాష్ట్రాల్లో నవరాత్రి రోజు తమ ఇళ్ళలో పురాణాలకు, పెళ్ళిలకు, రాచ ఊరేగింపులకు సంబంధించిన వివిధ రకాలైన బొమ్మల ప్రదర్శనలను నిర్వహిస్తారు. మహిళలు చుట్టుప్రక్కల వాళ్ళను ఆహ్వానించి కీర్తనలు, భజనలతో దీన్ని ఆస్వాదిస్తారు. ఈ విజయదశమిని పశ్చిమబెంగాల్లో 5 రోజులు ఘనంగా నిర్వహిస్తారు. మహిషాశుర సంహారానికి సంబంధించిన వివిధ విగ్రహాలను దేవాలయాల్లో పెట్టి పుజిస్తారు. 5 వ రోజున వీటిని వివిధ వీధులలో ఊరేగించి చివరన నదిలో నిమర్జనం చేస్తారు.

**3. జమ్మి చెట్టు ఆరాధన**

దీనిని తెలుసుకోవాలంటే మహాభారతంలోకి వెళ్ళాల్సిందే. పాండవులు కౌరవులతో పాచికల ఆటలో ఓడినందువల్ల 12 సంవత్సరాల వనవాసం మరియు ఒక సంవత్సరం అజ్ఞాతవాసానికి వెళ్ళాల్సివచ్చింది. 12 సంవత్సరాల వనవాసం తరవాత పాండవులు విరాట రాజు కొలువులో 1 సంవత్సరం అజ్ఞాతవాసం ఉండాలని నిర్ణయించుకున్నారు. ఆ రాజుని కలిసే మునుపు వారి అస్త్రాలను ఒక వస్త్రంలో చుట్టి నగర సమీపంలో ఉన్న చెట్టు కొమ్మమీద దాచి పెట్టారు. మహాభారతం ప్రకారం పాండవులు ఈ విజయదశమి రోజున వారి అజ్ఞాతవాసాన్ని పూర్తి చేశారు. అర్జునుడు జమ్మి చెట్టుపై ఉన్న దివ్య అస్త్రాలతో విరాట రాజు పశువులను దొంగిలించిన కౌరవులను ఓడిస్తారు. ఈ సంఘటనను పురస్కరించుకొని ఈ జమ్మిచెట్టు మరియు అస్త్రాలను నవరాత్రులలో 9 వ రోజున పూజింపబడుతాయి.

**4. సరస్వతి పూజ మరియు విద్యారంభం**

విజయదశమి జ్ఞానసముపార్జనకి మంగళమైన దినం. చిన్న పిల్లలకు సంగీతం, నాట్యం, భాషలు మరియు



కళలను పరిచయం చేయడానికి కేరళ, కర్నాటక రాష్ట్రాలు ఈ సాంప్రదాయక విద్యారంభ వేడుకను జరుపుకుంటాయి. బాలుడు ఈ రోజున తన తండ్రి లేదా కుటుంబ ప్రతినిధి సహాయంతో బియ్యం పైన లేదా ఇసుకపైన మంత్రాన్ని రాసి విద్యను మొదలు పెడతారు. కేరళ మరియు కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలలో మూడు రోజులపాటు సరస్వతి పూజని జరిపి పుస్తకాలను పూజిస్తారు. నవరాత్రులలో 8 వ రోజు అయిన అష్టమి దినమున పుస్తకాలను పూజించిన పిదప విజయదశమి రోజున సాంప్రదాయ బద్ధంగా వాటిని చదవడం మరియు రాయటం చేస్తారు.

### 5. పంటకోతకు ఆరంభం

విజయదశమితో పంటకోతను ఆరంభిస్తారు. ప్రజలు తమ పంట దిగుబడి బాగా రావాలని సుఖ,శాంతులతో జీవించాలని భూమాతని ప్రార్థిస్తారు. భగవద్గీతలో శ్రీకృష్ణుడు యజ్ఞాలు నిర్వహించడం యొక్క ప్రాముఖ్యతను



తెలియజేసాడు. అన్ని జీవరాశులు ఆహారధాన్యాలపై ఆధారపడి జీవిస్తాయి. వర్షాలు లేకుండా ఆహారధాన్యాలు ఉత్పత్తి కావు. వర్షములు యజ్ఞాచరముల వలన కలుగును. విహిత కర్మాచరణం నుండి యజ్ఞము ఉద్భవించుచున్నది. యజ్ఞాలను నిర్వహించడం వలన దేవతలు సంతోషించి జీవనానికి సంబంధించిన వివిధ అవసరాలని సరఫరా చేస్తారు. వర్షపాతం, గాలి, నీరు, సూర్యకాంతి, చంద్రుడు(చంద్రకాంతి), వాయువు, ఆహారధాన్యాలు, కూరగాయలు, పండ్లు, ఖనిజాలు మరియు ఇతర ముడిసరుకులు మొదలగునవి దేవతల చేత సరఫరా చేయబడుతాయి. ఎవరైతే ఈ బహుమతులను దేవతలకు అర్పించకుండా తమ ఇంద్రియ భోగం కోసం వినియోగిస్తారో వాళ్ళు దొంగలుగా పరిగణింపబడుతారని శ్రీకృష్ణుడు భగవద్గీతలో చెప్పాడు. ఈ విజయదశమి రోజున భారతదేశం మరియు నేపాల్ దేశాలలో ఈ దేవతలను వివిధ యజ్ఞాలలో పూజిస్తారు. దేశములోని కొన్ని ప్రాంతాలలో ప్రజలు పప్పులు, ధాన్యాలు, బార్లీ లేదా నవ ధాన్యాలను కుండలో ఉంచి 9 రోజులు నీళ్ళను పోస్తారు. ఈ విత్తనాల నుండి వచ్చిన మొలకలను సౌభాగ్యానికి ప్రతీకగా పరిగణిస్తారు.

### 6. మద్వాచార్యుల ఆవిర్భావం

మద్వాచార్యులు గొప్ప వైష్ణవాచార్యులు. శంకరాచార్యులవారు ప్రతిపాదించిన అద్వైత సిద్ధాంతాన్ని(జీవాత్మ శ్రీమన్ నారాయణుని యొక్క స్థానమును పొందవచ్చు) వ్యతిరేకిస్తూ ద్వైతసిద్ధాంతాన్ని(శ్రీహరి యొక్క సర్వోత్కృష్ట స్థానాన్నివ్యక్తీకరించటం) ప్రతిష్ఠించేందుకు మద్వాచార్యుల వారు ఆవిర్భవించారు. మద్వాచార్యుల వారు ఉడుపి దగ్గరలోని పాజక ప్రాంతములో విజయదశమి రోజున జన్మించాడు. హిమాలయాలకి వెళ్ళి వేదాలన్నిటిని రచించిన వ్యాసదేవుని నుండి పారమార్థిక (ట్రాన్సిడెంటల్) జ్ఞానాన్ని ప్రత్యక్షముగా పొందారు. ఈయన



ఉడుపిలో బాలకృష్ణుని మందిరాన్ని స్థాపించారు. ప్రతీరోజు భగవంతుని సేవా, పూజలు నిర్వర్తించడానికి మందిరం చుట్టూ 8 మఠాలు స్థాపించారు. మద్వాచార్యుల నుండి ప్రారంభమైన మద్వగౌడీయ సాంప్రదాయములో వస్తున్న ప్రస్తుత ఆచార్యులు భక్తి వేదాంత స్వామి శ్రీల ప్రభుపాదుల వారు (32వ ఆచార్యులు) అంతర్జాతీయ కృష్ణచైతన్య సంఘాన్ని ప్రపంచవ్యాప్తంగా స్థాపించారు.





# ఉపదేశ ఉపాఖ్యానం

**శ్రీల భక్తి సిద్ధాంత సరస్వతి ఠాకూరుల వారి సందేశాత్మక కథలు**

## గీతా సంసార్

ఒకానొకసారి ఒక సన్న్యాసి తన శిష్యునికి భగవద్గీత పుస్తకాన్ని ప్రసాదించి దాన్ని అనునిత్యం పఠించాల్సిందిగా ఉపదేశించాడు. గురువుగారి అనుజ్ఞను పాటిస్తూ శిష్యుడు వింధ్యాచల పర్వతాల్లోని ఒక గుహలో నిత్యం భగవద్గీతను పఠించడం ప్రారంభించాడు. అయితే ఆ గుహలో తిరుగుతున్న ఒక ఎలుక ప్రతిరోజూ భగవద్గీత పుస్తకంలోని కాగితాలను తింటుండేది. అందుకు కలత చెందిన ఆ శిష్యుడు అక్కడికి సమీపంలోనున్న ఓ గ్రామంనుండి ఒక పిల్లిని తెచ్చుకున్నాడు. పిల్లికి రోజూ పాలు పోయవలసి వచ్చేది. అలా ప్రతిరోజూ తగిన పాలను సమకూర్చుకోవడం ఇబ్బందిగా తలచిన ఆ శిష్యుడు ఒక ఆవు వుంటే తన సమస్య తీరుతుందని భావించాడు. భగవంతుని అనుగ్రహించే దాతృత గుణం కలిగిన ఓ గ్రామస్థుడు ఒక గోవును ఆ సాధువుకి దానమిచ్చాడు. గోవును తెచ్చుకున్న ఆ సాధువు దాన్ని చక్కగా చూసుకోవాలని తలచి ఎంతో శ్రమించి గోవుకు తగిన ఒక నివాసాన్ని ఏర్పాటుచేశాడు. అయితే ఆ తర్వాత దాన్ని ఎలా పోషించాలా అనే ఆత్రుత మొదలయ్యింది ఆ సాధువుకు. ప్రతిరోజూ గోవుకు తగిన నీళ్ళు, మేత వేయడానికి ఒక గోవుకాపరి వుంటే బాగుంటుందని తలచి వెంటనే ఒకరిని పనిలో పెట్టుకున్నాడు. అయితే ఆ పనివానికి కూడా తగిన పోషణ, వేళకు ఆహారం అందించడం ఇబ్బందిగా మారింది. బాగా ఆలోచించి, ఇంట్లో ఒక ఇల్లాలు ఉంటే ఇవ్వని సమస్యలు తీరుతాయని భావించి ఆ సాధువు చివరకు వివాహం చేసుకున్నాడు. కుటుంబం పెద్దదైంది. మంది, మార్బలం, గృహం, భూములు మొదలైనవన్నీ ఒకటొకటిగా సముపార్జించుకొని కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూ భగవద్గీత చదవాలనే విషయాన్నే మరచిపోయాడు!! చాలా కాలం తర్వాత, ఓ రోజు వారి గురువు తన శిష్యుని కోసం వెతుకుతూ అతనుండే నివాసం వద్దకు వచ్చాడు. శిష్యుని ఐశ్వర్యం, కుటుంబ సభ్యులను చూసిన ఆ సన్న్యాసి గురువు "ఏమిటి నాయనా ఇదంతా?" అని ప్రశ్నించగా, శిష్యుడు వినమ్రతతో చేతులు జోడించి, "గురుదేవా! గుర్తుందా, మీరు నాకు అప్పుడు భగవద్గీత చదవమని చెప్పారుగా. దానికే ఇదంతా ఏర్పాటు చేసుకున్నాను" అని అన్న ఆ శిష్యుని మాటలు విన్న గురువు అవాక్కయ్యాడు!

**సారాంశం**

ఒక నిజమైన కృష్ణ చైతన్య సాధకుడు, 'యుక్త వైరాగ్యం' (సర్వం భగవంతుని కోసం ఉపయోగించడం) అన్న పేరుతో మరిన్ని కోరికలను, అవసరాలను పెంచుకోరాదు. భక్తియుత సేవలను గావిస్తున్న సాధకుడు భాగవతోత్తములైన మహాత్ములతో తాను సమానమని ఎన్నడూ భావింపరాదు.

ఒక గృహస్థుడైనా లేదా సన్న్యాసైనా సరే, తాను ఆచరిస్తున్న సాధనాభక్తి మార్గంనందు గల శాస్త్ర నిర్దేశాలను తూచా తప్పకుండా పాటించాలి. 'యావన్నిర్వాహ ప్రతిగ్రహః', అంటే ఆ శ్రీహరిని సేవించడానికి ఎంత అవసరమో అంత మాత్రమే తాను సముపార్జించుకోవడానికి శ్రమించాలి. ప్రాపంచిక కార్యకలాపాలు అతిగానైనా లేదా అత్యల్పమైనా జీవుని ఆధ్యాత్మిక పురోగమనానికి ప్రమాదమే. బ్రహ్మచర్యం, వానప్రస్థం లేదా సన్న్యాసాన్ని స్వీకరించి ఏకాంత ప్రదేశాల్లోనున్న మఠాలలో జీవిస్తున్నా సరే, ఎప్పుడైతే నిత్య అవసరాలు, కోరికలన్న ఆలోచనలపైనే దృష్టిసారిస్తే వారి జీవనం కూడా పై కథనంలా గీతా సంసారమే అవుతుంది. శ్రీహరికి సేవ చేస్తున్నామన్న నెపముతో చివరకు ఆత్మద్రోహమే చేసుకుంటారు. కావున, నిజాయతీ గల సాధకుడు, శ్రీహరి సేవకోసం అని చెప్పి మాయా దిగ్బంధంలో చిక్కుకోకుండా ఎంతో జాగ్రత్తతో వ్యవహరించాలి. ఈ జడ ఇంద్రియాలు నిత్యం భోగమనే దాహార్తితో తపిస్తుంటాయని మర్చిపోకూడదు. మహాత్ముల ఉపదేశాలను వింటున్నట్టుగా నటిస్తూనే కుటిలమైన మనస్సు భక్తి అన్న పేరుతో వివిధ భోగ వస్తువులను సముపార్జించుకునే కపట ప్రయత్నాలను చేస్తుంటుంది. తరచూ పాండిత్యం, శాస్త్ర పఠనం అన్న పేరుతో ప్రాపంచిక జ్ఞానానికి కూడా మనం ఆకర్షితులవుతుంటాము. సర్వం శ్రీహరి సేవకోసమని అంటూనే కుటుంబ జీవనాన్ని స్వీకరించి రాగానురాగాలతో అతిగా లౌకిక జీవనానికే ఆసక్తులవుతుంటాము. బ్రహ్మచారి, కృష్ణ చైతన్య గృహస్థుడు, వానప్రస్థుడు లేదా సన్న్యాసియైనా సరే, మనలో చాలా మంది భౌతిక కీర్తి ప్రతిష్ఠలను లేదా అధికారాన్ని వాంఛిస్తాము. అది మన ఆధ్యాత్మిక జీవన వినాశనానికి దారితీస్తుంది.

అందుచేత, నిత్యం విశుద్ధమైన భక్తుల సాంగత్యంలో వసిస్తూ, అనునిత్యం వారి కృపకై ప్రార్థిస్తూ, నిష్కపటంగా మన లోటుపాట్లను వారితో పంచుకుంటే ఆ మహాత్ముల అనుగ్రహంతో సరైన మార్గనిర్దేశం మనకు లభిస్తుంది.

హరే కృష్ణ.


జపించండి...
హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే
హరే రామ హరే రామ రామ రామ హరే హరే
....ఆనందించండి




## నీతి కథ

# పండితుడు మరియు పడవవాడు


ఒకానొకరోజు ఒక పండితుడు తాను నివసించే నగరం నుండి తన స్వగ్రామానికి బయలుదేరాడు. మార్గమధ్యంలో ఒక నదిని దాటవలసి వచ్చింది. అక్కడే ఉన్న ఒక పడవ నడిపే వాని వద్దకు వెళ్లి తనను అవతలి ఒడ్డుకు చేర్చమని అడిగాడు. "అయ్యా, తప్పకుండా! నేనున్నది అందుకే" అని చెప్పిన పడవ వాడు ఉత్సాహంతో ఆ పండితుణ్ణి పడవలో ఎక్కించుకుని బయలుదేరాడు. చాలా కాలం తర్వాత తిరిగి తన స్వగ్రామానికి వెళ్తుండటం పట్ల ఎంతో ఆనందంగా ఉన్నాడా పండితుడు. తనతో పాటున్న ఆ పడవ వానితో "నువ్వు ఎంతో కాలంగా పడవ నడుపుతున్నావు కదా, మరి అసలు పడవన్నది ఏ సూత్రంతో పని చేస్తుందో నీకు తెలుసా?" అని అడిగాడు. అందుకా పడవవాడు "లేదయ్యా! ఏదో నేను ఈ నదిలో పడవ నడుపుకుంటున్నానంతే. నాకేమి తెలిదయ్యా" అని అన్నాడు. అందుకా పండితుడు " అయితే నీ జీవితం నాలగోవంతు వృధా అయిపోయింది" అన్నాడు. అలా కాసేపు ప్రయాణించిన తర్వాత.. పండితుడు మళ్ళీ ఆ పడవవాడితో "పోనీ నీకు ఖగోళశాస్త్రం, ఈ చుక్కలూ, భూమి ఎలా పనిచేస్తున్నాయో తెలుసా?" అని ప్రశ్నించాడు. "నేనేమి చదువుకోలేదయ్యా, నాకేమి తెలుసయ్యా అవ్వన్నీ..!!" అని బదులిచ్చాడా పడవవాడు. "ఇది కూడా తెలియదా! అయితే నీ జీవితం సగం వృధా" అన్నాడా పండితుడు. తిరిగి మళ్ళీ కాసేపటికి ఆ పడవవాడితో "ఈ నల్లటి మేఘాలు, గాలులు ఎలా ఆవృతమవుతాయో తెలుసా?" అని అడిగాడు. "అన్ని విషయాలు నాకేమి తెలుసయ్యా!" అన్నాడా పడవవాడు. "అయితే నీ జీవితం మూడొంతులు వృధానే" అని అన్నాడా పండితుడు. అలా కాసేపు ప్రయాణిస్తూ ఉండగా.. ఇంతలోనే ఆకాశంలో అకస్మాత్తుగా ఉరుములు, మెరుపులు సంభవించాయి. ఇవన్నీ గమనించిన పడవవాడు ఆ పండితునితో "మీకు ఈదడం తెలుసా?" అని అడిగాడు. "లేదు. నాకు ఈదడం ఎలాగో తెలియదు" అన్నాడా పండితుడు. "అయితే మీ జీవితం పూర్తిగా వృధా!" అని చెప్పి నదిలో మునిగిపోతున్న ఆ పడవను వదిలి దూకేశాడా పడవవాడు. ఈదటం రాని ఆ పండితుడు నదిలో మునిగిపోతూ "కాపాడండి!.. కాపాడండి..!!" అంటూ అరవగా ఆ పడవవాడే తిరిగి ఒడ్డుకు చేర్చాడు.

నీతి: ఈ ప్రపంచాన్ని విశ్లేషణాత్మకంగా తెలుసుకోవడం మంచిదే, కాని జీవిత సుదీర్ఘ ప్రయాణంలో చిట్టచివర ఈ భౌతిక ప్రపంచాన్ని దాటి ఆధ్యాత్మిక ప్రపంచాన్ని చేరుకోవటానికి ఆ విద్య ఉపయోగపడకపోతే మానవ జన్మ వృధాగానే పోతుంది!

"అంత్యే నారాయణ స్మృతిః"

హరే కృష్ణ!

## పిల్లలూ! ఈ యశోదా కృష్ణుణ్ణి రంగులతో నింపేయండి



పేరు: ........................ వయస్సు: ............ తరగతి: ............

చిరునామా: ....................................................

....................................................


.................................................... ఫోను నెం. ............

పై చిత్రానికి సరైన రంగులు వేసి మా చిరునామాకు పంపండి. ఉత్తమ చిత్రాన్ని ఎంపిక చేసి విజేతలను వచ్చే సంచికలో ప్రచురించగలము. రంగులు వేసిన చిత్రాన్ని ఫోటో తీసి మాకు వాట్సప్ ద్వారా లేదా ఈ-మెయిల్ ద్వారా పంపవచ్చు.

9133107700

harekrishnavani@gmail.com

## పద కేళి




**అడ్డము:**

1. దేవాదిదేవుడు అవతరించిన వేళ
7. వచ్చిన దారే మళ్ళీ మీ దారి
8. ఆ ప్రాంతాలకు వెళ్ళాలంటే చాలా సమయం పడుతుంది
9. భక్తి _____ బీజం
12. ఆది, అంతం లేనిది
15. శ్రీ కృష్ణుని అష్ట మహారాణులలో ఒకరు
15. సాగర మథనం కోసం అవతరించిన భగవంతుడు
16. దశ కంఠుడిని సంహరించిన స్వామి
17. బ్రాహ్మణుడు
20. కలియుగ ధర్మం

**నిలువు:**

2. నాలుగు యుగాల్లో మొదటిది
3. ప్రభుపాదుల వారు ప్రయాణించిన ఓడ
4. దీన్ని తిరిగేసినా అంతే విలువ
5. వీరే నామాచార్యులు
6. కలియుగంలో సువర్ణావతారం
10. వైష్ణవ అపరాధం చేసిన ఇది తప్పదు!
11. జపం, ______, ప్రసాదం. కృష్ణ చైతన్యంలో ఇవి ప్రధానం
14. శ్రీమద్భాగవతంలో శ్రీ రాధా రాణి
18. ఉన్న కీర్తి కాస్తా తారుమారైంది
19. ఆదేశం

## కృష్ణ క్విజ్

**పిల్లలూ !! ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి చూద్దాం..!!**

1) ఏ అసురుని సంహారాన్ని విజయ దశమిగా జరుపుకుంటున్నాము?

2) ఈ మాసంలో ఏ నదికి పుష్కరాలు ప్రారంభమవుతున్నాయి?

3) 'నామాచార్యులు' అని చైతన్య మహాప్రభువు ఎవరిని పేర్కొన్నారు?

4) శ్రీ మధ్వాచార్యుల జన్మస్థలం ఏది?

5) శ్రీల ప్రభుపాదుల వారు తమ పాశ్చాత్య దేశ ప్రచార యాత్రకు ఎన్ని సముద్రాలు దాటి వెళ్లా

## కృష్ణ పజిల్

నందునికి గోవులంటే చాలా ఇష్టం. నందుని వద్ద ఒక తెల్లటి గోవు, గోధుమ వర్ణపు గోవు, నల్లటి గోవుతో పాటు మరో దూడ ఆవు ఉన్నాయి. ఈ నాలగింటిని చక్కని పేర్లతో పిలుచుకునేవాడు.

నందుని వద్ద మొట్టమొదట వున్న ఆవు పేరు లక్ష్మి. దూడ లేక మునుపు గోధుమ వర్ణపు గోవే అన్నిటికన్నా చిన్నది కావడంతో అమితమైన ప్రేమతో దాన్ని చూసుకునే వాడు. ఇక ఆ తర్వాత తెల్లటి గోవైన సురభి అంటే నందునికి ప్రాణం. అయితే నల్లటి గోవు కన్నా కాస్త ముందు పద్మను తెచ్చుకున్నాడు. ఇక ఆవు దూడ ఎప్పుడూ లక్ష్మి వెంటే ఉండేది. ఒక్క ఆవును మాత్రం కృష్ణ అని ముద్దుగా పిలుచుకునే వాడు.

మరిప్పుడు ఏ ఆవుది ఏ పేరో, అవి ఏ క్రమంలో నందుని ఇంట చేరాయో చెప్పండి చూద్దాం !!

పై వాటినన్నీ సరైన సమాధానాలతో మా చిరునామాకు పంపితే, విజేతలను వచ్చే సంచికలో ప్రచురించగలము. సమాధానాలను ఒక కాగితం పై వ్రాసి, ఫోటో తీసి 9133107700 సంఖ్యకు వాట్సప్ ద్వారా లేదా ఈ-మెయిల్ ద్వారా కూడా సందేశాన్ని పంపవచ్చు.

## ఈ క్రింది రెండు చిత్రాలలో తేడాలను కనిపెట్టండి





**పి.భవ్య, 4వ తరగతి, రేపల్లె, గుంటూరు**
మూడవ స్థానం

**భాను రక్షిత, 1వ తరగతి, తెనాలి**
నాల్గవ స్థానం

## జులై మాస ఆబాల గోపాలం పజిల్స్ కు సరైన సమాధానాలు

### కృష్ణ క్విజ్

1. నైమిశారణ్యం
2. పద్దెనిమిది
3. శ్రీ వ్యాస మహర్షి
4. 1966
5. జెస్సోర్ (ప్రస్తుతం బంగ్లాదేశ్ లో ఉంది)

### తేడాలు కనిపెట్టండి

1. యశోదమ్మ చెవి కమ్మ
2. తొంగి చూస్తున్న మిత్రుడు
3. దండం ఉన్న మిత్రుని మెడలో హారం
4. బలరాముని కడియం
5. నేలపై ఉంచిన బలరాముని దండం

### పద కేళి

**నిలువు:**
1 – మగధ
3 – సాత్వతి
4 – అనూరుడు

**అడ్డము:**
1 – మత్స్యగంధి
2 – రథసారథి
4 – అరుంధతి

### కృష్ణ పజిల్

మూడు కిలోల కుండతో రెండు సార్లు ఐదు కిలోల కుండను నింపారు. ఐదు కిలోల కుండను ఖాళీచేసి మూడు కిలోల కుండలో మిగిలిన ఒక కిలో వెన్నను ఐదు కిలోల కుండలో వేశారు. మూడు కిలోల కుండను మళ్ళీ నింపి అది కూడా ఐదు కిలోల కొండలో పోశారు. అంతే! 4 కిలోల వెన్నతో నిండిన ఆ ఐదు కిలోల కుండను తీసుకొని పారిపోయారు.!

## దేహినోऽస్మిన్ యథా దేహే కౌమారం యౌవనం జరా |
## తథా దేహాన్తరప్రాప్తిర్ధీరస్తత్ర న ముహ్యతి ||

**- శ్రీమద్భగవద్గీత 2.13**

**దేహము నందున్న జీవుడు, బాల్యం నుండి యౌవనమునకు, యౌవనము నుండి ముసలితనముకు సాగుతున్నట్లు, మరణానంతరం వేరొక దేహమును పొందును. అట్టి మార్పు విషయమున ధీరుడైనవాడు మోహము నొందడు.**

ప్రతిజీవుడు వ్యక్తిగత ఆత్మయైనందున కొంత సమయము బాలునిగా, మరికొంత సమయము యౌవనవంతునిగా, ఇంకొంత కాలము ముదుసలిగా వ్యక్తమగుచు నిరంతరము దేహమార్పులకు లోనవుతున్నాడు. అయినప్పటికిని ఆత్మ మాత్రము ఎట్టి మార్పులకు లోను కాదు. అది చివరకు మరణ సమయమున శరీరం మార్చి వేరొక శరీరంనకు ప్రయాణించును. తదుపరి జన్మలో వేరొక దేహమును(భౌతికము గాని లేదా ఆధ్యాత్మికము గాని) పొందుట నిశ్చయమై యున్నందున భీష్మద్రోణుల మరణ విషయమున అర్జునుడు బాధపడుటకు ఏ కారణము లేదు.



వారిని గూర్చి అతడు చాల కలత పడ్డాడు. కాని వారు తమ పాత శరీరాలను వదలి కొత్త శరీరాలను పొందటం ద్వారా తిరిగి శక్తిని పొందగలరని అతడు ఆనందించాల్సి ఉంది. జీవితంలో మనిషి కర్మ ననుసరించి వివిధములైన సుఖముల కొరకు లేదా దు:ఖముల కొరకు అలాంటి శారీరక మార్పు కలుగుచుండును. భీష్ముడు మరియు ద్రోణుడు ఇద్దరును పవిత్రాత్ములై నందున తరువాత జన్మలో ఆధ్యాత్మికదేహములను పొందనున్నారు లేదా కనీసము ఉన్నత భోగము కొరకై దేవతాశరీరములను పొందగలరు. ఈ రెండింటిలో ఏది జరిగినా చింతకు కారణమేది లేదు.

ఆత్మ, పరమాత్మ, భౌతిక ఆధ్యాత్మిక ప్రకృతులకు సంబంధించిన పరిపూర్ణ జ్ఞానమును సంపూర్ణముగా కలిగియున్నవాడు ధీరుడని పిలువబడును. అట్టివాడు దేహపరమైన మార్పుల యెడ మోహము నొందడు.

మాయావాద సిద్ధాంతము పలుకు ఆత్మ యొక్క అద్వయత్వము ఏమాత్రము అంగీకరింపలేము. ఆత్మ ముక్కలుగా ఖండింపబడలేదనుటయే దానికి ఆధారము.

ప్రతిదేహమునందు ఉన్న పరమాత్మ నామమున తెలియబడు దేవదేవుని యెడ ప్రతిబింబ సిద్ధాంతమును అన్వయింపవచ్చును. అతడు బద్ధజీవునికి భిన్నుడై యున్నాడు. ఆకాశము నీటి యందు ప్రతిబింబమైనప్పుడు ఆ ప్రతిబింబములో సూర్యుడు, చంద్రుడు, నక్షత్రములు సైతము గోచరించును. నక్షత్రములను జీవులతో మరియు సూర్యుని లేదా చంద్రుని దేవదేవునితో పోల్చవచ్చును. ఇచ్చట అర్జునుడు జీవాత్మ కాగా, దేవదేవుడైన శ్రీకృష్ణుడు పరమాత్మయై యున్నాడు. చతుర్ధ్యాయపు ఆది యందు అవగతము కానున్నట్లు వారిరువురును ఒకే స్థాయికి చెందినవారు కారు. అర్జునుడు శ్రీకృష్ణునితో సమానస్థాయి గలవాడైనచో లేదా శ్రీకృష్ణుడు అర్జునిని కన్నను ఉన్నతస్థాయిలో నున్నవాడు కానిచో వారిరువురి నడుమగల ఉపదేశకుడు మరియు ఉపదేశమునందువాడు అనెడి సంబంధము అర్థరహితమగును. ఇరువరును మయాశక్తిచే మొహమునకు గురియగువారే యైనచో అందులో ఒకరు గురువగుటకు, మరియొకరు శిష్యుడగుటకు అవసరమే లేదు. మయాబంధములో నున్నప్పుడు ఎవ్వరును ప్రామాణిక ఉపదేశకుడు కాలేనందున అట్టి ఉపదేశము వ్యర్థమే కాగలదు. కనుకనే ఇట్టి పరిస్థితులలో జీవుడైన అర్జునుని (మాయచే భ్రాంతి నొందినవాడు) కన్నను ఉన్నతస్థాయిలో నున్న శ్రీకృష్ణుడు దేవదేవునిగా అంగీకరింపబడుచున్నాడు.












# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు హైదరాబాదు















# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు హైదరాబాదు















# యుద్ధమే అనివార్యమైతే.. అశోక చక్రమా లేదా సుదర్శన చక్రమా?

**'స్వాతంత్ర్యం నా జన్మ హక్కు' అన్నాడు బాల గంగాధర్ తిలక్. జాతీయ స్వాతంత్ర్యోద్యమం గురుంచి అందరికీ తెలుసు. ఐతే స్వాతంత్ర్యం కేవలం పరిపాలనకే పరిమితం కాదని, పరమపద సోపానాన్ని సాధించినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం పొందినవాళ్ళమని బోధిస్తూ బద్ధజీవి విముక్తికై పాటుపడిన ఎందరో మహనీయులైన ఆచార్యుల జీవితాలలోని కొన్ని సంఘటనలు తెలుసుకుందాం.**

వైదిక సంస్కృతి, సాహిత్యాలలో జీవుని ఆధ్యాత్మిక చైతన్య పునరుద్ధరణకై ఎంతో జ్ఞానం, విజ్ఞానం అందించబడింది. అదే సమయంలో వ్యావహారిక కార్యకలాపాలను దక్షతతో నిర్వహించేందుకు సైతం పలు మార్గనిర్దేశాలు అందించబడ్డాయి. గతంలోని ప్రపంచ యుద్ధాలైనా, మన్నటి వరకు అమెరికా రష్యాలు గల్ఫ్ దేశాలలోని తీవ్రవాదులపై చేసిన యుద్ధాలైనా, భారత్ పాకిస్థాన్ ల నడుమ తరచూ జరుగుతున్న కాల్పులైనా, ఉత్తర కొరియా అమెరికాల నుడుమ తలెత్తిన సంక్షోభమైనా లేదా నేడు భారత్ చైనాల మధ్య అలుముకున్న యుద్ధ మేఘాలైనా ప్రపంచానికి ఆవేదన, అలజడి కలిగించే విషయాలే. మరి నిత్యం అభివృద్ధి, ఆనందం కోసం పరుగులు తీస్తూ మానవుడు చేస్తున్న ప్రయత్నాల్లో ఏది లోపం? ఎక్కడ జాప్యం? ఆ మూల కారణాలను అన్వేషించి సరిచేసుకోని పక్షంలో విపత్కాలాలు తప్పవు.!

సామాన్య మానవుడైనా, విద్వాంసుడైనా, దేశ నాయకులైనా సరే, ఈ భౌతిక ప్రపంచంలోని బద్ధ జీవులు ప్రధానంగా నాలుగు లోపాలను కలిగుంటారని శాస్త్రం వివరిస్తుంది. అవి

1. తప్పులు చేయడం, 2. మోహమునకు గురికావడం, 3. ఇతరులను మోసము చేయు స్వభావమును కలిగుండటం, 4. అసమగ్ర ఇంద్రియముల కారణమున పరిమితుడై ఉండటం.

అలా, ఈ దోషాలను కలిగున్న మానవుడు సైతం తన అసంపూర్ణ ఇంద్రియాలతో ఆనందం కోసం చేసే అన్వేషణలో తనకున్న కామ, క్రోధ, మోహ, లోభ, మద, మాత్సర్యాలతో పాటు సత్త్వ, రజ, తమో

గుణాల ప్రభావం కారణంగా తరచూ వివిధ సమస్యలు ఉత్పన్నమవటం, కలహాలు సంభవించడం సాధారణమే. అవి వ్యక్తుల మధ్యైనా లేదా సామ్రాజ్యాల మధ్యైనా సరే, వాటిని పరిష్కరించుకునేందుకు ప్రధానంగా నాలుగు ఉపాయాలను నిర్దేశిస్తుంది శాస్త్రం. అవే సామ, దాన, బేధ, దండోపాయాలు. అనివార్యమైంది. అయితే యుద్ధంలోనూ అవలంభించాల్సిన ధర్మాలనూ శాస్త్రం నిర్దేశించి ధర్మయుద్ధమంటే ఎలా ఉండాలో తెలిపింది. అయితే, తాము పరిపూర్ణంగా ధర్మయుద్ధానికే కట్టుబడి ఉంటామని, కాని శత్రువులు ధర్మాన్ని ఉల్లంఘిస్తేమటుకు తాము సైతం ఉపేక్షించేది లేదని పాండవ




కురుక్షేత్ర సంగ్రామం ముందు ధర్మనిష్టులైన పాండవులు ప్రదర్శించిన తీరు సైతం ఇదే. క్షత్రియులైన పాండవులు తమ ధర్మాన్ని నిర్వర్తించుకునేందుకు కేవలం ఐదు గ్రామాలనివ్వమని సామంతో అభ్యర్థించినా ధుర్యోధనాదులు అంగీకరించలేదు. సాక్షాత్తు శ్రీ కృష్ణుడు సైతం రాయబారం నడిపినా వినలేదు ధుర్యోధనుడు. పోనీ వద్దులే, వదిలేద్దామా అని దానశీలిలో పాండవులు వ్యవహరిస్తే క్షత్రియ పరిపాలనా ధర్మాన్ని విస్మరించిన వారవుతారు. అందుకే విభేధించక తప్పలేదు. అలా సామ, దాన, భేధమనే ఉపాయాలు ధర్మం చేకూర్చలేని పక్షంలో చిట్టచివర దండోపాయంతో ముందుకెళ్ళవలసి వచ్చింది. యుద్ధం సైన్యాధిపతియైన ధృష్టధ్యుమ్నుడు ముందుగానే తమ సైన్యానికి మార్గనిర్దేశం చేశాడు. అందుకే కురుక్షేత్ర సంగ్రామం పలు సందర్భాల్లో ధర్మాన్ని ఉల్లంఘించినట్లు కనిపించినా అది ధర్మయుద్ధమై నిలిచింది.

ధర్మ యుద్ధం

పురుషులందు పుణ్య పురుషులు వేరయా అన్నట్టుగా, యుద్ధాల యందు ధర్మయుద్ధాలు వేరయా అనే చెప్పవచ్చు !!. వైదిక కాలంలో కూడా పలు యుద్ధాలు సంభవించినప్పటికీ, ధర్మ యుద్ధంలో నియమ నిబంధనలు ఏర్పరచుకొని యుద్ధం చేయాలని భావిస్తారు ఇరుపక్షాలలోని వీరులు. వాటిలో కొన్ని ఇలా ఉంటాయి —

1. సూర్యోదయం మునుపు, సూర్యాస్తమయం తర్వాత యుద్ధం చేయరాదు.
2. ఒకే వీరుడిపై అనేకమంది వీరులు దాడి చేయరాదు
3. ఇద్దరు వీరులు ఎన్నిరోజులైనా యుద్ధానికి తలపడవచ్చు గాని, వారు మొదటి రోజు ఎంచుకున్న ఆయుధాలతోనే యుద్ధాన్ని కొనసాగించాలి
4. క్షమాభిక్ష వేడిన వీరుణ్ణి చంపకూడదు. అలా లొంగిపోయిన వాళ్ళను బంధీగా తీసుకొని, తదనుగుణంగా శిక్షించాలి.
5. యుద్ధంలో ఆయుధం లేనివాన్ని, స్పృహలేని వాణ్ని చంపరాదు.
6. యుద్ధంలో పాలుపంచుకోని ఏ వ్యక్తిని కూడా సంహరించరాదు.
7. వెన్ను చూపిన వీరుణ్ణి సంహరించరాదు. పిరికితనంగా భావించి వదిలేయాలి.
8. యుద్ధంలో అపాయకారి కానటువంటి ఏ జంతువును కూడా చంపరాదు.
9. యుద్ధము నందు నడుము క్రింది భాగాన్ని గాయపరచరాదు.

10. నైతికము, ఆమోద యోగ్యము కానటువంటి ఎట్టి యుద్ధ కళను ప్రదర్శించరాదు.

అలాంటి మొదలగు ధార్మిక నియమాలు అవలంభించడం వల్ల ఎవరు నిజమైన వీరత్వం కలిగిన నాయకుడో, ఎవరు సామాన్య ప్రజలను ఆపదల నుండి రక్షించగలడో అటువంటి వాడే రాజ్యాధికారాలకు అర్హుడై నిలిచేవాడు. సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండ ఎవ్వరూ నివసించని ప్రదేశాల్లో అటువంటి యుద్ధాలు జరిగేవి. అందుకే దేశ నాయకులు, ప్రజా ప్రతినిధులు ధర్మ శాస్త్రాలపై తగిన అవగాహన కలిగినవారై ఉంటేనే సామాన్య ప్రజలు సైతం ధర్మ వైఖరితో మెలగగలరని భగవద్గీత ఉపదేశిస్తుంది.

**యద్ యదాచరతి శ్రేష్ఠస్తత్తదేవేతరో జన: |**
**స యత్ప్రమాణం కురుతే లోకస్తదనువర్తతే ||**

**భగవద్గీత 3.21**

"మహానియుడైన వ్యక్తి ఎట్టి కార్యములను చేయునో వానిని సామాన్యజనులు అనుసరింతురు. తన ఆదర్శప్రాయ కర్మము ద్వారా దేనిని అతడు ప్రమాణముగా నిర్ణయించునో దానినే లోకమంతయు అనుసరించును."

చైనా -- భారత్ – పాకిస్థాన్

శత్రువైనా సరే, శరణు వేడిన వానికి సహాయపడాలన్న భారతీయ సనాతన సంస్కృతి ప్రభావమేమో గాని, పాకిస్థాన్ లోని ఎందరో చిన్నారులకు తలెత్తిన హృద్రోగ సమస్యలకు చికిత్సనందిచ్చాయి మన వైద్యశాలలు. మూడు నెలల పసికందుకు గుండెలో ఏర్పడ్డ ఏడు రంధ్రాలకు ఢిల్లీ ఆసుపత్రిలో చికిత్సనందించారు. పాకిస్థాన్లో తగిన సదుపాయాలు లేక ఇటీవల ఒక తండ్రి తన పాపకు భారత్ లో వైద్యం కోసం అభ్యర్థించగా వెంటనే మన దేశ మంత్రిత్వ శాఖ అనుమతినిచ్చింది. కాని, పాకిస్థాన్ సైన్యం మాత్రం ఇటీవల జమ్మూ కాశ్మీర్లోని నౌషేరా ప్రాంతంలో జరిపిన బాంబుల దాడి నుండి ఆ పక్కనే వున్న ప్రభుత్వ పాఠశాలలోని 100 మంది చిన్నారులు త్రుటిలో ప్రాణాపాయం నుండి బయటపడ్డారు గాని, లేదంటే..!!. శత్రువు కర్కశత్వానికి ఇంతకన్నా నిదర్శనమా!



1971లో పాకిస్థాన్ భారత దేశాల మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణ సమయంలో ఒక పత్రికా విలేకరి భక్తివేదాంత స్వామి ప్రభుపాదుల వారిని యుద్ధంపై తమ అభిప్రాయాన్ని తెలపమని అడిగినప్పుడు, శత్రువే కలహాన్ని ఆరంభించి దురాక్రమణకు పాల్పడుతున్నప్పుడు కచ్చితంగా యుద్ధం చేయవలసి ఉంటుందనే చెప్పారు. శాస్త్రాలు సైతం ఆరు రకాలైన దుర్మార్గులను వెంటనే శిక్షించాలనే ఉపదేశిస్తుంది. వారే 1.విషముపెట్టువాడు 2. ఇంటికి నిప్పుపెట్టువాడు 3. మారణాయుధములతో దాడి చేయువాడు 4. ఇతరుల ధనమును దోచెడివాడు 5. ఇతరుల స్థలము నాక్రమించెడివాడు 6. పరుల భార్యను చెరపట్టెడివాడు. వీరిని శిక్షించినా పాపము కలుగదు.

ధర్మానికి తావులేని యుద్ధాలు జరిగే నేటి యుగంలో యుద్ధ మార్గాన్ని అవలంబిస్తే ఇరు వర్గాలకే కాక ప్రపంచానికీ తీరని హాని జరుగుతుంది. భారత్ చైనాల మధ్య 1962లో జరిగిన యుద్ధంలో 722 మంది సైన్యాన్ని చైనా కోల్పోతే, భారత్ 1383 మంది సైన్యాన్ని కోల్పోవలసి వచ్చింది. కాని నేటి పరిస్థితులు అప్పటికి భిన్నం. ఇంచుమించు ప్రతిదేశం అణ్వస్త్రాలను సిద్ధం చేసుకోవటమో, లేదా అణ్వస్త్ర సంపద కలిగిన దేశాలతో మైత్రిని కలిగుండటమో ఉంది. ప్రస్తుతం సంక్షోభం నెలకొన్న భారత్ చైనాలు కూడా అణ్వస్త్ర శక్తి కలవే. అందుకే ఇతర సామరస్య మార్గాల్లోనే పరిష్కార మార్గాలను అన్వేషించడం ఎంతైనా అవసరం.

కౌటిల్యుని అర్థశాస్త్రం

రాజనీతి, యుద్ధ ధర్మాలను చాణక్యుడు (కౌటిల్యుడు) కూడా తాను రచించిన అర్థశాస్త్రంలో తెలియజేస్తాడు. చంద్రగుప్త మౌర్యుని (క్రీ.శ. 317 – 293) ఆస్థానంలో ప్రధాన మంత్రిగా ఉంటూ, ప్రపంచ దేశాలను జయిస్తూ వస్తున్న అలెగ్జాండర్ సైన్యాన్ని సైతం నిలువరించిన కీర్తి గల ఘనాపాటి చాణక్యుడు. ఆనాటి భారత దేశం వివిధ చిన్న చిన్న రాజ్యాలుగా ఉండేది. వీటిని పాలిస్తున్న రాజుల మధ్య విభేధాలతో యుద్ధాలు జరిగేవి. అప్పుడే చాణక్యుడు సమిష్టిగా ఉండాల్సిన అవసరాన్ని అందరికీ బోధించాడు. చంద్రగుప్తుని నాయకత్వంలో వివిధ రాజ్యాలను ఐక్యమత్యపరచి నేటి సంయుక్త భారతావనికి నాంది పలికిన ప్రప్రధముడు చాణక్యుడు. అయితే అప్పటికే అస్వస్థతతో వెనుదిరిగిన అలెగ్జాండర్ ను ప్రత్యక్షంగా కలవకున్నా, భారతదేశంలోనే ఉంటూ పన్నులను వసూలు చేస్తున్న అలెగ్జాండర్ సైన్యాన్ని తన రాజకీయ దక్షతతో తుది ముట్టించాడు చాణక్యుడు. చంద్రగుప్తుని వారసుడైన బిందుసారునికి కూడా చాణక్యుడు తగు సూచనలను

ఇచ్చేవాడు. బిందుసారుని తర్వాత పరిపాలన చేపట్టిన అశోకుడు కళింగ యుద్ధంలో జరిగిన రక్తపాతానికి చింతించి, శాంతి మార్గాన్ని ఎన్నుకున్నాడు. అశోకుని హయంలోని ధార్మిక పరిపాలన చరిత్రలో ప్రసిద్ధతను సంతరించుకుంది. అలా ఎందరో వీరులకు, విఖ్యాత పండితులకు నెలవైన భారతావని చరిత్రను చదివితే, ధర్మ మూలాలు ఈ సంస్కృతి యందు ఎంత పటిష్టంగా ఉండేవో కనిపించనే కనిపిస్తుంది.

కలియుగ కలహాలు — పరిష్కార మార్గాలపై శ్రీల ప్రభుపాదుల బోధనలు

ఖర్చుచేయాలి? అందుకే, ప్రస్తుత ప్రపంచ పరిస్థితుల దృష్ట్యా శ్రీ కృష్ణుడే ఈ కృష్ణ చైతన్య ఉద్యమంగా ఈ భువిపై అవతరించాడు. కృష్ణ చైతన్యోద్యమంతోనే ప్రపంచంలో శాంతి సౌభాగ్యాలు నెలకొనగలవు. ఇది సహజం.

[ శ్రీమద్భాగవతం 10.1.17 ]

"మీరేమీ చింతించాల్సిన అవసరం లేదు. ఎన్ని యుద్ధాలొచ్చినా ఈ శ్రీమద్భాగవత సందేశం వ్యాప్తం చెందుతూనే ఉంటుంది. మనం ఈ యుద్ధాలను లెక్కచేయం. మన బోధనా కార్యక్రమాలు కొనసాగుతూనే ఉంటాయి."



మానవ జీవితమన్నది కృష్ణ చైతన్య సాధనలో పరిపూర్ణత్వాన్ని సాధించడం కోసమే. ఈ సత్యాన్ని విస్మరించి దేశ నాయకులు కేవలం తమకున్న సైన్య బలంతో గర్వితులైనప్పుడు, ఇక వారి పని యుద్ధాలు చేసి మరింతగా సైన్యబలాన్ని పెంచుకోవడమే. కాని, దేశంలోని ప్రజలకు వారి వారి ప్రవృత్తులను బట్టి తదనుగుణంగా కృష్ణ చైతన్యాన్ని అందించడమే ఒక నిజమైన దేశ నాయకుని ధర్మం. 'చాతుర్వర్ణ్యం మయాసృష్టం గుణ కర్మ విభాగశః' (భ.గీ. 4.13). కొన్నిసార్లు ప్రభుత్వాలు తమ పన్ను ఆదాయంలో చాలా భాగాన్ని సైన్యబలాన్ని పెంపొందించుకోవడం కోసమే ఉపయోగించవలసి వస్తోంది. ప్రజల కష్టార్జితాన్ని ఈ విధంగా ఎందుకు

రాధావల్లభకు వ్రాసిన లేఖ, న్యూ ఢిల్లీ, 21 ఆగష్టు, 1975 ]

"ఈ అణ్వస్త్రాలు భూమిపై సృష్టించే విధ్వంసాలు సంకీర్తనోద్యమం పై ప్రభావం చూపగలవా అని నువ్వడిగావు. లేదు, ఈ సంకీర్తనోద్యమాన్ని ఏవీ ఆపలేవు. ఎందుకంటే, ఈ పవిత్ర భగవన్నామాన్ని ప్రపంచంలోని ప్రతి నగర గ్రామాల్లోని ప్రజలు వినగలరన్నది సాక్షాత్తు భగవంతుడైన శ్రీ చైతన్య మహాప్రభువుల వారి సంకల్పం. కృష్ణుని సంకల్పంలేనిదే రాక్షసులు కూడా ఈ ప్రపంచాన్ని విధ్వంసం చేయలేరు. కృష్ణుడు ఎవరినైనా సంహరింపదలిస్తే వారిని రక్షించడం ఎవ్వరి తరమూకాదు. అదే శ్రీ కృష్ణుడు ఎవరినైనా రక్షింపదలిస్తే, వారిని సంహరించడం

కూడా ఎవ్వరి తరమూకాదు. కాబట్టి మనం చేయవలసిందల్లా ధృఢసంకల్పంతో ఎన్ని అవాంతరాలనైనా ఎదుర్కొని ఈ ఉద్యమాన్ని నడిపించడమే. తగిన సమయం ఆసన్నమయినప్పుడు మాత్రమే, అదీ శ్రీ కృష్ణుని సంకల్పంతోనే ఈ విశ్వంలో ప్రళయం సంభవిస్తుంది. కాని, భగవత్సేవ శాశ్వతమైనది. తమను తాము గాని, లేదా ప్రపంచాన్ని గాని రక్షించుకునేందుకు హరినామ సంకీర్తనమే తగిన మార్గమని మనం ప్రపంచమంతటా బోధించాలి. ఒక్క మాటలో చెప్పాలంటే, ఈ భౌతిక ప్రపంచం ప్రమాదకరమైనది. అందుకే మనం నిత్యం హరే కృష్ణ మంత్రాని జపిస్తూ శ్రీ కృష్ణుని శరణు వేడాలి"

[ముఖన్లాల్ కు వ్రాసిన లేఖ, మాయాపూర్, జూన్ 22, 1973]

"చరిత్రను మీరు గమనిస్తే, మీ ఐరోపా దేశాల్లో జరిగిన రెండు పెద్ద యుద్ధాలు జెర్మన్లు ప్రారంభించినవే. ఎందుకంటే ఆంగ్లేయులంటే వారికి అసూయ. బ్రిటీష్ సామ్రాజ్యమంతటా జెర్మన్లు వ్యాపారాలు చేయలేకపోయారు. అది భారతీయులమైన మాకు తెలుసు. ఆ అసూయ వల్లే ప్రపంచ యుద్ధాలు జరిగాయి. కాబట్టి, ఒకరేదైనా ఎక్కువగా సముపార్జిస్తే, మరొకరికి అసూయ కలుగుతుంది. ఆ అసూయ మరింతగా పెరిగినప్పుడే పోట్లాటలు, యుద్ధాలకు దారితీస్తుంది. అదే, మనం కనీస అవసరాలతో సంతృప్తి చెందగలిగితే, ఎవ్వరూ అసూయ చెందరు"

[ ఆగష్టు 26, 1973 లండన్ నగరంలో చేసిన ఉపన్యాసం ]

కాబట్టి ప్రపంచంలో నేడు వివిధ దేశాల నడుమ నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు సామరస్యంగా పరిష్కరించబడాలనే ఆశిస్తూ, మానవ జీవిత పరమలక్ష్యాన్ని వీలైనంతగా అందరికీ తెలుపుతూ, ఈ కృష్ణ చైతన్యోద్యమ తోడ్పాటుతో వివిధ భక్తియుత సేవలలో పాలుపంచుకుంటూ జీవిత పరిపూర్ణతను సాధిద్దాం. హరే కృష్ణ.

# నమస్తే తెలంగాణ

8. చింతన



# సంపూర్ణావతారం.. కృష్ణావతారం!

# ఐదు రూపాయల భోజనానికి హ్యాట్సాఫ్



కేంద్రం వద్ద భోజనం చేస్తున్న ప్రజలు

# నమస్తే తెలంగాణ

16 నమస్తే తెలంగాణ

## త్వరలో ఉపాధ్యాయుల కామన్ సర్వీసు రూల్స్



## వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి ముగింపు ఉత్సవం

బంజారాహిల్స్: బంజారాహిల్స్ రోడ్ నెం. 12లోని ఎన్‌బీటీ నగర్‌లో కొలువుదీరిన స్వయంభూ శ్రీలక్ష్మీనర్సింహ స్వామి దేవస్థానంలో శ్రీకృష్ణ జన్మాష్టమి ముగింపు వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ దేవతామూర్తుల వేషధారణలో అలరించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి అవార్డులు అందించారు. వేడుకలలో భాగంగా స్వామివారికి విశేష పూజలు అభిషేకం నిర్వహించారు. ఇందులో భాగంగా 108 కలశాలతో మహాభిషేకం జరిగింది. శ్రీకృష్ణ కిడ్స్ కాంటెస్ట్‌లో పాల్గొన్న విజేతలకు జస్టిస్ సి.వి.నాగార్జునరెడ్డి చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు.



కృష్ణాష్టమి ముగింపు వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

# ఈనాడు అమరావతి

## వచ్చేస్తున్నాయ్... అన్న క్యాంటీన్లు..!

విజయవాడ, గుంటూరులో ఏర్పాటుకు సన్నాహాలు ■ పేదలకు రూ.5కే రుచికరమైన భోజనం ■ అక్షయపాత్రకు నిర్వహణ బాధ్యతలు? ■ ప్రతిపాదనలు కోరిన పురపాలకశాఖ

## 'అక్షయపాత్ర' అమోఘం

సాక్షి Thu, 17 August 2017 epaper.sakshi.com//c/21401420

# సర్వం... కృష్ణనామం

హరేకృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో వైభవంగా శ్రీకృష్ణాష్టమి



20 సాక్షి

ఆహ్లాద తరంగాల

# ఆనందోత్సవం



శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు










# వ్యాసపూజ వేడుకలు హైదరాబాదు







# సందేహాలు... ...సమాధానాలు



- H.G. శ్రీ సత్యగౌర చంద్ర దాస, అధ్యక్షులు, హరే కృష్ణ మూవ్‌మెంట్ , హైదరాబాదు

## 1. నేను చాల పాపాలు చేశాను. హరే కృష్ణ జపం వల్ల ఈ పాపాలన్నీ తొలగిపోతాయా? లేదా నేను చేసిన పాపాలకి బాధపడాల్సిందేనా?

- శ్యామసుందర్, దిల్ సుఖ్ నగర్.

జ) మన దుఃఖాలకు కారణం, మనం చేసిన పాపాలు మాత్రమే. పాపం అంటే భగవంతుని నియమాలను ఉల్లంగించడం అని. పాపం యొక్క ప్రతిఫలాన్ని మనం ఇప్పుడైనా లేదా భవిష్యత్తులో లేదా తదుపరి జీవితంలోనైన భాధపదాల్సిందే. ఎవరైనా పాపం చేస్తే, అది ఒక విత్తనంలా పెరిగి పెద్దదై, చివరకు ఫలాన్ని ఇస్తుంది. ఉదాహరణకు మనం మామిడి విత్తనం వేస్తే తియ్యని ఫలానిచ్చే మామిడి వృక్షం వస్తుంది. చేదు విత్తు వేస్తే చేదు ఫలాన్ని ఇచ్చే వృక్షం వస్తుంది. మనం పాపం చేస్తే దుఃఖాన్ని(చేదు పలం), మంచి పని చేస్తే సుఖాన్ని (మంచి పలం) అనుభవించాల్సి ఉంటుంది. మరి ఫలం ఎప్పుడు వస్తుంది? అది తక్షణమే కావచ్చు లేదా చాల జన్మల తర్వాతనైన కావచ్చు. ఉదాహరణకు, మనం ఎవరి చెంపపైనైన కొడితే, దాని ప్రతిఫలం తక్షణమే రావచ్చు. కాని మనం ఎవరినైనా చంపితే, దాని ప్రతిఫలం తదుపరి జీవితంలో వస్తుంది. అవును పునర్జన్మ అంటూ ఉంది.

ఫక్వ స్థితిలోకి వచ్చిన కర్మలవల్ల ప్రస్తుతం మనం బాధపడుతున్నాం. కాని కొన్ని కర్మలు ఇంకా విత్తనం మరియు పెరుగుదల స్థితిలో ఉన్నాయి. ఈ అన్ని పాపాలు కృష్ణునికి శరణాగతి పొందడం ద్వారా కాల్చబడుతాయి. శ్రీ కృష్ణులవారు భగవద్గీతలో ఇలా చెబుతారు.

**సర్వధర్మాన్ పరిత్యజ మామేకం శరణం వ్రజ |**
**అహం త్వాం సర్వపాపేభ్యో మోక్ష్యయిష్యామి మా శుచ: ||**

సర్వవిధములైన ధర్మములను త్యజించి కేవలము నన్నే శరణు పొందుము. నిన్ను సర్వపపఫలముల నుండి నేను ముక్తిని గావింతును. భయము నొందకుము. భ.గీ 18.66

ఎవరైతే తనను శరణు పొందుతారో, వాళ్ళ పాపాలను తొలగిస్తానని వాగ్దానం చేస్తున్నారు. మనం శరణాగతిని ఈ విధంగా మొదలు పెట్టాలి. "ఓ భగవంతుడా నేను మిమ్మల్ని మరిచి చాల పాపాలను చేశాను. నా పాపాత్మక కార్యకలాపాల పరిణామాలను ఇప్పుడు గ్రహించాను. అజ్ఞానంతో నేను స్వాతంత్ర్య జీవితాన్ని గడిపాను. కాని ఇప్పుడు మీకు శరణాగతి పొందాలని అనుకుంటున్నాను. దయచేసి ఈ అల్పుడైన సేవకున్ని అంగీకరించి, ఈ భవసాగరం నుండి రక్షించండి. ఇలా ప్రార్థించిన తర్వాత, క్రింద తెల్పిన నియమాలను పాటించాలి.

a) మన గురువు గారైన ఏ.సి భక్తి వేదాంత స్వామి వారి సూచనల మేరకు ప్రతిరోజూ 16 మాలలు హరేకృష్ణ మహామంత్రాన్ని జపించాలి. ఒక మాల అంటే 108 హరే కృష్ణ మంత్రాలు. మొదట ఒక మాలతో మొదలు పెట్టి క్రమేపి 16 మాలలకు పెంచాలి.

b) మరెన్నడూ పాపాలు చేయనని భగవంతునికి వాగ్దానం చేయాలి. ఒకవైపు పాపాలు చేస్తూ, మరోవైపు హరేకృష్ణ మంత్ర జపం ద్వారా వాటిని తొలగించాలనుకోవడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. మనం హృదయపూర్వకంగా పశ్చాత్తాపపడి, పాపపు అలవాట్లను విడిచిపెట్టాలి. అప్పుడే భగవంతుడు ఆనందించి, మన పాపాలను తొలగిస్తాడు.

క్లుప్తంగా చెప్పాలంటే మన పాపాలన్నీ, నిరపరాధం(offenseless)గా భగవంతుని నామస్మరణ చేయడం వలన పోతాయి. భగవంతుని నామం శక్తివంతమైనది మరియు దాన్ని నిజాయితీగా జపించడంవలన పాపాలనుండి బయటపడతాము. దయచేసి జపించండి. భయపడవద్దు.

## 2. విష్ణు సహస్ర నామాలు జపించడం వలన ప్రయోజనాలు ఏమిటి?

జ) భగవంతుని నామాలకి, భగవంతునికి బేధం లేదు. మనం మహావిష్ణు యొక్క నామాన్ని జపించడం ద్వారా, వారిని ప్రత్యక్షంగా తాకవచ్చును మరియు వారి సాంగత్యాన్ని పొందవచ్చును. ఈ సాంగత్యం మనల్ని పరిశుద్ధుల్ని చేసి, మన సహజ వ్యక్తిత్వమైన "ఆత్మ స్వరూపులం,భగవంతుని నిత్య దాసులం" అనే అంశాన్ని గ్రహించేలా చేస్తుంది.
భగవంతుని నామాలు జపించడం వలన ప్రయోజనాలు:

a) కొన్ని లక్షల జన్మలుగా వస్తున్న ప్రతికూల భావనలు మనసు నుండి వైదొలుగుతాయి. హృదయములో ఉన్న ఈ మలినమంతా తొలిగిపోయి మనము ఆందోళన మరియు ఒత్తిళ్ళ నుండి ఉపశమనం పొందుతాము.

b) మనం భగవంతుని నిత్య దాసులం అనే జ్ఞానాన్ని పెంపొందించుకోగలుగుతాము.

c) మన జీవితములో ఆశీర్వాదాలు విస్తరిస్తాయి.

d) మన ఆధ్యాత్మిక ఆనందం దిన దిన వృద్ధి చెంది, హృదయానికి సంతృప్తిని కలుగజేస్తుంది. ఈ రకమైన ఆనందం కోసమే మనం జన్మ జన్మలుగా ఎదురుచూస్తున్నాము.

ఎటువంటి భౌతిక ప్రయోజనాలను అంగీకరించకుండా మనం జపంను కొనసాగించాలి. భగవంతునికి ఆ నిర్ణయాన్ని విడిచిపెడదాం. మనం కేవలం భగవంతుని నామాన్ని స్మరించి, జీవితాన్ని ఆనందిద్దాం. మన మంచిని భగవంతుడు నిర్ణయిస్తాడు.

శాస్త్రంలో చెప్పబడినట్లు, ఒక 'రామ' నామం వేయి 'విష్ణు' నామాలతో సమానం, అలాగే మూడు 'రామ' నామాలు ఒక 'కృష్ణ' నామంతో సమానం. భగవంతుని నామాలు అపరిమితం మరియు అవన్నీ ఉపశమనాన్ని కలుగజేస్తాయి. కాని 'రామ' మరియు 'కృష్ణ' అనే వాటిపై ప్రాధాన్యత ఇవ్వబడింది. మేము

**హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే |**
**హరే రామ హరే రామ రామ రామ హరే హరే ||**

మంత్రం జపించమని సూచిస్తాం.

దయచేసి ప్రతిరోజు 16 మాలలు చేయండి. 1 మాల అంటే 108 సార్లు పైన చెప్పబడిన మంత్రాన్ని జపించడం. భగవంతుని సాంగత్యంతో అనునిత్యం ఆనందాన్ని పొందుతాము. క్రమ క్రమముగా ఈ నామ స్మరణను స్వీకరించాలి. ఒక మాలతో మొదలు పెట్టి, క్రమంగా 16 మాలలకు పెంచాలి. కలికాలంలో ఉన్న కల్మషాలన్ని ఈ నామ జపం ద్వారా వైదొలుగుతాయి. ఎవరైతే ఈ నామస్మరణంతో రమిస్తారో వాళ్ళు చాలా అదృష్టవంతులు. ప్రయాణాన్ని మొదలుపెట్టండి, భగవంతుడు ఆశీర్వదిస్తాడు.

**పాఠకులు తమ సందేహాలను ఉత్తరం, ఈ-మెయిల్ లేదా వాట్సప్ ద్వారా మాకు తెలియజేస్తే రానున్న సంచికలలో వాటికి సమాధానం తెలుపగలము**

9133107700 harekrishnavani@gmail.com

# అనంత పద్మనాభ స్వామి దేవాలయం [త్రివేండ్రం]


**ధామం అంటే భగవంతుని నివాసం లేదా సామ్రాజ్యం. శ్రీకృష్ణ భగవానుని సాన్నిధ్యాన్ని భక్తుడు పొందగలిగే చోటు ధామం. పరిపూర్ణుడైన భగవానుడు ధామం కంటే భిన్నమైన వాడు కాదు.**



శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయం భారతదేశంలోనే అతి ముఖ్యమైన దేవాలయాలలో ఒకటి. ఇది 108 వైష్ణవ దేవాలయాలలో(దివ్యస్థానాలలో) ఒకటిగా, ఏడు మోక్ష స్థానాలలో ఒకటిగా మరియు ఆరు నారాయణ స్థలలలో ఒకటిగా పరిగణింపపబడుతుంది. ఈ దేవాలయాన్ని బలరాముడు, నిత్యానంద మహాప్రభువు మరియు శ్రీచైతన్య మహాప్రభువు సందర్శించారు. ఇందులోని మూల విరాట్టు శ్రీ పద్మనాభస్వామి, అనంతశయన భంగిమలో(యోగనిద్రలో) ఉన్న విష్ణు రూపము. ఇది చాల ప్రాచీనమైన దేవాలయం. ఈ నగరానికి తిరువనంతపురం అనే పేరు ఈ దేవాలయంలో ప్రతిష్టింపబడ్డ ప్రధాన దైవం నుండి వచ్చింది. ఈ నగరాన్ని శ్యనందూరపురం అని కూడా అంటారు.

**ఆలయ గర్భగుడి లోపల విష్ణుమూర్తి అనంతశేషుని మీద శయనించి(పడుకొని) ఉంటారు. ఆయన తన ఎడమ చేతిలో ఉన్న పద్మం నుండి ఓవాసనను ఆస్వాదిస్తూ ఉంటారు. అలాగే కుడి చేత్తో శివుడిని ఆశీర్వదిస్తూ మనకు దర్శనమిస్తారు. మనం మూడు ద్వారలనుంచి దర్శనం చేసుకోవలసి ఉంటుంది. మొదటి ద్వారం గుండా విష్ణుమూర్తి ముఖం, తర్వాత నాభిని, ఆ తర్వాత ఆయన పాదపద్మములు దర్శించుకుంటాం. మొదటి ద్వారం వద్ద పరమశివుడు ఆరాదింపబడతాడు; రెండవ ద్వారం వద్ద విష్ణువు బ్రహ్మచే ఆరాదింపబడతాడు. మూడవ ద్వారం వద్ద భక్తులు భవసాగరాన్ని దాటడానికి ఆశ్రయించే విష్ణుమూర్తి పాద పద్మాలు ఆరాధింపబడుతాయి. విష్ణు మూర్తికి ఇరువైపులా ఇరువురు భార్యలైన శ్రీదేవి, భూదేవి నిలబడి ఉంటారు. బ్రహ్మ దేవుడు విష్ణుమూర్తి నాభి నుండి ఉద్భవించిన పద్మంలో కనిపిస్తూ ఉంటారు.**

భృగు మహర్షి, మార్కండేయ మహర్షి మరియు దేవలోక వాసులైన నారదుడు, మొదలగు వారు కూడా ఉంటారు. బలరాముడు తన తీర్థయాత్రలో భాగంగా శ్యనందూరపురాన్ని సందర్శించినట్టు శ్రీమద్భాగవతంలోని 10 వ స్కంధం, 79 వ అధ్యాయంలో పేర్కొనబడి ఉంది. అలాగే బ్రహ్మాండ పురాణంలోని అనంతపుర మహాత్మ్యం అని ఒక పూర్తి అధ్యాయం ఈ దేవాలయం గురుంచే ఉంటుంది.



శ్రీ చైతన్య మహాప్రభువులవారు దక్షిణ భారత యాత్రలో భాగంగా శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయాన్ని సందర్శించినట్టు చైతన్యచారితామృత మధ్యలీల 9.241-242 లో పేర్కొనబడింది. మహాప్రభువులవారు అనంత పద్మనాభ స్వామిని దర్శించుకొనే ముందు రెండు మూడు రోజులపాటు అక్కడే ఉండి హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే హరే రామ హరే రామ రామ రామ హరే హరే అనే హరే కృష్ణ మహామంత్రాన్ని జపిస్తూ, కీర్తిస్తూ, ఆ కీర్తనకు తగినట్లుగా నాట్యం చేస్తూ గడిపారు. ఇక్కడే శ్రీమహావిష్ణువు, దివాకర ముని, బిల్వమంగళ ఠాకుర్ మొదలైన మునులకు దర్శనాన్ని ప్రసాదించారు.

బ్రహ్మాండ పురాణంలో ఈ దేవాలయ చరిత్ర గురుంచి వ్రాసి ఉంది. కర్ణాటకలో దివాకర అనే ఒక ముని ఉండేవాడు. అతడు ప్రతి దినం ఆ దేవాదిదేవుడిని పూజించేవాడు. ఒకరోజు దేవుడు ఒక అందమైన బాలుడు రూపంలో ఈ ముని ఉండే ప్రదేశానికి వచ్చి, ఆ ముని మనసుని దోచేస్తాడు. ప్రతి రోజు ఆ బాలుడు ఆ ముని దగ్గరకు వస్తూ ఉండేవాడు. అదేవిధంగా ప్రతిరోజూ ఆ మునికి ఆ బాలుడు మీద ప్రేమ పెరుగుతూ ఉంది. ఒక రోజు ఆ బాలుడు ఈ విధముగా పలుకుతాడు. "నాకు అమ్మా, నాన్న లేరు. ఉండటానికి ఇల్లు కూడా లేదు. నేను ఒంటరిగా అటూ ఇటూ తిరుగుతూ బ్రతుకుతున్నాను". అప్పుడు ఆ ముని "నేను నిన్ను చేరదీస్తాను, నాతో ఉండు" అంటాడు. ఆ బాలుడు "నేను ఏం చేసినా సరే నన్ను కోప్పడను, తిట్టను అని ప్రమాణం చేస్తేనే నేను నీతో ఉంటాను. నన్ను కోప్పడితే నేను నిన్ను వదిలి వెళ్ళిపోతాను"అని అంటాడు. అప్పుడు ఆ ముని అతనిని ఎప్పుడూ కోప్పడనని ప్రమాణం చేస్తాడు.

ఆ బాలుడు చాలా అల్లరి చేసేవాడు. కానీ అతని మీద ఉన్న ప్రేమ కారణంగా ఆ ముని ఆ అల్లరిని ఆస్వాదించేవాడు. కాని రోజు రోజుకి ఆ అల్లరి శృతి మించుతూ ఆ మునిని పరీక్షకు గురిచేస్తుండేది. అలా ఒక రోజు ఆ ముని తన పవిత్రమైన సాలిగ్రామ శిలను పూజిస్తుండగా ఆ బాలుడు దానిని తీసుకువెళ్ళి నాలుకతో నాకుతాడు. వెంటనే ఆ ముని ఆ బాలుడుని కోప్పడుతాడు. ముని తన వాగ్దానాన్ని నిలబెట్టుకోని కారణంగా ఆ బాలుడు అతనిని వదిలి వెళ్ళిపోతాడు. ఆ బాలుడు పరిగెత్తుతూ వెళ్ళిపోతాడు. అతని వెనకాలే ఆ మునికూడా పరిగెత్తుతాడు. అలా ఆ బాలుడు పరిగెత్తుతూ వెళ్తున్నప్పుడు అతని నడుముకు, కాళ్ళకు ఉన్న గజ్జెలు మ్రోగుతూ ఆ మునిని సమ్మోహన పరుస్తున్నాయి. అతనికి ఆ బాలుడు లేకపోతే బ్రతకలేనేమో అని అనిపిస్తుంది. అంతలో ఆ బాలుడు "మళ్ళీ నన్ను చూడాలనుకొంటే 'అనంత' అనే అడవిలో నా గురుంచి వెతకండి" అని అదృశ్యమైపోతాడు.


దివాకర్ ఆ బాలుడి గురుంచి అన్నిచోట్లా వెతుకుతూ ఉంటాడు. అతను తన మిగిలిన జీవితమంతా ఈ 'అనంత' అనే అడవి కోసం వెతుకుతూ ఉండేవాడు. అతను అటువంటి పేరుగల ప్రదేశం గురుంచి ఎన్నడూ వినలేదు. అతను నడుస్తూ వెళ్తూ, అందరినీ ఆ ప్రదేశం గురుంచి అడుగుతూ అలా అలా కేరళలోని దక్షిణ ప్రాంతమైన నేటి తిరువనంతపురానికి చేరుకుంటాడు. అతడు అక్కడ ఒక పల్లెటూరికి వెళ్ళినపుడు అక్కడ ఒక మహిళ తన కొడుకును "నువ్వు చాల అల్లరి చేస్తున్నావు. మళ్ళీ ఇలా చేసావంటే గనక నేను నిన్ను అనంత అడవిలో పడేస్తా" అని కోప్పడడం అతను విన్నాడు. ఆ మాటలు వినడంతో అతనికి ప్రాణం లేచొచ్చినంత పనయ్యింది. ఆవిడ దగ్గరకు వచ్చి "అమ్మా మీకు పుణ్యం ఉంటుంది. నా ఆశీస్సులు మొత్తం మీకు ఇస్తాను. దయచేసి నాకు 'అనంత' అడవి ఎక్కడ ఉంటుందో అని చెప్పండి". అని

అడుగుతాడు. ఆవిడ అతనికి ఎలా వెళ్ళాలో దారి చూపిస్తుంది.
ఆ అడవి చాలా చీకటిగా ఉంది. దివాకర్ దగ్గర ఒక కాగడ మాత్రమే ఉంది. దాని సహాయంతోనే ఆ బాలుడిని వెతకడానికి అడవిలోకి వెళ్ళాడు. అకస్మాత్తుగా అతనికి నడుము, కాళ్ళ గజ్జెల చప్పుడు వినిపిస్తుంది. అతడు పరమానందభరితుడై ఆ చప్పుడు ఎటువైపు నుండి వచ్చిందో అటువైపు వెతుకుతూ వెళ్తాడు. ఒక్కసారిగా ఒక ఇప్ప వృక్షం భారీ శబ్దంతో నేల మీద పడుతుంది. దాని నుండి వెలువడే ప్రకాశవంతమైన తేజస్సు ఆ మునిని కమ్మేస్తుంది. ఆ తేజస్సు తగ్గగానే, ఆ వృక్షం నుండి ఉద్భవించిన అనంత పద్మనాభస్వామి వారిని కళ్లారా చూస్తాడు.
ఆ భారీ విగ్రహం యొక్క తల ఒక ఊరిలో, పాదాలు ఇంకొక ఊరిలో, నడుము అనంత అడవిలో వుంటుంది. ఆలయ చరిత్ర ప్రకారం ఆ విగ్రహం 18 కి.మీ.ల పొడువు ఉంది. దివాకర్ ఒక పచ్చి మామిడి కాయను తీసుకొని దాన్ని ఒక కొబ్బరి చిప్పలో పెట్టి ఎంతో ప్రేమ, భక్తితో నైవేద్యంగా పెడతాడు. దివాకర్ స్వామిని తాను పూజించుకోగలిగే, సేవచేసుకోగలిగే పరిమాణంలోకి మారమని ప్రార్థిస్తాడు. పద్మనాభస్వామి అతని ప్రార్థనలకు ప్రసన్నుడై వెంటనే తన పరిమాణాన్ని తగ్గించుకుంటారు. దివాకర్ దగ్గర ఉన్న కర్రతో పోల్చితే, స్వామి వారు మూడింతలు పొడువు తగ్గారని చరిత్ర చెబుతుంది. ఈ రోజు వరకు కూడా ఏ నైవేద్యమైన సరే కొబ్బరి చిప్పలోనే సమర్పిస్తారు.

**స్వామివారు మరియు వారి దేవాలయం:**

1729 వ సంవత్సరంలో, ఒక దుర్భేధ్యమైన అగ్ని ప్రమాదం వలన, ఇల్లుప్ప చెక్కతో చేయబడిన స్వామి వారి అసలైన విగ్రహం మార్చివేయబడింది. స్వామి వారు ప్రధాన అర్చకులకు కలలో వచ్చి క్రొత్త విగ్రహాన్ని ఎలా తయారు చేయాలో ఆదేశించారు. ఆ ఆదేశం మేరకు 12,008 సాలిగ్రామాలతో క్రొత్త విగ్రహాన్ని మలచారు. ఈ సాలిగ్రామాలన్నిటినీ, నేపాల్ దేశంలో ఉన్న గంధకి నది నుండి ఆనందోత్సవాలతో ఏనుగు సహాయంతో తెచ్చారు. "కటు శర్కర యోగం" అనే ఆయుర్వేద మిశ్రమాన్ని లేపనంగా వినియోగించారు. అతి భారీ విగ్రహమైన స్వామి వారిని మూడు ద్వారాల ద్వారా దర్శించుకోవలసి ఉంటుంది. తలని దక్షిణ దిక్కు నుండి, శరీరాన్ని మధ్య ద్వారం, కాలు మరియు పాదాలను చివరి ద్వారం గుండా దర్శించుకోవాలి. 18 అడుగుల అనంత పద్మనాభ స్వామి వారు బంగారం, విలువైన రాళ్ళు మరియు వెండితో పూర్తిగా కప్పబడి ఉంటారు. ఈ విగ్రహం కటుశర్కర యోగంతో మలచడం వలన, అభిషేకం నిషేధం. శతాబ్దాల కాలంగా కర్పూరం నుండి వెలువడే దట్టమైన పొగలవల్ల, దీపాలవల్ల, అగరబత్తిలవల్ల ఈ విగ్రహం నల్లగా మారింది. ఈ దేవాలయంలో ఏడు అంతస్తుల రాజ గోపురాన్ని చూడవచ్చు. ప్రతి సంవత్సరం మకర సంవత్సరం రోజున లక్ష దీపాలతో దేవాలయాన్ని అలంకరించి పెద్ద ఎత్తున ఉత్సవాలను నిర్వహిస్తారు.





## ఆలయంలోని ఇతర ఆకర్షణలు:

1) ఆంజనేయ స్వామి ఆలయం : వెన్న పూసిన పెద్ద ఆంజనేయ స్వామి విగ్రహం ఇక్కడ దర్శించవచ్చు. దీని విశిష్టత ఏమిటంటే, వేసవి కాలంలోనైన లేదా అగ్ని సమక్షంలోనైన ఈ వెన్న కరగదు. అలానే చీమలు కాని, కీటకాలు కాని ఈ వెన్న దగ్గరకు దరిచేరవు. 7 వ శతాబ్దంలో జరిగిన అతిపెద్ద అగ్ని ప్రమాదానికి సైతం, ఈ వెన్న ప్రభావితం చెందలేదు. ఆంజనేయ స్వామి ద్వారా పాలకుల పాదాలు ప్రతినిత్యం పెరుగుతూ ఉంటాయని ప్రజల విశ్వాసం.

2) కులశేకర ఆల్వార్ ల మండపం : ఈ మండపం దగ్గరనే, కులశేకర ఆళ్వారులు ముకుంద మాల స్తోత్రాన్ని రచించారు
.

3) శ్రీకృష్ణదేవాలయం 4) శ్రీనరసింహా దేవాలయం 5) మురళ్ పెయింటింగ్స్.

## ఆలయపు ఇతర విశేషాలు.

జనవరి 10, 1563 వ సంవత్సరంలో స్వామివారి గర్భాలయం నుండి పాలు కారాయి. ఇలా ఈ సంవత్సరంలో 3 సార్లు జరిగింది. ఇది స్వామి వారు పాల సముద్రంపై పవళించడానికి సంకేతం. 1628 లో కూడా అది పునరావృత్తమైంది. కానీ ఈ సారి ఉత్తర దిక్కులో ఉన్న శ్రీరాముని గర్భగుడి నుండి ఈ ప్రవాహాన్ని అరికట్టడానికి ఆ పగుళ్లను సీల్ చేశారు. అదృష్టవంతులు ఈ పగుళ్ళను నిశితంగా పరిశీలిస్తే గమనించగలుగుతారు.
గర్భాలయం వెనుక ఒక ప్రత్యేక ప్రదేశం వద్ద మృదువైన సముద్ర



తరంగాల చప్పుళ్ళను వినవచ్చు.
1818 వ సంవత్సరములో పవళింపు భంగిమలో ఉన్న స్వామి వారు కదలడం, వాటి ప్రకంపనలను విని అక్కడి పూజారులు పరవశించారు.
1865 వ సంవత్సరములో ఒక రోజు రాత్రి భారీగా సింహపు గర్జనలను విన్నారు. ఇప్పటికీ దేవాలయం మూసివేసిన తర్వాత ఈ శబ్దాలు వెలువడుతుంటాయని సెక్యూరిటి గార్డులు చెబుతారు. ఇది ఆ దేవాలయంలో ఉన్న నరసింహ స్వామి వారి లీల!

**శ్రీ ఆదికేశవ దేవాలయం-తిరువట్టర్.**

ఈ దేవాలయం కేరళ – తమిళనాడు బోర్డర్లో , త్రివేండ్రంకు 54 km ల దూరంన ఉంది. ఈ ఆదికేశవ స్వామి వారు 22 అడుగుల భారీ ఎత్తుతో, భుజంగ శయన భంగిమలో (వ్యతిరేక దిశలో నిద్రిస్తుంటారు. తల దక్షిణ దిక్కున, పాదాలు ఉత్తర దిక్కున) ఉంటారు. సంపూర్ణ దర్శనార్థం 3 ద్వారాల గుండా వీక్షించవలసి ఉంటుంది. పరశురాముడు ఇక్కడ తపస్సు చేసి స్వామి వారిని కొలిచారని చెబుతారు. వశిష్టుల వారుకూడా చాలా సంవత్సరాలు ఇక్కడ గడిపినట్లు చెబుతారు.
శ్రీ ఆదికేశవ స్వామివారు పడమర దిక్కుగా త్రివేండ్రంలో ఉన్న శ్రీ అనంత పద్మనాభ స్వామివారిని వీక్షిస్తుంటారు. ఈ స్వామి వారిని, పద్మనాభస్వామి వారి అన్నయ్యగా భావిస్తారు. 1510 వ సంవత్సరంలో,శ్రీ చైతన్య మహాప్రభువుల వారు దక్షిణ భారతదేశ తీర్థయాత్రల్లో భాగంగా, ఈ దేవాలయాన్ని సందర్శించి, బ్రహ్మసంహితలో ఉన్న 5 వ అధ్యాయాన్ని కనుగొన్నారు. నిజానికి ఈ బ్రహ్మసంహితలో 100 అధ్యాయాలు ఉన్నాయి. ఈ శాస్త్రం చాల పురాతనమైనది కావడం వలన, చాలావరకు కాలగర్భంలో కలిసిపోయింది. శ్రీ చైతన్య మహాప్రభువుల వారు, దీని విశిష్టతను మరియు ప్రాముఖ్యతను తెలుసుకొని, ఈ గ్రంథాన్ని ఇక్కడ కనుగొన్నారు. దీన్ని చదివిన వెంటనే చైతన్య మహాప్రభువుల వారు పారవశ్యంలో మునిగిపోయారు. తర్వాత ప్రపంచపు నలుమూలల దీన్ని పంచిపెట్టారు.






**శ్రీకృష్ణ జన్మాష్టమి మరియు
వ్యాసపూజ వేడుకలు.
తిరుపతి**







# ఇంటింటా
# హరే కృష్ణ వాణి



**హరే కృష్ణ వాణి ఆధ్యాత్మిక మాస పత్రిక ద్వారా వైదిక విజ్ఞానాన్ని నిరంతరాయంగా కొనసాగించేందుకు 'హరే కృష్ణ వాణి శాశ్వత నిధి' కి విరాళాలు అందజేసి ప్రోత్సహించాల్సిందిగా కోరుతున్నాం.**

మహారాజ పోషకులు..... రూ. 1,00,000/-, అంతకన్నా ఎక్కువ విరాళం ఇచ్చేవారు.
రాజ పోషకులు.............. రూ. 50,000/-, అంతకన్నా ఎక్కువ విరాళం ఇచ్చేవారు.
పోషకులు........................ రూ. 25,000/-, అంతకన్నా ఎక్కువ విరాళం ఇచ్చేవారు.

* విద్యాసంస్థలకు, గ్రంథాలయాలకు గాని అందజేయాలన్న వారు అందుకు తగిన సంవత్సర చందా విరాళాన్ని చెల్లిస్తే, మీ పేరుపై ఈ మాసపత్రికను వారికి ప్రతి మాసం పంపగలము
* మీ స్నేహితులు, ఆత్మీయులు, బంధువులకు సైతం బహుమతిగా ఈ మాస పత్రికను అందించి వారి ఆధ్యాత్మిక పురోగతికి పాత్రులు కాగలరు
* మాసపత్రిక వార్షిక చందా కేవలం రూ. 300/- మాత్రమే. 'పేటిఎం' ద్వారా కూడ చెల్లించి మీ చిరునామాను 'వాట్సాప్' ద్వారా పంపగలరు.

| | పూర్తి పేజీ | అర పేజీ | పావు పేజీ |
|---|---|---|---|
| లోపలి పేజీలు | రూ. 30,000 | రూ. 15,000 | రూ. 7,000 |
| 2,3 కవరు పేజీలు | రూ. 40,000 | – | – |

* పై విరాళములు, ప్రకటనల చెల్లింపులను 'హరే కృష్ణ మూవ్‌మెంట్ హైదరాబాదు వాణి' పేరున ఎం.ఓ /డి.డి./ చెక్ రూపంలో మా చిరునామాకు పంపగలరు.
* విరాళాలను ఆన్‌లైన్ ద్వారా కూడా పంపవచ్చు. అకౌంట్ వివరాలు: 'హరే కృష్ణ మూవ్‌మెంట్ హైదరాబాదు వాణి', అకౌంట్ నెం. 8711895663, కోటక్ మహీంద్రా బ్యాంక్ ( IFSC: KKBK0000553 )

**పూర్తి వివరాలకు - ఫోన్: 9849588913, ఈ-మెయిల్: harekrishnavani@gmail.com**




# మర్కట వైరాగ్యం

మర్కటాలు (కోతులు) కూడా పైకి ఓ వైరాగిలా, వస్త్రం ధరించని డిగంబర సన్న్యాసిలా కనిపించొచ్చు. కాని తోటి ఆడ కోతులతో ఇంద్రియ భోగాలను అనుభవించడంలో ఎప్పుడూ నిమగ్నమై మరీ ఉంటాయి. అటువంటి వైరాగ్యాన్నే శ్రీల ప్రభుపాదుల వారు మర్కట వైరాగ్యమని పేర్కొంటారు. ఈ లౌకిక భోగ విలాసాలపై విరక్తి కలిగి, తన ఆధ్యాత్మిక పురోగతికి అవి అడ్డు గోడలని తెలుసుకున్నప్పుడే, జీవునికి నిజమైన వైరాగ్యం సిద్ధిస్తుంది. తాత్కాలికమైన ఫల్గు వైరాగ్యాన్ని కాక, జీవితకాలం పాటు ఆచరించదగ్గ వైరాగ్యాన్ని పెంపొందించుకున్నప్పుడే, అది జీవి పురోగమనానికి దోహదపడుతుంది.

స్మాశానానికి ఎప్పుడైనా వెళ్ళినప్పుడు అక్కడ ఓ విధమైన వైరాగ్య భావనాలు ఏర్పడతాయి. దీన్నే తాత్కాలిక వైరాగ్యం, లేదా మర్కట వైరాగ్యం అనవచ్చు. "చివరకు ప్రతి ఒక్కరి ప్రయాణం స్మశానానికే కదా! మరి నేనెందుకు రాత్రింపవళ్ళు ఇంతలా కష్టపడుతున్నాను?" అనే వైరాగ్య భావనాలు ఆ క్షణంలో మనస్సును చుట్టుముడతాయి. ఆ కార్యక్రమం కాస్త ముగించుకొని ఇంటికి తిరిగి రాగానే మళ్ళీ మన వివిధ భోగ విలాస కార్యకలాపాల్లో నిమగ్నులైపోతాము. అందుకే ఇటువంటి వైరాగ్యానికి స్మశాన వైరాగ్యమని కూడా పేరు.

ఇటువంటి మర్కట వైరాగ్యాన్ని గూర్చి శ్రీ చైతన్య మహాప్రభువులు హెచ్చరించారు. కౌపీనాన్ని ధరించి, చేతిలో జపమాలలను తిప్పుతూ తాను కూడా వైష్ణవుడనని బాహ్యంగా ప్రదర్శిస్తూనే, హృదయంలో మాత్రం స్త్రీ లేదా ధనాన్ని గురించే ఆలోచిస్తుంటారు. ఇటువంటి ధోరణితో తమను తాము మోసం చేసుకోవడం తప్ప దానివల్ల వాస్తవంగా ఎటువంటి ప్రయోజనం సిద్ధించదు. ఇతరులను తప్పుదారి పట్టించే అటువంటి ధోరణితో శిక్షార్హుడు సైతం కాగలడు.

దేశ, కాల, పరిస్థితులను బట్టి ప్రామాణిక గురువులైన వారు ఆచరించదగ్గ నియమ నిబంధనలతో ఏర్పరచిన సాధన పద్ధతినే లోకానికి అందజేస్తారు. శ్రద్ధతో, హృదయం నందు స్వచ్ఛతతో ఆ సాధనా మార్గాన్ని ఆచరించేందుకు ప్రయత్నించిన వారు సైతం ఎంతో ఆధ్యాత్మిక పురోగతిని పొంది, క్రమంగా నిజమైన వైరాగ్యాన్నే పొందగలరు. ఇతరుల ప్రశంసలకు ప్రలోభపడి, మర్కట వైరాగ్యాన్ని పెంపొందించుకోవడం ఏ మాత్రం శ్రేయస్కరం కాదు. హరే కృష్ణ.



రిచికస్య మునే పుత్రో నామ్నా బ్రహ్మా మహాతపః
ప్రహ్లాదేన సమంజాతో హరిదాసాఖ్యోపిసన్
మురారి గుప్త చరణైశ్చైతన్య చరితామృతే
ఉక్తో మునిసుతః ప్రతస్తులసి పత్రమహరన్
అధౌతం అభిషప్తస్తం పిత్ర యవనతంగతః
సయేవ హరిదాస సంజతః పరమ భక్తిమాన్

**"రిచిక ముని పుత్రుడైన బ్రహ్మా మహాతపుడు మరియు ప్రహ్లాదుని సంయుక్త అంశావతారమే హరి దాస ఠాకూర. శ్రీ మురారి గుప్త విరచిత చైతన్య చరితామృత లీలలలో ఈ విషయం తెలుపబడింది. రిచిక ముని పుత్రుడైన బ్రహ్మాతపుడు ఒకసారి తులసీదళాన్ని, తెంచి నీటితో శుభ్రపరచకుండా శ్రీ కృష్ణునికి అర్పించటంపై ఆగ్రహించిన తన తండ్రి, తదుపరి జన్మలో మ్లేచ్ఛునివై జన్మిస్తావని శపించాడు. ఆ శాపవాక్కు కారణంగానే ఆ బాలుడు హరిదాసునిగా జన్మించాడు."**

**( గౌర గణోద్దేశ దీపిక 93-95 )**

**మహమ్మదీయునిగా హరిదాస జననం**

భక్తివినోద ఠాకూరుల వారు తాను రచించిన శ్రీ నవద్వీపధామ మహాత్మ్యలో హరిదాస ఠాకూరుల వారి జనన వృత్తాంతాన్ని ఈ విధంగా తెలియజేశారు –

ద్వాపరయుగములో నందనందనుడైన శ్రీ కృష్ణుడు తన తోటి గోపబాలులతో గోవులనుకాపటంచూసినబ్రహ్మదేవునికి, "ఈ గోవుల కాపరి దేవాదిదేవుడా?" అనే సంశయం కలిగింది. ఆ గోపాలుడిని పరీక్షించదలచి తన మాయాజాలంతో కృష్ణుని గోపబాలులనందరినీ అపహరించి సుమేరు పర్వత గుహల్లో దాచి వారిని నిద్రావస్థలో ఉంచాడు. తిరిగి కృష్ణుని వద్దకు వచ్చిన బ్రహ్మ, ఆ గోపబాలులు కృష్ణునితోనే ఆడుకుంటూ ఉండటం చూసి దిగ్భ్రాంతికి లోనై తన తప్పిదాన్ని తెలుసుకొని శ్రీ కృష్ణుని శరణాగతి పొంది తనను మన్నించమని ప్రార్థించాడు. ఆ విధంగా బ్రహ్మను అనుగ్రహించిన శ్రీ కృష్ణుడు తాను భవిష్యత్తులో అవతరించబోయే సువర్ణావతారాన్ని కూడా దర్శింపజేశాడు. అయితే బ్రహ్మదేవుల వారు, తాను మళ్ళీ ఇదే తరహాలో అప్పుడు అపరాధం చేయకూడదని తలచి నవద్వీపాల్లోని అంతర్ద్వీపానికి వెళ్లి తపస్సు చేశాడు. బ్రహ్మదేవుల మనోగతాన్ని అర్థం చేసుకున్న శ్రీ కృష్ణుడు, తాను గౌరాంగునిగా భవిష్యత్తులో అవతరించినప్పుడు నీవు కూడా ఒక మ్లేచ్ఛ కుటుంబంలో జన్మించి హరినామాన్ని ప్రచారం చేస్తూ సకల జీవులకు శుభాన్ని కలగజేస్తావని బ్రహ్మతో తెలిపాడు.

పై లీలలను బట్టి, హరిదాస ఠాకూరుల వారు సాక్షాత్తు బ్రహ్మదేవుల వారి అవతారమేనని మనం గ్రహించగలము. తాను అహంకారము బారిన పడకుండా ఉండేందుకే బ్రహ్మదేవుల వారు ఒక అల్ప కుటుంబంలో జన్మించాలని కోరుకున్నారు. 'అద్వైత విలాసం' లో కూడా ఇదే లీల తెలియజేయబడింది.

క్రీ.శ. 1451 లో హరిదాసుల వారు నేడు బంగ్లాదేశ్ లోనున్న ఖుల్నా జిల్లాలోని బురిహన ప్రాంతంలో జన్మించారు. తన తండ్రి పేరు ఖనౌల్లా ఖాజి. అయితే బాల్యంలోనే తల్లితండ్రులను కోల్పోయి అనాధగానే పెరిగాడు.

**సంకీర్తనోద్యమంలో హరిదాస ఠాకూర**

చైతన్య మహాప్రభువు కంటే హరిదాస ఠాకూరుల వారు 35 సంవత్సరాల ముందే ఈ భూమిపై అవతరించారు. అంటే నిత్యానందప్రభువుల కన్నా వయస్సులో 23సంవత్సరాలు పెద్దవాడు. ప్రసిద్ధిగాంచిన గయా క్షేత్రంలో ఈశ్వరపురిచే దీక్షను స్వీకరించిన చైతన్య మహాప్రభువు నవద్వీపానికి తిరిగివచ్చినప్పుడు హరిదాస ఠాకూరుల వారు మహాప్రభువును ఆశ్రయించారు. అంటే హరిదాస ఠాకూరుల వారు సుమారు 50 సంవత్సరాల వయస్సులో చైతన్య మహాప్రభువును మొట్టమొదటగా కలిశారన్నమాట! అయితే భగవంతుని

సంకల్పం వల్లే, హరిదాస ఠాకూరుల వారు ఈ భువిపై ముందుగానే అవతరించి పలు విధాలా హరినామ వైభవాన్ని లోకానికి తెలియజేశారు.

### వేశ్య మోహ యత్నము

హరిదాస ఠాకూరులు నడి వయస్సులో తన స్వగ్రామమైన బురిహనను వదిలి బెనపోల్ అరణ్య ప్రాంతానికి వచ్చారు. వనంలోని ఏకాంత ప్రాంతంలో నిత్యం 3 లక్షల హరినామాలను జపిస్తూ, తులసీదేవిని పూజిస్తూ, సమీపంలోని బ్రాహ్మణుల ఇళ్ళలో భిక్షాటన చేసి ఆహారాన్ని సమకూర్చుకునేవారు. హరిదాస ఠాకూరుల వారి స్వచ్ఛమైన గుణాన్ని గుర్తించిన చుట్టుప్రక్కల ప్రజలు వారి పట్ల ఎంతో గౌరవంతో భక్తి శ్రద్ధలను చూపేవారు.

ఆ గ్రామంలోనే ఉంటున్న రామచంద్ర ఖాన్ అనే ధూర్తుడొకడు ఇదంతా ఓర్వలేకపోయాడు. హరిదాస ఠాకూరుల పేరు ప్రఖ్యాతులు నానాటికీ వృద్ధి చెందుతుంటే సహించలేని ఈ సంపన్నుడైన భూస్వామి, హరిదాసుల వారి గుణంలో ఏదో లోపాన్ని ఎత్తిచూపి అపఖ్యాతిపాలు చేయాలని సంకల్పించాడు. కాని, ఎన్ని ప్రయత్నాలు చేసినా విఫలమయ్యాడు. చివరకు, కొద్దిమంది వేశ్యలను పిలిచి హరిదాసుల వారిని మోహింపజేయదలచాడు. వారిలోని 'లక్షహీర' అనే ఓ సుందర యువతి తాను మూడు రోజుల్లో హరిదాసుల వారిని లోబరచుకుంటానని శపథం మరీ చేసింది. ఆ రోజు రాత్రివేళ సుందరంగా అలంకరించుకొని హరిదాసుల వారి కుటీరానికి వచ్చింది లక్షహీర. అక్కడ ఉన్న తులసి మొక్కకు ప్రణామాలు అర్పించి హరిదాస ఠాకూరుల వారి వద్దకు వెళ్ళి మోహింపజేయ ప్రయత్నాలు ప్రారంభించింది. హరిదాసుల వారితో మాట్లాడుతూ, "ఓ ఠాకూర్! నీ వంటి యవ్వనంలో ఉన్న సుందరాంగుడిని ఏ స్త్రీ నిగ్రహించగలదు? నీపై కోరికతో ఇక్కడికి వచ్చాను. నువ్వు కాదంటే చచ్చిపోతాను" అని అన్నది. హరిదాసుల వారు బదులిస్తూ, "నేనిప్పుడే హరినామాన్ని జపించడం మొదలుపెట్టాను. ఇది కాస్తా పూర్తికాగానే నీ కోరిక తీరుస్తాను. అంతవరకూ నువ్వు కూడా ఈ హరినామాన్ని వింటూ ఉండు" అని అన్నారు. అలా హరిదాస ఠాకూరుల వారు జపిస్తూ ఉండగానే తెల్లవారిపోయింది. ఇక ఆ వేశ్య వేచివుండలేక అక్కడినుండి వెళ్ళిపోయి మళ్ళీ ఆ రాత్రికి హరిదాస కుటీరానికి వచ్చింది. ఆమెను చూసిన హరిదాస ఠాకూరులవారు నిన్న తాను హరినామ జపాన్ని సమయానికి పూర్తిచేయలేక పోవటంచేతనే నీ కోరికను తీర్చలేకపోయానని, ఈ రోజు తప్పకుండా త్వరగా పూర్తిచేసి నీ కోరిక తీరుస్తానని అన్నారు. అది విన్న లక్షహీర అక్కడే ఉన్న తులసి మొక్కకు నమస్కరించి వేచిచూస్తూ కూర్చుంది. ఇంతలోనే మళ్ళీ తెల్లవారింది. హరిదాస ఠాకూరుల వారు ఆ వేశ్యతో తాను ఈ మాసంలో 10,000,000 హరి నామాలను జపించాలని వ్రతంగా పెట్టుకున్నానని, అవి ఈ రోజు రాత్రికి తప్పకుండా పూర్తవుతాయని చెప్పాడు. సరేనని అనుకున్న లక్షహీర అక్కడి నుండి వెళ్ళిపోయి మళ్ళీ ఆ రోజు రాత్రి హరిదాసుల వద్దకు వచ్చింది. తులసి దేవికి నమస్కరించి అక్కడే కూర్చుని హరిదాసుల వారు జపిస్తున్న హరినామాన్ని వినసాగింది. ఆ పవిత్ర హరినామ శ్రవణంతో ఆమె హృదయంలోని కల్మశాలన్నీ ఒక్కొక్కటిగా తుడిచివేయబడ్డాయి. తాను చేస్తున్న ప్రయత్నానికి చింతించి, హరిదాసుల పాదాలపై పడి తనను క్షమించమని వేడుకుంది. తమను మోహపరచడానికి ఇదంతా రామచంద్ర ఖాన్ పన్నిన పన్నాగమని తెలిపింది. అంతేగాక, తనను కూడా ఈ పాప జీవనంనుండి విముక్తి గావించమని వేడుకోగా, తన వద్ద వున్న ధనాన్ని బ్రాహ్మణులకు దానమిచ్చి, ఈ కుటీరం వద్దే నివసిస్తూ నిత్యం హరినామాన్ని జపిస్తూ, తులసీదేవిని పూజించమని హరిదాసుల వారు ఉపదేశించారు. అలా గురువు చూపించిన మార్గాన్ని అనుసరించిన లక్షహీర పవిత్రురాలై గొప్ప వైష్ణవిగా ఎదిగింది. ఒక వేశ్యను సైతం గొప్ప విష్ణు భక్తురాలుగా మార్చిన హరిదాస ఠాకూరుల వారి పేరు ప్రఖ్యాతులు మరింతగా నలుదిక్కులా వ్యాపించాయి. వైష్ణవులపట్ల ఘోర అపరాధాలు చేసిన రామచంద్ర ఖాన్ కొంత కాలం తర్వాత తన సంపదలను, కుటుంబాన్నీ కోల్పోయి వినాశనం చెందాడు.

### హరిదాస ఠాకూరుల జైలు శిక్ష


ఆ తర్వాత కొద్దికాలం పాటు ఫులియ గ్రామంలో హరిదాస ఠాకూరుల వారు నివసించారు. నిత్యం హరినామాన్ని జపించే హరిదాసుల వారిలో ఉత్పన్నమయ్యే ప్రేమాభావాన్ని గమనించిన ఆ గ్రామంలోని బ్రాహ్మణులు, పండితులు వారిని ఒక అత్యుత్తమ వైష్ణవునిగా కొనియాడారు. అయితే, ఆ ప్రాంతాన్ని పాలిస్తున్న ఖాజి, హరిదాస ఠాకూరుల వారు ఒక మొహమ్మదీయుడైనప్పటికీ హరినామాన్ని జపించడం చూసి ఇతర మహమ్మదీయులు కూడా అదే బాట పడతారేమోనని భయపడి ఆ రాజ్యాన్ని పాలిస్తున్న నవాబుకు ఫిర్యాదు చేయగా, హరిదాసుల వారిని బంధీచేసి కారాగారంలో పెట్టారు. ఒకరోజు నవాబు ఎందుకు తాను ఇస్లాం మతాన్ని వీడి హిందుత్వాన్ని అనుసరిస్తున్నారని అడిగిన ప్రశ్నకు హరిదాసుల వారు "భగవంతుడు ఒక్కడే. వివిధ మతాలు ఆయన్ను వివిధ పేర్లతో పిలుస్తాయి. ఆ భగవంతుండే ప్రతిజీవిలో పరమాత్మగా ఉంటూ జీవులతో పలు విధాల సేవలను చేపిస్తుంటాడు. అలా భగవంతుడిచ్చిన స్ఫూర్తితోనే తిరిగి అతన్ని వివిధ పద్ధతులలో పూజిస్తుంటారు. నేను కూడా ఆయన సంకల్పంతోనే హరినామాన్ని జపించగలుగుతున్నానే గాని ఒక జీవాత్మ ఎన్నడూ పరిపూర్ణ స్వతంత్రుడు కాడు. ఇది మీరు తప్పని భావిస్తే, నన్ను శిక్షించండి" అని వినయంతో తెలియజేశారు.

ఆ మాటలను విన్న నవాబు మరింత కోపోద్రిక్తుడై హరినామాన్ని వీడకపోతే తీవ్ర పరిణామాలను చూడవలసుంటుందని హెచ్చరించాడు. అయినప్పటికీ హరిదాస ఠాకూరుల వారు దృఢ సంకల్పంతో,

ఖండ ఖండ హోయ్ దేహ జాయ్ జడి ప్రాణ
తబు అమి వదనె న చరీ హరినామ

"నా శరీరాన్ని ముక్కలు ముక్కలుగా చేసినా లేదా నా ప్రాణమే పోయినా

సరే, హరినామాన్ని మాత్రం జపిస్తూనే ఉంటానని" అన్నారు. అలా హరిదాసులపై శిక్షను విధించగా ఆ రాజ్యంలోని 22



వివిధ వ్యాపార స్థలాల్లో వారిని కొరడాలతో కొట్టారు. హరినామాన్నే తలచుకుంటున్న హరిదాసులకు ఆ కొరడా దెబ్బలు నొప్పిగా అనిపించలేదు. చివరకు శిక్షను విధిస్తున్న బంటుల అభ్యర్థనతో శ్రీ కృష్ణుడిని ధ్యానిస్తూ యోగనిద్రలోనికి వెళ్ళిపోయారు. హరిదాసుల వారు మరణించారని అందరికీ చూపించి ఆ బంటులు ఆ శరీరాన్ని గంగానదిలో పాడవేశారు. నీటిలోనే తేలియాడుతూ వెళ్తున్న శరీరాన్ని చూసిన అక్కడివారందరూ ఆశ్చర్యపోయారు. శరీరం అవతలి ఒడ్డుకు చేరగానే తిరిగి స్పృహలోనికి వచ్చిన హరిదాసుల వారు హరినామాన్ని గట్టిగా జపించడం ప్రారంభించారు. విషయాన్ని తెలుసుకున్న ఖాజీ, నవాబు హరిదాసుల వారు సామాన్యులు కారని గ్రహించి తమ తప్పులను మన్నించమని వారి పాదాలపై పడి ప్రాధేయపడగా, వారిని అనుగ్రహించి పాప విముక్తులను గావించారు హరిదాస ఠాకూర. రాజ్యంలో ఎక్కడైనా హరిదాసుల వారు హరినామ సంకీర్తనను నిరభ్యంతరంగా కొనసాగించుకోవచ్చునని అధికారికంగా ప్రకటించారు నవాబు. హరిదాసుల వారు సజీవంగా తిరిగిరావడం చూసి పులియ గ్రామవాసులంతా ఆనందభరితులయ్యారు.

### ఉచ్చస్వరంతో హరినామ సంకీర్తన

హరిదాస ఠాకూరుల వారు నిత్యం అందరూ వినేలా ఉచ్చస్వరంతో హరినామాన్ని పలికేవారు. కాని, ప్రజలకు ఇది అంతగా అర్థమయ్యేది కాదు. గౌరసుందరుని ఆవిర్భావం ముందు ప్రజలు భౌతిక భోగ విలాసాలపై మోజుతో భక్తిమార్గంపై అనాసక్తులై ఉండేవారు. అద్వైతాచార్యులు, హరిదాసులు దీన్ని గమనించి చింతించసాగారు. బిగ్గరగా హరినామాన్ని జపించడం విన్న మరికొందరు దూషించసాగారు.

ఒకరోజు జెస్సోర్ జిల్లాలోని హరినాడి గ్రామం నుండి వచ్చిన ఓ బ్రాహ్మణుడు హరిదాసులతో వాగ్వాదానికి దిగాడు. భగవన్నామాలను కేవలం మనస్సులో మాత్రమే తలచాలని, బయటకు గట్టిగా చెప్పాల్సిన అవసరంలేదని వాదించాడు. ఏ శాస్త్రంలో అలా గట్టిగా నామ సంకీర్తనను చేపట్టవచ్చునని ఉందో చూపమని హరిదాసుల వారిని ప్రశ్నించాడు. హరిదాస ఠాకూరుల వారు ఆ బ్రాహ్మణునికి బదులిస్తూ, హరినామ వైభవాన్ని విశదీకరించి మరీ ఎన్నో విషయాలను తెలియజేశాడు. భగవన్నామాన్ని బిగ్గరగా జపించడం మనస్సులో జపించడం కన్నా వంద రెట్లు శక్తివంతమైనదని తెలియజేశారు. అలా హరినామాన్ని విన్న జంతువులు, పక్షులు ఇతరత్రా ప్రాణులెన్నో లబ్ధిని పొందగలవని అన్నారు.

జపతో హరినామాని స్థానే శతగుణాధికః
ఆత్మనంచ పునత్యుచ్చైర్ జపన్ శ్రోత్న్ పునతి చ
(నారదీయ పురాణం)

జంతువులు, పక్షులు, క్రిమికీటకాలు, ఇంకా ఎన్నో ఇతర జీవులు మాట్లాడలేవు. కాని, అవి కూడా హరినామం వినడంచేత ఈ భవసాగరాన్ని దాటగలవు. హరినామాన్ని కేవలం మనస్సులో ధ్యానించడం వల్ల నీకు మాత్రమే లాభం చేకూరుతుంది, అదే నీవు బిగ్గరగా నామ సంకీర్తనం చేసిన, ఇతరత్రా ప్రాణులెన్నిటికో లాభం చేకూరుతుందని శాస్త్రాధారాలతో వివరించారు.

ఆ తర్వాతి కాలంలో నవద్వీపానికి వచ్చిన హరిదాస ఠాకూరుల వారు శ్రీ చైతన్య మహాప్రభువుల సంకీర్తనోద్యమంలో పాల్గొని నిత్యానంద ప్రభువులతో కలిసి హరినామ ప్రచారాన్ని గావించారు. ఆపై జగన్నాథ పురిలోని రథయాత్రను చూసేందుకు వెళ్ళిన హరిదాస ఠాకూరులు అక్కడే నివసించ సాగారు. కులప్రాతిపదికన హరిదాస ఠాకూరుల వారిని జగన్నాథ మందిరంలోనికి అనుమతించలేదు అక్కడి బ్రాహ్మణులు. తాను అత్యల్పుడనని భావించి దూరంనుండే తన ప్రణామాలను అర్పించేవాడు. స్వయంగా మహాప్రభువులే తన నివాసానికి సమీపంలోనే మరొక నివాసాన్ని హరిదాసుల వారికోసం ఏర్పాటుచేసి, ప్రతిరోజు జగన్నాథ మందిరంలో మంగళ హారతి పూర్తవగానే హరిదాస ఠాకూరుల వారిని సందర్శించేవారు. జగన్నాథ రథయాత్రా సమయాల్లో హరిదాసుల వారే ప్రధాన నృత్యకారునిగా వ్యవహరించేవారు.

### హరిదాసుల తిరోభావం

వయస్సు పైబడుతున్న కొద్దీ హరిదాస ఠాకూరుల వారికి తాను ప్రతిరోజు

గావించే మూడు లక్షల హరినామ జప వ్రతాన్ని కొనసాగించడానికి శరీరం అనుకూలించటంలేదు. ఆహారాన్ని కూడా వదిలేసి జపాన్ని కొనసాగించేవారు. చైతన్య మహాప్రభు అనుచరులలో ఒకరైన గోవింద అనే భక్తుడు ప్రతిరోజు హరిదాస ఠాకూరుల వారికి జగన్నాథ ప్రసాదం తెచ్చేవారు. అలా గోవింద తెచ్చిన ప్రసాదానికి గౌరవం చూపుతూ కేవలం కొన్ని మెతుకులను మాత్రమే తీసుకునేవారు. హరిదాసులపై ప్రేమాభిమానాలతో శ్రీ చైతన్య మహాప్రభువుల వారు తనతో ఇలా అన్నారు – "హరిదాసా! నీవు జీవితంలో సాధించవలసిన పరిపూర్ణతను సాధించేసావు. ఇక ఈ వృద్ధాప్యంలో నీవు నామ జపాన్ని కాస్త తగ్గించుకొని కాస్త విశ్రాంతి తీసుకో." అయితే హరిదాసుల వారు తనకది ఇబ్బందేమీ కాదని చెబుతూ, "మీరు ఈ లోకంలో మీ అవతారాన్ని పరిసమాప్తి చేయకముందే నేను ఈ శరీరాన్ని వదిలేసే భాగ్యాన్ని నాకు ప్రసాదించండి" అని ప్రార్థించారు. ఆ విధంగా శ్రీ చైతన్య మహాప్రభువుల వారి సమక్షంలో వారిని చూస్తూనే ఈ లోకాన్ని వీడారు హరిదాసులు. హరినామ వైభవాన్ని ప్రచారం చేస్తూనే, అనునిత్యం హరినామమే జీవిత పరమార్థంగా తన జీవితాన్నే ఉదాహరించి చూపించిన హరిదాస ఠాకూరుల వారిని 'నామాచార్య' అని సంబోధించారు శ్రీ చైతన్య మహాప్రభువులు.

శ్రీ చైతన్య మహాప్రభువులు తన కమల హస్తాలతో హరిదాస ఠాకూరుల వారి శరీరాన్ని ఎత్తుకొని నృత్యం చేస్తూ హరినామ సంకీర్తన చేయగా, సమస్త భక్తబృందం చేరి మహాప్రభువులతో పాటు సంకీర్తనలో పాల్గొన్నారు. అలా నృత్య సంకీర్తనలతో హరిదాసుల వారి శరీరాన్ని సముద్రం ఒడ్డువరకు తీసుకెళ్ళి అక్కడే అంత్యక్రియలు నిర్వహించి సమాధిని నిర్మించారు. నేటికీ హరిదాస ఠాకూరుల వారి సమాధి మందిరం తీర్థక్షేత్రంగా వెలుగొందుతూ, నిత్యం అఖండ హరినామ సంకీర్తనలతో భక్తులకు దర్శన భాగ్యం కలిగిస్తుంది.

సమాజంలోని ఏ వర్గంలో జన్మించిన వాడైనా సరే, ఒక వైష్ణవునిగా ఎదగొచ్చన్న సత్యాన్నే శ్రీ చైతన్య మహాప్రభువుల వారు ఈ లోకానికి హరిదాసుల ద్వారా తెలియజేశారు. అందుకే మహాప్రభువుల అనుచరులు కూడా వివిధ కుటుంబాలలో జన్మించినమా సంకీర్తనోద్యమంలో పాల్గొంటూ గొప్ప వైష్ణవులై సమాజానికి స్ఫూర్తిగా నిలిచారు. శ్రీల వృందావన దాస ఠాకూరులు రచించిన చైతన్య భాగవతంలో ఇదే విషయాన్ని తెలియజేస్తూ "జన్మరీత్యా ఒకరు ఏ కులంలో జన్మించారన్న దానికి ప్రాధాన్యత లేదు. విష్ణు భక్తుడు చండాలుని ఇంట జన్మించినమా లోకంచే పూజనీయుడవుతాడనే సకల శాస్త్రాలు తెలియజేస్తున్నాయి. ఉన్నత కులంలో జన్మించినమా, విష్ణువును ఆరాధించక పోతే ఏముపయోగం? తన భోగ విలాసాలు నరకానికే దారి చూపుతాయి. ఒక అధమ కుటుంబంలో జన్మించినమా పరమ భాగవతోత్తమునిగా ఎదగగలడన్న శాస్త్ర వాక్కునకు హరిదాసుల వారే ప్రత్యక్ష సాక్షి. అసురకులంలో జన్మించిన ప్రహ్లాదునిలా, వానరజాతిలో జన్మించిన హనుమంతునిలా హరిదాసుల వారి జీవనం చిరస్మరణీయం" అని తెలియజేయబడింది.

హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే హరే రామ హరే రామ రామ రామ హరే హరే





# కావేరి నది పుష్కరాలు

కావేరి నది, భారతదేశంలోని ప్రధానమైన నదుల్లో ఒకటి. దీని జన్మస్థానం కర్ణాటకలోని పశ్చిమ కనుమల్లో ఉన్న కొడగు జిల్లాలోని తలకావేరి అనే ప్రదేశం. ఈ నదినే దక్షిణ గంగ అని కూడా వ్యవహరించడం జరుగుతుంది. సహ్యాద్రి పర్వత శ్రేణుల్లో సముద్ర మట్టానికి 1,320 మీటర్ల ఎత్తున మైసూరు పరిసరాల్లోని బ్రహ్మగిరి కొండపై కావేరి ఆవిర్భవించింది. బ్రహ్మగిరి కొండల్లో నెలకొని ఉన్న ఈ నది జన్మస్థానమైన తలకావేరి ఒక సుప్రసిద్ధ యాత్రా స్థలంగా ప్రసిద్ధి గాంచింది. ఈ ఏడాది సెప్టెంబర్ 12వ తేదీ నుంచి 23వ తేదీ వరకు కావేరీ నదీ పుష్కరాలు జరుగనున్నాయి. దేవగురువైన బృహస్పతి తులారాశిలో ప్రవేశించడంతో కావేరీనదికి పుష్కరాలు ప్రారంభం అవుతాయి. తుల సంక్రమణం అనే ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకొని వేలాది మంది భక్తులు ఇక్కడ గల మూడు దేవాలయాలను సందర్శిస్తారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన శ్రీరంగ పట్టణం, శ్రీరంగం, కుంభకోణం ఈనది ఒడ్డునే నెలకొని ఉన్నాయి.

## పుష్కరం అంటే ఏమిటి?

పుష్కరం అంటే పన్నెండేళ్ల కాలం. ప్రతి పుష్కరానికొకసారి వివిధ నదులకు పుష్కర ఉత్సవాలు జరపడం సంప్రదాయంగా వస్తోంది. ఈ సమయంలో నదికి అధిదైవిక శక్తులు సంప్రాప్తించడం వల్ల స్నాన, దాన, జప, అర్చన, ధ్యాన, హోమ, తర్పణాది అనుష్ఠానాలకు, పితృపిండ ప్రదానానికి అక్షయమైన పుణ్యం లభిస్తుందని శాస్త్రోక్తి. ఈ కర్మల వలన శారీరక, మానసిక మలినాలు తొలగి పవిత్రత, ఆధ్యాత్మిక తేజస్సు కలుగుతాయి.

## కావేరి నది ప్రాశస్త్యం

శ్రీరంగ క్షేత్రం కాలాంతరంలో భూగర్భంలో కలిసి కనుమరుగైనప్పుడు, ఆ తర్వాతి కాలంలో ఒకానొకప్పుడు చోళ రాజు ఆలయాన్ని గాలించసాగాడు. వనంలో సంచరిస్తున్న ఆ రాజు ఓ చిలుక ఇలా చెప్పడం విన్నాడు –

**కావేరీ విరజ సేయం వైకుంఠం రంగమందిరం**
**స వాసుదేవో రంగేశః ప్రత్యక్షం పరమం పదం**
**విమానం ప్రణవాకారం వేదే శృంగం మహాద్భుతం**
**శ్రీరంగశాయీ భగవన్ ప్రణవర్థ ప్రకాశకః**

అంటే, వైకుంఠంలో ప్రవహిస్తున్న విరజా నదే ఈ కావేరి నది, శ్రీరంగనాథుడు నెలవైన శ్రీరంగం సాక్షాత్తు వైకుంఠమేనని. ఇందులో కావేరి నదికి గల ప్రాశస్త్యాన్ని గ్రహించవచ్చు.

## కావేరి నది ప్రయాణం

దక్షిణ గంగగా పేరుపొందిన కావేరికి షింసా, భవాని అనే రెండు ముఖ్యమైన ఉపనదులున్నాయి. ఇవికాక కనక, సుజోజ్యోతి, హేమావతి, లోకపావ, అర్కావతి, తొప్పెయ్యేరు శరభంగ, మణిమధుర, హాళే, సాగరఘాటె, లక్ష్మణతీర్థ, కాబినికుండల, అమరావతి మొదలగు చిన్నపెద్ద మొత్తం కలిపి 50కిపైగా కావేరికి ఉపనదులు ఉన్నాయి. తాను ప్రవహించే ప్రాంతాలన్నిటినీ సస్యశ్యామలం చేస్తూ వెళుతుంటుంది కావేరి నది. అందుకే కావేరిని "పొన్ని" అని అంటారు. పొన్ని అంటే ధాన్యం, బంగారు అని రెండు అర్థాలు. ఈ నది ధాన్య సమృద్ధి కలిగించేది, బంగారు పంటలు పండిచేదని పేరు. కూర్గు కొండల్లో జన్మించి కొంతదూరం పర్వత సీమలందే ప్రవహించి తర్వాత ఆగ్నేయదిశగా ప్రవహించి మైసూరు రాష్ట్రంలో పీఠభూమి దశవదిలి శివసముద్రంవద్ద క్రిందగల పల్లంలోనికి దూకుతుంది. ఇక్కడ కావేరి రెండుగా చీలుతుంది. ఈ రెండు చీలకల పేర్లు పరుచుక్కి, గగనచుక్కి అని పిలుస్తారు. పరుచుక్కి 230 అడుగులు క్రిందకి ఒక జలపాతంలా పడుతుంది. గగనచుక్కి అద్భుతంగా 90 కి.మీ. కొండచరియల్లోకి పడి కావేరీనదీ అలసటలేకుండా ప్రవహిస్తుంది. శివసముద్రం దాటిన తర్వాత కావేరి తమిళనాడు రాష్ట్రంలో ప్రవేశించి, తంజావూరు జిల్లాలో అధికశాతం ప్రవహిస్తుంది. అక్కడనుండి మరికొంతదూరం ప్రయాణించి బంగాళాఖాతంలో కలుస్తుంది.

పరమ పవిత్రమైన ఈ కావేరి పుష్కరాలలో భక్తులు పాల్గొని, దివ్యక్షేత్రాలను సందర్శించి, మరిన్ని ఆధ్యాత్మిక విషయాలను తెలుసుకునేందుకు మంచి అవకాశంగా సద్వినియోగపరచుకోగలరు. హరే కృష్ణ .




## సబూత్ ఆలూ

**మనందరం బంగాళాదుంపలను ఇష్టంగా తింటుంటాం. ఈ రోజు అతి సులభమైన, రుచికరమైన ఏకాదశి వంటకాన్ని గూర్చి తెలుసుకుందాం. దీన్ని వేడి వేడి అన్నంతో లేదా చపాతీలతో తినవచ్చును.**

**కావలసిన పదార్థాలు:**


1. బేబి బంగాలదుంపలు : ½ kg (తొక్క తీసి ఉడక పెట్టినవి)
2. పెరుగు : 100 ml
3. కొత్తిమీర పొడి : 2 టేబుల్ స్పూన్లు
4. మిరియాల పొడి : ¼ టేబుల్ స్పూన్
5. పచ్చి మిరపకాయలు : 2-3
6. తురిమిన అల్లం: 2 టేబుల్ స్పూన్లు
7. నెయ్యి : 2 టేబుల్ స్పూన్లు
8. కరివేపాకు : 1 కట్ట
9. జీలకర్ర : 1 టేబుల్ స్పూన్
10. పంచదార : 2 టేబుల్ స్పూన్లు
11. లవంగాలు : ½ టేబుల్ స్పూన్
12. దాల్చిన : 1 ఇంచ్
13. ఏలకలు : 1 టేబుల్ స్పూన్
14. తురిమిన కొత్తిమీర : తగినంత
15. ఉప్పు : తగినంత



**తయారుచేయు విధానం:**

1. అల్లం మరియు పచ్చి మిరపకాయలను దంచి (పేస్టు) పెట్టుకోవాలి
2. మరొక పాత్రలో పంచదార, లవంగాలు,ఏలకలు మరియు దాల్చినను దంచి పెట్టుకోవాలి
3. తొక్క తీసి ఉడక బెట్టిన దుంపలు, పెరుగు,మిరియాల పొడి, కొత్తిమీర పొడి,అల్లం పేస్టు, ఉప్పులను బాగా కలిపి పెట్టుకోవాలి
4. పాన్ లో నెయ్యి వేసి వేడి చేయాలి. అందులో జీలకర్ర మరియు కరివేపాకు వేయాలి.
5. దాని తరువాత, ఇందులో బంగాళదుంపతో చేసిన మిక్స్చర్ని మరియు ఉప్పుని వేసి కలుపు కోవాలి. 8-10 నిమిషాలు పొయ్యిలో పెట్టి, అప్పుడప్పుడు కలుపుతూ ఉండాలి.
6. పొయ్యి నుంచి దించిన తరువాత పంచదారతో చేసిన పై పొడిని కలిపి, కోత్తిమీరతో గార్నిష్ చేసుకోవాలి.

**శ్రీకృష్ణునికి నివేదించిన ఆహారం కృష్ణామృతం, సకలపాప హరణం**



# గొంతు సమస్యలకు గృహ చికిత్స

సీజన్ మారిందంటే చాలు, చాలా మందికి జలుబు, దగ్గు వస్తుంటాయి. దీంతోపాటు అనేక మందిని గొంతు నొప్పి కూడా బాధిస్తుంది. మిగిలిన సీజన్లలో కంటే వానాకాలంలో గొంతుకు సంబంధిన అనారోగ్య సమస్యలు ఎక్కువే. వానలో తడవటం, చల్లని వాతావరణంలో సరైన



రక్షణ లేకుండా వాహనాల మీద తిరగటం, కొత్త ప్రాంతంలో ప్రయాణించినప్పుడు అక్కడి వాతావరణం, నీరు, వాతావరణ కాలుష్యం వంటి కారణాల వల్ల గొంతులో సమస్యలు, గొంతులో ఏదో అడ్డుపడినట్లు ఉండటం లేదా గడ్డకట్టినట్టుగా అనిపించే సమస్యలు అన్ని రకాల వయస్కుల వారిలో కలగటం చాలా సాధారణం. ఈ రకం సమస్యలు చాలా ఇబ్బందులకు గురిచేస్తుంటాయి. ముఖ్యంగా, ఆహర పదార్థాలను లేదా ద్రావణాలను మింగే సమయంలో గొంతు భాగంలో నొప్పిగా అనిపించేలా చేస్తాయి. ఇలాంటి సమస్యలకు మన ఇంట్లోనే సహజ ఔషధాలను సిద్ధం చేసుకోవచ్చు. అవెలాగో, ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

### ఉప్పునీటితో పుకిలించటం

అల్లం మరియు ఉప్పు కలిపిన వేడి నీటతో నోటిలో పుకిలించటం అనేది గొంతులో ఎదో రద్దీగా అనిపించే సమస్యలను తగ్గించే అత్యుత్తమ గృహ నివారణిగా పేర్కొనవచ్చు. నీటిని తీసుకొని కొద్దిగా వేడి చేయండి. దీనికి కొద్దిగా ఉప్పు కలపండి. తరువాత నీటిని నోట్లోకి తీసుకొని, రెండు లేదా మూడు సార్లు పుకిలించండి. కొన్ని సెకన్ల పాటు ఇలా చేసిన తరువాత నీటిని బయటకి ఉమ్మివేయండి. ఇలా రోజుకు నాలుగైదు సార్లు చేస్తే ఉప్పు యాంటిసెప్టిక్‌గా పనిచేసి గొంతును శుభ్రం చేసి నొప్పినుంచి ఉపశమనం కలిగిస్తుంది. బీపి ఉన్నవాళ్లు ఈ పని చేయరాదు.

### వేడి ద్రవాలు

గొంతులో ఇలాంటి సమస్యలు ప్రారంభమైనా, చల్లటి ద్రావణాలను తాగటం ఆపేసి, గోరు వెచ్చగా ఉండే నీటిని తాగటం ప్రారంభించండి. వెచ్చటి

సూప్స్, రసాలను తాగటం వలన గొంతులో ఎలాంటి సమస్యలను ఏర్పరచకుండా శరీరంలోకి ప్రవేశిస్తూ గొంతు భాగాన్ని కూడా శాంతపరుస్తాయి.



### వేడి ఆవిరులు

గొంతులో సమస్యలను మరియు గొంతులో కలిగే అసౌకర్యాలను తగ్గించే మరొక చిట్కా ఆవిరులను పీల్చటం అని చెప్పవచ్చు. దీనిలో మొదటగా నీటిని బాగా వేడి చేసి, ఒక పెద్ద గిన్నెలో పోయాలి. వేడి నీటి గిన్నెకు కొద్ది దూరంలో తలను పెట్టి, పై నుండి శుభ్రమైన టవల్ ను కప్పుకోవాలి. ఈ సమయంలో భయట గాలి లోపలి రాకుండా, లోపలి ఆవిరులు బయటకు పోకుండా చుట్టూ టవల్ తో కప్పుకోవాలి. తరువాత, వేడి ఆవిరులను ముక్కు ద్వారా



పీల్చాలి. వేడి ఆవిరులను పీల్చటం కొద్దిగా ఇబ్బందికరంగా ఉండవచ్చు. కానీ, ఈ పద్ధతి వలన ఈ రకమైన సమస్యల నుండి త్వరిత ఉపశమనం పొందవచ్చు. ఇలా 5 సెకన్ల పాటు విశ్రాంతి తీసుకుంటూ, ఈ పద్ధతిని అనుసరించటం వలన మంచి ఫలితాలను పొందుతారు.

### తేనె మరియు నిమ్మరసం మిశ్రమం

గొంతులో కలిగే చికాకులు, సమస్యలను తగ్గించే, రుచికర ఔషదంగా ఈ మిశ్రమాని పేర్కొనవచ్చు. తేనె, నిమ్మరసం మరియు వేడి నీటిని కలిపిన మిశ్రమాన్ని తాగండి. ఈ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తాయి. తేనె, తేనె మరియు నిమ్మల మిశ్రమం దగ్గు మరియు ఫ్లూ వంటి వాటిని కూడా తగ్గించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. శుభ్రమైన గ్లాసును తీసుకొని, నిమ్మరసంను పిండి, తేనెను కలపండి. ఒక గిన్నెలో నీటిని వేడి చేసి, ఈ నీటిని తేనె మరియు నిమ్మరసం ఉన్న గ్లాసులో కొద్దిగా పోసి బాగా కలపండి. ఇలా తయారు చేసిన మిశ్రమాన్ని తాగటం వలన గొంతు సమస్యల నుండి ఉపశమనం పొందుతారు.



అంతేకాకుండా, ఇలాంటి సమస్యలతో ఉన్నపుడు ఎయిర్ కండిషనర్ ఉన్న గదులలో పడుకోకూడదు. పడుకునే సమయంలో గొంతు చుట్టూ శుభ్రమైన ఉన్ని దుస్తువును చుట్టి పడుకోవడం వల్ల తగు ఉపశమనాన్ని పొందగలరు. నిల్వ పచ్చళ్ళు, రోడ్డు వెంట అమ్మే ఆహారానికి దూరంగా ఉంటే మంచిది.

### పసుపు కొమ్ము

ఒక్కోసారి గొంతు మూసుకొనిపోయి శబ్దం రాకుండా ఉంటుంది. కఫ ప్రకోపంవల్ల ఇలా గొంతు పూడుకుపోయి నోటినుండి శబ్దంరాని స్థితిలో శుభ్ర పరచిన పచ్చిపసుపుకొమ్ముముక్క అరగ్రాము తీసుకొని నోట్లోవేసి బుగ్గనపెట్టుకొని చప్పరించాలి. నిదానంగా పసుపుకొమ్మురసాన్ని చప్పరిస్తుంటే, రెండు మూడుగంటల్లోనే మూసుకుపోయిన గొంతు తిరిగి తెరచుకొని చక్కగా మాట్లాడగలుగుతారు.

### ఇతర చిట్కాలు

దాల్చిన చెక్క పొడి, తేనె కలిపిన మిశ్రమాన్ని తింటే దగ్గు, జలుబుతో కూడిన గొంతు నొప్పి నుంచి రిలీఫ్ లభిస్తుంది.

మిరియాల పొడిని కాస్త తేనెలో కలిపి తినటం లేదా పాలల్లో మిరియాలపొడి కలిపి తాగినా గొంతు సమస్యలు తగ్గుతాయి.

గొంతు సమస్యలకు విటమిన్ సి మంచి ఔషధం. గొంతు జలుబు ఉందని వెనకాడకుండా నిమ్మ, నారింజ వంటి పుల్లని పండ్ల రసాలు తీసుకోవాలి.

విటమిన్ సి మూలంగా గొంతు సమస్యలు ఉపశమించటమే గాక శరీరానికి తగినంత రోగనిరోధక శక్తి చేకూరి ఎలర్జీలు కూడా దరిచేరవు.

**గమనిక:** భక్తుల సౌలభ్యం కొరకు ఆరోగ్యానికి సంబంధించిన చిట్కాలను ఇక్కడ పొందుపరుస్తున్నాము. వైద్యున్ని సంప్రదించి ఉపయోగించవలెను.

# శ్రీల ప్రభుపాదతో మధుర జ్ఞాపకాలు

1974వ సంవత్సరములో ప్రభుపాదులవారు మెక్సికో నగరములోని దేవాలయానికి వచ్చినప్పుడు, కొద్ది మంది భక్తులతో కలిసి ప్రభుపాదుల వారి గదిలో వారిని కలుసుకునే భాగ్యం నాకు కలిగింది. ఆ సమయంలో మందిరాన్ని వదిలి వెళ్ళిపోయి ఇష్టానుసారం జీవించి తిరిగి వచ్చిన ఒక శిష్యుడు తనను క్షమించమంటూ ప్రభుపాదుల వారిని ప్రాధేయపడుతున్నాడు. ప్రభుపాదుల వారు ఒకవేళ తనను శాశ్వతంగా తిరస్కరించారేమోనని భయపడుతున్నానని కూడా వాపోయాడు. గదిలోని అందరూ నిశ్శబ్దంగా ఉండిపోయాము. ప్రభుపాదుల వారు తన శిరస్సును క్రిందికి వంచి క్షణం పాటు దీర్ఘంగా ఆలోచించి, తల పైకెత్తి "కృష్ణుడు భగవంతుడు. ఆయన తలచుకుంటే ఈ కృష్ణ చైతన్యాన్ని ఒక్క క్షణంలో ఎవరి తోడ్పాటు లేకుండానే ప్రపంచమంతటా విస్తరింపచేయగలడు. కాని నేను భగవంతుణ్ణి కాను. నేను కేవలం ఆయన దాసుడను. అందుచే నాకు తోడ్పాటు అవసరం. నాకు ఏ మాత్రం సహాయం చేసిన ప్రతి ఒక్కరికీ నేను శాశ్వతంగా ఋణపడివున్నాను. నీవు కూడా నాకు ఎంతో సహాయం చేశావు, మరి నిన్ను నేనెలా తిరస్కరించగలను?" అని అన్నారు. వారు పలికిన మాటలకు, గదిలోని మేమందరం ప్రభుపాదుల వారి వినయము, క్షమాగుణమును కనులారా చూచి మా మనస్సులలో కుదిపేయబడ్డాము.

-- సీతా దేవీ దాసి





## శ్రీకృష్ణ జన్మాష్టమి మరియు వ్యాసపూజ వేడుకలు. విశాఖపట్నం







# సంపాదకీయం

## "జాతి కర్మ ఫలితమే యుద్ధం"

దేశంలోని సామాన్య ప్రజలకు రక్షణ కల్పించడం క్షత్రియుడైన రాజు యొక్క ధర్మం. ఆ విధంగా తన కర్తవ్యాలను నిర్వర్తించిన రాజు తన రాజ్యంలోని ప్రజల పుణ్య ఫలంలో ఆరవ వంతును తన తదుపరి జన్మలో పొందగలడు. కాని, అదే రాజు తన కర్తవ్యాలను విస్మరించి కేవలం ప్రజల నుండి పన్నులను రాబడుతూ, ప్రజలకు తగిన రక్షణ కల్పించని వాడు తన పుణ్య ఫలాన్ని కాస్తా ప్రజలకు కోల్పోవడమే గాక, తగిన శిక్షార్హుడవుతాడు.

[శ్రీమద్భాగవతము 4.20.14]

దేశాన్ని పాలించే రాజు తన ప్రజల పుణ్య కర్మల ఫలితంలో 6వ వంతును పొందుతాడు. అలాగే ప్రజల పాప కర్మల ఫలితాన్ని పొందుతాడు. అందుకే, దేశ ప్రజలను తగిన శిక్షణతో నీతివంతులుగా, ధార్మికులుగా తీర్చిదిద్దగలిగితే ఆ దేశాన్ని పరిపాలించే రాజుతో పాటు సమస్త దేశం సుసంపన్నంతో వెలుగొందుతుంది. కాని ప్రజలే భగవంతుణ్ణి విస్మరించి, హింసాత్మకం, అవివేకమైన పలు దుష్కర్మలకు పాల్పడితే, దేశాన్ని పరిపాలించే రాజుతో పాటు యావద్దేశం తగిన దుష్ఫలితాలను ఎదుర్కొనవలసి వుంటుంది.

కర్మ సిద్ధాంతం ఈ సమస్త భౌతిక సృష్టిని శాసించే సిద్ధాంతం. దోషరహిత న్యాయాన్ని చేకూర్చడానికే ఇది నిర్దేశితమై వుంది. చెడు కార్యాలను ఆచరిస్తే చెడు భవిష్యత్తును, మంచి కార్యాలను ఆచరిస్తే మంచి భవిష్యత్తును పొందగలం. అంటే, మనం చేసే కర్మలకు తగిన బాధ్యత వహించాల్సింది మనమే అంటూ ఈ సిద్ధాంతం ప్రధానంగా తెలియజేస్తుంది. అంతేగాని, మన కర్మ ఫలితాలకు ఇతరులను దూషించడం తగదు. అయితే, మన కర్మలు కేవలం మనపై మాత్రమే కాదు, దేశాన్ని పరిపాలించే నాయకుడిపై మరియు దేశంపై కూడా ప్రభావం చూపుతుందని గుర్తుంచుకోవాలి. ప్రజల దుష్కర్మల వల్ల దేశంలో కరువు కాటకాలు, ధాన్య కొరత, వ్యాధులు, యుద్ధాలు సైతం సంభవించగలవు.

సమాజంలో ఎప్పుడైతే ఇతరులపై క్రూరత్వ ధోరణి, ప్రకృతి వనరుల దుర్వినియోగం, అవసరంలేని ఆడంబర జీవనం పెరిగిపోతాయో, ప్రకృతి వివిధ మార్గాలలో మనకు సమయానుగుణంగా తగిన గుణపాఠాలను నేర్పుతుంటుంది. యుద్ధాలు సంభవించడం కూడా వాటిలో ఒకటి. యుద్ధాలంటూ మొదలై మన యువ తరంగం అందులో ఆహుతవుతుంటే, మనం చోద్యం చూడటం తప్ప ఏమీ చేయలేం.

కుటుంబం లేదా సామూహిక కలహాలు, వాగ్వాదాలు, విడాకులు, నేరాలు, దొంగతనాలు, హింస, అత్యాచారం, పారిశ్రామిక మరియు ఆర్థిక సంక్షోభం, తీవ్రవాదం వంటివి కూడా సమాజంలో జరిగే అంతర్యుద్ధాలే. వీటితో ప్రతిరోజూ ప్రపంచంలోని కోట్లమంది ప్రభావితులవుతున్నారు. ఇవన్నీ కూడా మనం ఆచరిస్తున్న వివిధ కర్మలకు ప్రకృతిచే అందించబడుతున్న ప్రతిఫలాలే.

ఆర్థిక ప్రణాళికలు, సైన్యం, వ్యవసాయ సన్నద్ధత, వాతావరణ సంభవాసంభావాలను ముందుగానే గుర్తించడం మొదలగు ఎన్నో ఏర్పాట్లతో తగిన భౌతిక సన్నద్ధతను కలిగున్నప్పటికీ కర్మ ఫలితాలను నివారించలేము. దేశాన్ని పరిపాలించే రాజు ప్రజల సుకర్మల, దుష్కర్మలలో 6వ వంతును పొందుతూ అందుకు తగిన ప్రతిఫలాన్ని ప్రకృతి ఆ దేశానికి ఒనర్చితే, యావత్ప్రజానీకం దాన్ని స్వీకరించవలసి వుంటుంది.

దేశంలోని ప్రజలు ఒక క్రమమైన పద్ధతిలో కృష్ణచైతన్యవంతులై, భగవద్విజ్ఞానము నందు వికాసవంతులైనప్పుడు మాత్రమే పరిస్థితులు చక్కబడి, ప్రజలు సుఖసంతోషాలతో మెలగగలరు. అటువంటి సమాజంలో సకల జీవులకు రక్షణ కలుగుతుంది. మానవుడు ప్రకృతితో సామరస్యంగా మెలగగలడు. అది భగవంతుని అనుగ్రహానికీ నోచుకుంటుంది. అటువంటి దేశంలో ఇక కరువు కాటకాలకు తావుండదు. సకల ప్రజలు శాంతి సౌభాగ్యాలతో పరిఢవిల్లుతారు.

ప్రస్తుత కలియుగంలో ప్రజలు కృష్ణ చైతన్యవంతులు కావాలంటే అందుకున్న ఏకైక మార్గం హరే కృష్ణ మహామంత్రాన్ని క్రమం తప్పకుండా ప్రతిరోజు జపించడమే. అలా భగవంతుని పవిత్ర నామాలను జపిస్తూ ఈ సంకీర్తన యజ్ఞంలో ప్రతిఒక్కరూ పాలుపంచుకుంటే సకాలంలో వర్షాలు పడి, పంటలు చేతికంది సమాజంలోని అన్ని వర్గాల వారు ఆనందోత్సాహాలను పొందగలరు. లేదంటే, నేడు సరిహద్దుల్లో పొంచివున్న యుద్ధం వంటి ప్రమాదాలే తరచూ పునరావృతమవుతుంటాయి.


అందుకే ప్రతి నిత్యం హరి నామాన్ని జపించండి. ఆనందంగా జీవించండి. హరే కృష్ణ.!!



**సత్య గౌర చంద్ర దాస** (M.Tech, IIT Chennai)
అధ్యక్షులు, హరే కృష్ణ మూవ్‌మెంట్ &
అక్షయ పాత్ర ఫౌండేషన్, హైదరాబాదు

# గ్రంథ సమీక్ష

## జన్మమృత్యువులకు అవతల




**రచయిత: భక్తివేదాంత స్వామి శ్రీల ప్రభుపాద**

మరణం తర్వాత మరు జీవితం ఉందా? మనం జన్మ,మృత్యువుల అనుభూతిని పొందినప్పటికినీ, వాటికి అతీతులం. మనం శాస్వతమైన ఆత్మలం, కానీ మనం చేసే పని మరియు కోరికల ఫలితంగా, ఒక శరీరం నుండి మరొక శరీరంకు మారుతున్నాం. ఇదే పునర్జన్మ యొక్క విజ్ఞాన శాస్త్రం.

ఎక్కువ మంది ప్రజలు ఈ పునర్జన్మ సిద్ధాంతాన్ని నమ్ముతారు. శ్రీల ప్రభుపాదుల వారు ఈ పుస్తకంలో, ఆత్మ ఒక శరీరం నుండి మరొక శరీరంలోకి ఎలా ప్రవేశిస్తుంది, మరియు శ్రీ కృష్ణుల వారి యొక్క ఆధ్యాత్మిక ధామం చేరడం ద్వారా ఎలా ఈ జన్మ, మృత్యువుల చక్రాన్ని అంతమొందించో చాల చక్కగా, క్లుప్తంగా వివరించారు.

## మా వద్ద లభించు పలు ఇతర గ్రంథాలు

* భగవద్గీత యథాతథము
* ఈశోపనిషత్తు
* సంపూర్ణ శ్రీమద్భాగవతము (18 సంపుటములు)
* శ్రీ చైతన్య చరితామృతము (9 సంపుటములు)
* భక్తి రసామృతము
* కుంతీ మహారాణి ఉపదేశములు
* ఉత్తమ ప్రశ్నలు ఉత్తమ సమాధానాలు
* గ్రహాంతర సులభ యానం
* కృష్ణ చైతన్యమే సర్వోత్తమ యోగము
* ప్రకృతి నియమాలు
* జీవం నుండి జీవం
* రాజ విద్య
* యోగ పరిపూర్ణత
* జనన మరణాలకు అతీతంగా
* పునరావృత్తి
* కృష్ణ చైతన్య సాధన
* సనాతన ధర్మం
* హరే కృష్ణ సవాల్
* శ్రీ చైతన్య మహాప్రభు బోధామృతము
* ద్వితీయ అవకాశము
* కృష్ణ చైతన్యము అద్వితీయ వరప్రసాదము
* ఐక్యు, ఈక్యు, ఎస్క్యు (IQ, EQ, SQ)

పై పుస్తకాలను కావాలనుకున్న వారు క్రింది దూరవాణి సంఖ్యను సంప్రదించిగాని లేదా QR కోడ్‌ను స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో కొనుగోలు చేయవచ్చు.

9133107700

YES! I WISH TO SUBSCRIBE TO "HARE KRISHNA VANI" TELUGU MAGAZINE

Date:

| TICK | TERM | NO. OF ISSUES | PRICE (₹) |
|---|---|---|---|
| ☐ | 1 year | 12 | 300 |

**Please fill the form in CAPITAL LETTERS**

Name:

Address:

Pin Code:

Mobile: Ph. (Res.):

Email:

**If Cheque/DD, make your payment in favour of "HARE KRISHNA MOVEMENT HYDERABAD VANI"**

Payment Option: ☐ Paytm No. - **9133107700**

**or scan this code**

☐ DD/Cheque No. Bank:

for ₹: (In words ₹):

YOU MAY ALSO SUBSCRIBE THROUGH

CALL us / Whatsapp No. **91331 07700**

E-mail harekrishnavani@gmail.com

**H.No. 8-2-684/250, Road # 12, MLA Colony, Banjara Hills, Hyderabad - 500034, Telangana**

**Follow us on: www.facebook.com/HareKrishnaMovementHyderabad**

# తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో గల హరే కృష్ణ మూవ్‌మెంట్ కేంద్రాలు

**స్వయంభు శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి క్షేత్రం**

**శ్రీ నితాయ్ గౌరాంగ మందిరము**

హరే కృష్ణ మూవ్‌మెంట్, N.B.T. నగర్, MLA కాలని,
రోడ్ నెం. 12, బంజారా హిల్స్,
హైదరాబాదు - 500034, తెలంగాణ.
ఫోన్: 040-23326999 / 93917 72355

**శ్రీ రాధా శ్యామసుందర్ మందిరము**

హరే కృష్ణ మూవ్‌మెంట్,
కపిల తీర్థం రోడ్, నంది సర్కిల్,
తిరుపతి - 517501, ఆంధ్రప్రదేశ్
ఫోన్: 81849 13970 / 9396935229

**శ్రీ నితాయ్ గౌరాంగ మందిరము**

హరే కృష్ణ మూవ్‌మెంట్, ప్లాట్ నెం. 212, డబల్ రోడ్,
MVP కాలని, సెక్టార్ 4,
విశాఖపట్నం - 530017, ఆంధ్రప్రదేశ్
ఫోన్: 0891-2705295 / 96666 11108

**శ్రీ నితాయ్ గౌరాంగ మందిరము**

హరే కృష్ణ మూవ్‌మెంట్, ప్లాట్ నెం. 24,
డోర్ నెం. 40-9-89,
సాయి నగర్, బెంజ్ సర్కిల్ దగ్గర,
విజయవాడ - 520008, ఆంధ్రప్రదేశ్
ఫోన్: 93425 25862

## వైష్ణవ ఉత్సవాలు

**ఆగష్టు 2017**

| | | |
|---|---|---|
| 3 | గురువారం | పవిత్రోపన ఏకాదశి |
| 3 | గురువారం | రాధాగోవింద ఝూలన యాత్ర |
| 4 | శుక్రవారం | శ్రీల రూప గోస్వామి తిరోభావం |
| 7 | సోమవారం | ఝూలన యాత్ర ముగింపు |
| 7 | సోమవారం | శ్రీ బలరామ జయంతి |
| 8 | మంగళవారం | రెండవ చాతుర్మాసం ప్రారంభం |
| 15 | మంగళవారం | **శ్రీ కృష్ణ జన్మాష్టమి** |
| 16 | బుధవారం | నందోత్సవం |
| 16 | బుధవారం | శ్రీల ప్రభుపాద ఆవిర్భావం |
| 18 | శుక్రవారం | అన్నద ఏకాదశి |
| 26 | శనివారం | శ్రీమతి సీతా ఠాకూరాణి ఆవిర్భావం |
| 27 | ఆదివారం | లలితా షష్ఠి |
| 29 | మంగళవారం | రాధాష్టమి |



YOGA
for Happiness
- Life is Simplified
It is all about *your* happiness....
A Personality Enrichment Workshop based on the principles of Bhagavad-gita
EGO
Self-Management
Key to Happiness
EMOTIONS
RELATIONSHIPS:
The Foundation of Happiness
time for change
Diet
for Happiness
Habits
for Happiness
We first make our habits
and then our habits make us.
YOGA
The Root of all Happiness
Contact: 9642477603; Email: gifts.hkmh@gmail.com

HARE KRISHNA VANI, Vol. 1 Issue 3 August 2017. RNI Title Code: TELTEL01812



జైపూరులో నిర్మితమౌతున్న శ్రీ శ్రీ కృష్ణ బలరామ మందిరం

**Hare Krishna Movement-Hyderabad**
(Serving the mission of His Divine Grace A.C.Bhaktivedanta Swami Prabhupada)
Swayambhu Sri Lakshmi Narasimha Swamy Kshetram,
Hare Krishna Hill, Road # 12, Banjara Hills, Hyderabad - 34, Ph: 9391772355
E-mail: harekrishnavani@gmail.com ; www.facebook.com/HareKrishnaMovementHyderabad